(a) whether the Government have received any mahazar or memorandum from the citizens of Madanapalli during February, 1963 and subsequently levelling charges against the Commissioner, Madanapalli Municipality,

(b) whether these charges have been enquired into, and

(c) if so, the results thereof ?

Sri A Venkataramayya (a) Yes, Sir A Mahazar in the form of a resolution passed at a public meeting held

at Madanapalli on 31-3-1963 was received in April, 1963 stating that the Commissioner had levied excessive taxes without due regard to the paying capacity of the tax payers

(b) & (c) The matter is being enquired into

(ఎ) అందినది కమీషనర్ పన్ను చెల్లించే వారి పన్ను చెల్లించే శక్తికి తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా అధికపన్నులను విధించాడు అని పేర్కొంటూ 31-3-1963 న మదనపల్లిలో జరిగిన బహిరంగసభలో చేసిన తీర్మానం రూపంలో ఒక మహజరు ఏప్రిల్ 1963 న అందినది

(బి) ఆ విషయమై దర్యాప్తు జరుగుతున్నది

శ్రీ ఎస్ వేమయ్య ఏప్రిల్ 63 లో ఇచ్చిన దానిపై ఇంతకాలం ఏమీ జరుగకుండా ఉంది Enquiry కి వేసిన ఆఫీసర్ ఎవరు ? ఎంతవరకు enquiry జరిగింది ?

శ్రీ ఎ వెంకట్రామయ్య పన్నులు గురించి వచ్చిన మహజరుపైన enquiry జరిగింది దానిపై పూర్తిగా చర్చ తీసికోవటం జరిగింది తరువాత యింకో పిటిషన్‌పై దర్యాప్తు జరుగుతున్నది

REDUCTION OF TAXATION IN MUNICIPALITIES OF FAMINE AREAS

940—

* 1372 Q —*Sri D Seetharamaiah (Put by Sri A Sarveswara Rao)* Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether the Government have any proposal to reduce the level of municipal taxation in the State in general and Grade III and Grade II Municipalities in particular, and

(b) if not, whether they propose to reduce the same at least in Grade III and Grade II Municipalities formed in the chronically famine and draught affected taluks in the State ?

Sri A Venkataramayya (a) & (b) The answer is in the negative

SYSTEM OF LEVY OF PROPERTY TAX

941—

*1877 Q,—*Sri T V. S Chalapathi Rao* Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether the Government be pleased to introduce the Slab system or graded system of taxation in the matter of levy of property tax in the Municipalities of our State introducing the same in Grade I Municipalities in the first instance,

(b) if so when they propose to introduce the same, and

(c) if not, the reasons therefor?

Sri A Venkataramayya (a) & (b) A provision has been made in the Andhra Pradesh Municipal Bill published on 1-11-1963 to the effect that the various components of the property tax shall be levied at such percentages of the capital value of lands or buildings or both and on such graded basis, as may be fixed by the Municipal Council. The provision applies to municipalities of all grades.

(c) Does not arise

(ఎ), (బి) మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయించు గ్రేడు వారి ప్రాతిపదికలు, మరియు భూములు లేక భవనములు లేక రెండింటి మూలధనపు విలువలను నిర్ణయించునట్టి శాతమునుసరించి ఆస్తి పన్నుయొక్క వివిధ భాగములు విధింపబడవలెనని 1-11-63 న ప్రచురించిన ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల బిల్లులో ఒక నిబంధన చేయబడింది ఈ నిబంధన అన్ని తరగతుల మునిసిపాలిటీలకు వర్తించును

(సి) ఉత్పన్నము కాదు.

RENOVATION OF BHADRACHALAM TEMPLE

942—

*917 Q —*Sri K Butchaiah* (*Burgampad*) Will the hon Minister for Religious and Charitable Endowments be pleased to state

(a) the amount allotted for the renovation of Bhadrachalam temple in Bhadrachalam Taluk ,

(b) the amount of funds collected for the renovation of the said temple,

(c) the amount of contributions from the public therein,

(d) the amount of contributions from the funds of other temples,

(e) the construction works proposed by the Renovation Committee, and

(f) the number of works there completed so far ?

The Minister for Religious and Charitable Endowments (Smt T N Sadalakshmi) · (a) No allotment has been made by Government for the renovation of this temple

(b) Rs 17,82,278-55 nP

(c) Rs 8,53,969-85 nP

(d) Rs 9,28,309-00 nP

(e) 1 Improvements and additions to Janakamma choultry

2 Chandramouli Sadanam

3 Kalyana Mandapam

4 Renovation of Sri Ramalaya Garbhagruham, Ardhana Mandapam and Mahamandapam.

5 Reconstruction and Improvements to Sri Narasimhaswamy temple

6 Ramadas Dhyanamandiram
7 Formation of Road from Sivalayam to T T Devasthanam choultry.
8 Construction of a culvert on the Ghat Road
9 Construction of a new choultry by the side of the temple choultry (Yatrika Sadanam)
10 Annavaram Devasthanam choultry
11 T T Devasthanam choultry

(f) Items (1), (2), (7) and (8) have been completed

శ్రీ జి సి వెంకన్న ఈ Renovation Committee లో Members ఎవరు ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి ఇద్దరు పాట్రన్స్‌గా ఉన్నారు 34 గురు మెంబర్స్‌గా ఉన్నారు

శ్రీ ఎ సర్వేశ్వరరావు భద్రాచలం రామాలయంలో రెండు accounts maintain చేస్తున్నారు ఒక account L F Accounts వారు audit చేస్తున్నారు రెండో account ను బ్రహ్మయ్య అండ్ కో ప్రైవేటు వారు audit చేస్తున్నారు ప్రజలు, ప్రభుత్వము డబ్బు ఇస్తున్నప్పుడు రెండు ఎకౌంట్లు ఎందుకు ? రెండో దానిని L F Accounts వారు చూడకుండా నిరోధించవలసిన అవసరం ఏమి వచ్చింది ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి రెండు ఎకౌంట్లు maintan చేసే విషయం నా దృష్టికి రాలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య దేవాలయం స్ట్రక్చర్ మార్చాలని public నుండి డబ్బు వసూలుచేశారు ఆ డబ్బు ఇతర దేవాలయాలకు ఖర్చు చేసినట్లు చెప్పారు ఈ దేవాలయం ఏది పూర్తి అయింది ? కాకపోతే వాటికి ఎందుకు ఇచ్చారు ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి Public నుండి వచ్చిన డబ్బు కేవలం రామాలయానికి సంబంధించిన renovation వరకే దొరుకుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇతర దేవాలయాలకు ఇచ్చామన్నారు వారు చదివిన list లో అన్నవరం దేవాలయం అన్నారు-అన్నవరం దేవాలయం అక్కడ ఎక్కడ ఉందండీ ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి వారు సరిగా వినలేదేమో అన్నవరం చెప్పి)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య Main దేవాలయం విషయంలో కాన్ట్రవర్సీ వచ్చింది దానిని ఎట్లా meet అయ్యారు ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి పూర్తి అయిన పనిగురించి మనవిచేశాను మైన్ దేవాలయంలో గర్భాలయంకొంచెం ఉంది అది కూడా కొద్దిరోజుల్లో సంపూర్ణం అవుతుంది

డా టి వి ఎస్ చలపతిరావు 17 లక్షలు వసూలైనదని చెప్పారు దానిలో ఎంత ఖర్చయింది, ఎంత మిగిలింది ? లేక ఆ 17 లక్షలు వారు చెప్పిన పనులన్నిటికి సరిపోతుందా ? యింకా కావలసి వస్తుందా ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి ఆ లెక్కలు ప్రస్తుతం చెప్పటం వీలుకాదు

శ్రీ ఎ సర్వేశ్వరరావు రెండు accounts, రెండు audits ఉన్నట్లు మంత్రిగారు తెలియదన్నారు, ఈ information లో పరిశీలన చేయిస్తారా ?

శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి తప్పకుండా పరిశీలన చేయిస్తాను

Mr Speaker Questions are over

WRITTEN ANSWER TO QUESTION

RETIRED GOVT SERVANTS RE-EMPLOYED IN COMMERCIAL CONCERNS

918—

*816-A—(4925) Q.—*Sri K Rajamallu (Chinnur)*: Will hon the Chief Minister be pleased to state

how many retired Government Servants who belonged to All India Services and State Services in this State took up employment in commercial concerns with the permission of the Government?

A —Permission was granted to 60 Government servants belonging to All India Services and State Services to take up employment in commercial concerns Information regarding the retired officers who actually obtained employment is not available

ADJOURNMENT MOTIONS

re the raiding of the office of the Judicial Second Class Magistrate at Vijayawada

Mr Speaker Now, I will take up the adjournment motion given notice of by Sri Ramaswamy Reddy with regard to the raiding of the office of the judicial second-class magistrate The member is not here Has the hon Chief Minister got to say anything about it, i e, with regard to the raiding of the office of the judicial second-class magistrate at Vijayawada Does the hon. Chief Minister want to make a statement ?

Sri K Brahmananda Reddy It is left to you

Mr Speaker Since the member himself is not here I am disallowing it He does not seem to be interested in it So, I am disallowing it

Sri K Brahmananda Reddy You wanted me—

Mr Speaker Because the member himself is not present here, there is no need, otherwise he could have been present

re the death of seven persons including one Divisional Engineer due to the collapse of two spans of the Goutami Bridge on 2nd March '64

Mr Speaker. Sri Vavilala Gopalakrishnayya has given notice of an adjournment motion and Sri Sarveswar

Rao has also given notice of a Call Attention Motion under rule 74 regarding the same matter. I do not know whether the hon Minister for Public Works is here (Pause) He is not here The matter pertains to the accident which took place day before yesterday at Kakinada

Sri K Brahmananda Reddy There is question hour now in the Council and it is the hon Minister for Public Work's turn there He is there I will give some information, Sir

Mr Speaker I don't think you will be in a position to give full information

Sri K Brahmananda Reddy Information that is available, Sir, I will give

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, మొన్న సోమవారంనాడు అలహాబాదు దగ్గర కలకత్తానుంచి మద్రాసు పోయేటటువంటి national highways బ్రిడ్జి గౌతమమీద కడుతున్నారు దానిలో 7 గురు మొత్తం డివిజనల్ ఇంజనీరుతో సహా వారిపేరు దామోదరం నాయుడుగారు, ఆ తరువాత ఎ రాజుగారు తరువాత తమ్మా సుబ్బారావు, మరిక్కి అమ్మిరాజు అవతల మహబూబ్ షెరీఫ్ వారందరు కూడాను crush అయిపోయినారు పైగా 14, 15 భీమ్స్‌ను ఎత్తుతూ ఉంటే ఆ పక్కన వాటిలో ఒక దానిపై ఒకటిపడి crush అయిపోయినారు Crush అయిపోయిన వెంటనే తెలిసితెలియకుండా అయిపోయారు బహుశాః traces కూడా ఉండవు ఎందుచేతనంటే పైనపడ్డ వస్తువు కొన్నివందల టన్నుల బరువుచేసేటటువంటి ఆ బీమ్స్ వేశారు అందులో ఇనుప బీమ్స్ కూడాను-సిమెంటు, ఇనుముకలిపి కొత్త పద్ధతిలో వేస్తున్నారు ఇప్పుడు నాగార్జున సాగర్‌కు కట్టినట్లుగా అట్లాంటివి అందువల్ల latest development తోటి technicalగా చేస్తున్నారు ఇది చాలా విషాదముగా కనబడుతున్నది వాళ్ళ కుటుంబాలకు మనం సానుభూతి చెప్పడంచాలదు అసలు అట్లాంటివి ఎందువల్ల జరుగుతున్నవి Technicalగా ఎక్కడ చిక్కు వస్తున్నది. వీటికి కావలసినటువంటిది apparatus లేవా అక్కడ కావలసినటువంటి పుల్లర్స్

లేవా దానిని ఎత్తడానికి అవకాశం లేదా, దానిమీద వాళ్ళు వెళ్ళడానికి అవకాశం ఇచ్చి—దానిలో ఉన్నది ఏమిటంటే ఒక్కరు దానిమీద ఉన్నట్లుగా కూడా దానిలో ఉన్నది-ఇదిచూస్తే ఆంధ్రప్రదేశ్ మొత్తం జనం అంతాకూడా, ప్రజానీకం ఇక్కడ ఉద్యోగస్థులు అంతాగూడాను ఏమైపోతామో అనేటటువంటి భయంగా ఉన్నది మనం చూస్తున్నవాటికి మనం హెచ్చరికతో పనిచేయకపోతే లాభంలేదు దానికిగాకు అసలు eompensation సమస్య వస్తుంది అనుకోండి, వాళ్ళకు ఇస్తారుబహుశాః compensation అది చాల చిన్నది అనుకోండి I am not worried about it అసలు ముఖ్యమైనది ఏమిటంటే-work అవుతున్నటువంటి వాటిలో - ఇదివరకు కృష్ణ దానికి కృష్ణమూర్తిగారు చచ్చిపోయారు-దానికి ఆయన బలి అయిపోయినారు ఇప్పుడు గౌతమీకి ఈ 7 గురు బలి అయిపోయినారు కనుక పెద్ద పెద్ద అధికారులు అంతాకూడా-అందులో పైగా ఈ దామోదరం నాయుడుగారు అవి చెప్పినప్పుడు అమెరికన్ ఎయిడ్ తోటి ఈ pre-structure study చేయడానికి అమెరికా వెళ్ళారు మూడు సంవత్సరాలు అక్కడ special study చేసివచ్చారు మనమునిజంగా చెప్పుకోదగినటువంటి asset ఆ asset ఈ సందర్భంలో పోవడం అంటే-అసలు మనకు మనుషులులేరనుకొంటున్నాము ఎక్కడ జరుగుతున్నది ఈ ప్రధానమైన లోపం దీనిని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా ? దీనికోసం నేను అడుగుతున్నాను చచ్చిపోయిన వాళ్ళు చచ్చిపోయారు వాళ్ళ సంగతి కన్నకూడా అసలు మన Stateకు కొన్ని human values ఏమయితాయని నేను మనవిచేస్తున్నాను దీనికి ప్రభుత్వం ఈ చర్చచేసేందుకు వివరాలతోసహా-శాసనసభను వాయిదావేసి చర్చచేయాలని-తరువాత నేను దానిలో mourn and discuss అనిచెప్పి వ్రాశారు వారియొక్క మరణానికి మనం సంతాపం కూడా ప్రకటిస్తున్నాము అది చర్చచేయడానికి వాయిదావేయించాలని ఇది అత్యవసరమని చెప్పేసి కోరుతున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు అధ్యక్షా, ఈ బ్రిడ్జికి సంబంధించినటువంటి ఆ బీమ్స్ కూలిపోవడం అది అకస్మాత్తుగా జరగడం అనే వార్త తెలిసిన తరువాత అసలు మూలకారణం ఏమిటి, దానికి shafts లేకనా లేక సరైన సామానులు లేకనా, అక్కడ ఉన్నటువంటి ఇంజనీర్లకు అవసరమైన equipment లేక ఇలా జరిగినదా అనే ప్రశ్న ఉదయిస్తుంది. అందులో పైగా ఆయన బ్రిలియంట్ ఇంజనీరు అని స్పష్టంగా అర్థమవుతుంది దానివల్ల మనం supply చేసే సామానులలో ఏవైనా సకాలంలో లేకనా, లేకపోయినట్లయితే ఆ సామాను మనం తెచ్చుకోవడంలో అశ్రద్ధవల్ల ఈ సంఘటన జరిగినదా అనేదికూడా చూడవలసి

ఉంది దీనిని గురించి ఒక enquiry కూడా మనం చేసుకుని సంతృప్తి పడవలసి నటువంటి అవసరం ఇందులో ఉన్నదన్నమాట ఎందుచేతనంటే ఇటువంటి పెద్ద ప్రోజెక్టులో ఇటువంటివి జరిగినట్లయితే ఉత్తరోత్తరా వచ్చే వాళ్ళకు అంత ప్రోత్సాహాకరంగా ఉండదు, అది మంచి ఆదర్శంకూడా అనిపించుకోదు ఈ మధ్యకాలంలోనే అనంతపురం ఇంజనీరింగు కాలేజిలోకూడా కొన్ని బీమ్స్ వంకరటింకరలు పోయివున్నవి చాలకాలంగా అలాగే ఉంచేశారు వాటిని అయితే అక్కడ దుర్ఘటన ఏమిరాలేదు అనుకోండి ఇటువంటివి కొంతకాలంగా ఉంచడం అనేది అశ్రద్ధకు లక్షణం ఇటువంటివి ఎక్కడైనా సంఘటనలు జరిగిన తరువాత వాటిని పాఠాలుగా తీసుకోవలసి ఉంటుంది కనుక ఎక్కడైనా బీమ్స్ వంగినప్పటికి order లో లేనప్పటికి వెంటనే rectify చేస్తారని, ఇలాంటి major విషయాలు వచ్చినప్పుడు తగు శ్రద్ధ తీసుకొని equipment కావలసి నటువంటివి అవసరాలన్నింటిని కూడా అక్కడ సమకూరుస్తారని దానిమీద enquiry కి వేసి లోపాలన్నీ కూడా జనానికి చెబుతారని అభిప్రాయపడు తున్నాను

Sri K Brahmananda Reddy Sir, the latest information which I got from the Chief Engineer, Highways, dated 5-3-1964 is like this

On the evening of 2-3-1964 at about 6-00 p m. Sri A N Damodaram Naidu, Divisional Engineer-in-charge of the bridge along with a friend Sri A S Raju were watching the operations of launching truss moving from 14th span to 15th span Suddenly the beam on which they were standing on the 14th span tilted and fell into the river Along with this beam, the three other beams standing on the 14th span also collapsed 5 labourers who were working on the launching truss also fell and all the 7 persons died 3 labourers who were injured were taken to hospital at Kakinada and they are progressing well and said to be out of danger The cause of the accident appears to be due to the slipping of the trolleys supporting the launching truss from the rails on which

they are standing The exact cause of the accident has to be enquired into in detail The Deputy Bridges Officer, belonging to the Ministry of Road Transport, Delhi is coming to Hyderabad and proceeding to Alamuru today, the 5th I am also accompanying him to Alamuru for investigation into the cause of the accident

అధ్యక్షా ఇది తెలియడంతోనే కలెక్టర్, సూపరింటెండెంటు అఫ్ పోలీస్ వారు అంతా వెళ్ళిచూచారు ఇది చాల దురదృష్టకరమైనటువంటి విషయం దీని details లోకికూడాను enquiry జరుగుతుంది ముఖ్యంగా నేను వినడం శ్రీ దామోదరం నాయుడుగారు able officer అనేటటువంటి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని అనే రకాలుగా మనకు సహాయపడినటువంటి వారని నిజంగా వారి ఆత్మలకు వారి కుటుంబానికీ మన సానుభూతి తెలియపరచ వలసినటువంటి అవసరం ఉన్నది వారు చేసనటువంటి services కూడాను మనం గుర్తించవలసి ఉన్నది ఇంకా వివరాలు వచ్చినప్పుడు శాసనసభకు తెలియపరుస్తామని మనవి చేస్తున్నాను

Mr Speaker After completion of the enquiry, I would request you to place a copy of the report on the Table of the House

Sri K Brahmananda Reddy Yes, Sir

Mr Speaker You can send condolence messages to the families of the deceased on behalf of Government

(Pause)

Is it necessary for us to pass any resolution?

Sri K Brahmananda Reddy On the floor of the House, I express my sympathy and condolences

Mr. Speaker In view of the statement made by the Chief Minister, I do not consider further discussion is necessary I am disallowing adjournment motions as well as notices given under Rule 74

Sri K Brahmananda Reddy The expression of our sympathy is not only to the members of the bereaved family of the Divisional Engineer but also to others including the families of the deceased workers

PAPERS LAID ON THE TABLE

(Mr Deputy Speaker in the Chair)

(i) *Amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957*

Sri K Brahmananda Reddy Sir, I beg to lay on the Table under Section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, a copy of the amendments issued to the Andhra Pradesh General Sales Tax Rules 1957 in G O Ms No 1857 Revenue dated 28th October 1963 published in Rules Supplement Part-I of Andhra Pradesh Gazette dated 7-11-1963

(ii) *Rules regulating the grant of holidays to the offices and institutions under the control of the Hyderabad Municipal Corporation*

Sri Alapati Venkataramaiah (Minister for Municipal Administration) Sir, I beg to lay on the table a copy of the rules regulating the grant of holidays to the offices and institutions under the control of the Corporation framed under sub-Section(1) of Section 585 of the Hyderabad Municipal Corporations Act, 1955 (Hyderabad Act II of 1956) as required under sub-Section(3) of Section 585 of the said Act

(iii) *Rules regulating the service conditions of scavengers of the Municipal Corporation, Hyderabad*

Sri Alapati Venkataramaiah Sir, I beg to lay on the Table a copy of the rules regulating the service conditions of the scavengers of the Municipal Corporation of Hyderabad framed under sub-section(1) of Section 585 read

section 139 of the Hyderabad Muncipal Corporations Act, 1955 (Act II of 1956) as required under sub-section (3) of Section 585 of the said Act

Mr Deputy Speaker Papers laid on the Table of the House

(Pause)

Now I request the hon, Minister for Planning and Panchayati Raj to reply to the debate

శ్రీ ఎన్ ప్రసాదరావు నిన్న నేను కంప్లీట్ చేయలేదు

Mr Deputy Speaker The order of the agenda is that the Minister has to reply

శ్రీ ఎన్ ప్రసాదరావు నాకు కావలసినట్లు రెండు ముఖ్యమైన పాయింట్సు కవర్ చేయాలి

Mr Deputy Speaker Hon Speaker has also told me just now that Minister has to start his reply now

శ్రీ ఎన్ ప్రసాదరావు నిజమేననుకోండి నిన్న నాకు 40 నిముషాలు ఇస్తామన్నారు 30 నిముషాలే ఇచ్చారు రెండు ముఖ్యమైన పాయింట్సు ఉన్నాయి వాటిని కవర్ చేయాలి నాకు 10 నిముషాలు ఇస్తే చాలు

Mr Deputy Speaker The information with me is that the Minister has only to reply

మీరు ఏ పాయింట్సు ఉన్నాయో చెబితే తమకు కావలసినటువంటి సమాధానం ఇస్తారు,

శ్రీ ఎన్ ప్రసాదరావు పోనీ 5 నిముషాలు ఇవ్వండి

Mr Deputy Speaker How much time do you want ?

Dr M. Channa Reddy : The points are several, I do not know how much time you are going to give us.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1964-65—VOTING OF DEMANDS FOR GRANTS

Demand No XXV—Community Development Projects, National Extension Service and Local Development Works —Rs 6,42,98,000

Demand No XXVII—Other Miscellaneous Social and Developmental Organisations —Rs 45,62,200

శ్రీ ఎన్ ప్రసాదరావు అధ్యక్షా, నిన్న ఒకటే Point చెప్పడం మరచి పోయాను దాన్నిగురించి మాత్రము ఇప్పుడు మనవిచేస్తున్నాను ఇప్పుడు కొత్త పంచాయితీ చట్టముక్రింద గ్రామాలకు తిరిగి పంచాయితీలను పునర్విభజనచేయడం జరుగుతూ ఉన్నది ఇది కొత్త పంచాయతీ ఎన్నికలు జరిగే లోపలనే పూర్తి చేయాలని, పూర్తిచేస్తామని మంత్రిగారుకూడా తెలియజేశారు సాధారణంగా దానికి Act లోనే కొన్ని Provisions పెట్టమని అడిగినప్పటికినీ, పెట్టలేదు నరే Rules లో పెడతామని అన్నారు దానికి వచ్చినటువంటి Rules కూడా చాలాఆలస్యంగా వచ్చినాయి అందుచేత, ముందే instructions పోయినాయి Collectors కు, ఇతర ఉద్యోగస్తులకు ఆ instructions ప్రకారంగా జరిగి నటువంటి విభజన ఒకరకంగా చెప్పాలంటే, ప్రజలందరికి తెలియకుండా, ప్రజల యొక్క అభిప్రాయాలకు, వీలు ఇవ్వకుండా జరిగిందని నేను అభిప్రాయపడు చున్నాను ఇప్పుడు దాదాపు అన్నిజిల్లాలలోను వచ్చినటువంటి వార్తలను చూచినట్లయితే, ప్రజలు ఎక్కడైతే మా పంచాయితీలను ప్రభుత్వమునిర్ణయించి నటువంటి Rules ప్రకారం విభజించాలని కోరారో, ఆరకంగా విభజించకుండా, వచ్చినటువంటి దరఖాస్తులను సక్రమంగా, పూర్తిగా పరిష్కారం చేయలేదు ఉద్యోగస్తులు last minute లో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటె తెలియ జేసుకోవలసిందని పంచాయితీ బోర్డులను మాత్రము అడిగారు కొన్ని పంచా యితీ బోర్డులు meetings జరపకుండా, సర్పంచ్ లే, అధ్యక్షులే వ్రాసినటు వంటివి కూడా ఉన్నాయి అసలు meetings జరగడానికి time కూడా లేదు అసలు ఈవిధంగా ఫిబ్రవరి 29 లోగా యీ సూచనలన్నీ రావలెనని, అభ్యంతరా లేమైనాఉంటే చెప్పుకోవలెననే విషయంకూడా Gazette notification ద్వారా రాలేదు అది ఎదోఒకవిధంగా, private గా ఆయా పంచాయితీ బోర్డు సభ్యులకు మాత్రం సంబంధించినటువంటి సమస్యగా చూడబడింది ఆ పంచాయితీ బోర్డులు కూడా సమావేశమై దానిని చర్చించడానికి వాటికి అవకాశాలు కలగలేదు గుంటూరు జిల్లాలోగాని, కమ్మం జిల్లాలోగాని, ఇట్లాంటి అనేకజిల్లాలలో ప్రజలు ఎక్కడైతే, ప్రజలు నిర్ణయించిన Rules ప్రకారంగా 500 జనాభాగాని, 2 కిలో

మీటర్సుగాని ఇట్లాంటి నియామకాలకు సంబంధించినటువంటి లోగడ పంపించినటు వంటి దరఖాస్తుల విషయంలో bifercate చేయమని కోరినా చేయలేదు కొన్ని చోట్ల అనవసరంగా bifercate చేసి దగ్గర ఉన్నటువంటి గ్రామాలనుంచి తీసి దూరంగా ఉన్నటువంటి గ్రామాలలో జరిపినటువంటివి కూడా కమ్మం జిల్లాలో ఉన్నాయి ఇప్పుడు గుంటూరు జిల్లాలో దాదాపు 80 గ్రామాలలో అర్జీలు కలెక్టరుకు సకాలంలో రాలేదనే కారణంగా ఆ bifercation జరగలేదని అక్కడ నుంచివచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది ఖమ్మంజిల్లాలో అనవసరంగా Rulesకు విరుద్ధంగా ఉన్నటువంటి పంచాయితీలను అదేరకంగా ఉంచారు, Rules కు లోబడి కాకుండా భిన్నంగా విభజించిన గ్రామాలుకూడా ఉన్నాయి నేను ఆ details మనవిచేయడానికి time లేదు అని, ముఖ్యంగా ఈ కొత్త చట్టంక్రింద తయారైన Rules ప్రకారంగా సక్రమమైన పద్ధతులలో విభజన జరగలేదని మాత్రం మంత్రిగారికి మనవిచేస్తున్నాను దాని విషయంలో, ప్రజలుచెప్పిన అభిప్రాయాలను, పంచాయితీబోర్డులు చెప్పిన అభిప్రాయాలను సక్రమంగా విచారణ లోకి తీసుకోలేదని మనవిచేస్తున్నాను ప్రభుత్వము దీనిని cognisance లోకి తీసుకొని దానికి మరికొంత time తీసుకొని ఆ వచ్చినటువంటి applicationsను ఈ మార్చినెల ఆఖరులోగా పరిష్కారం చేసేదానికి ప్రభుత్వము బాధ్యత వహించాలని నేను కోరుతున్నాను లేకపోతే మళ్ళీ అయిదు సంవత్సరాలదాకా ఈ పంచాయితీల విభజన, పునర్విభజన ఈ గందరగోళం ఎప్పుడూ ఉంటుంది మనం ఈ పంచాయితీలను సక్రమమైన పద్ధతులలో పునర్విభజన చేయాలని అనుకొన్నప్పుడు, ఇంత హడావిడిగా కొద్ది రోజుల వ్యవధికూడా లేకుండా ప్రజలందరికి కూడా స్పష్టంగా తెలియకుండా జరిగినటువంటి విభజన మనము వెంటనే అంగీకరించాలని అనకూడదు అందువల్ల, ఈ last minute లో అయినాసరే మార్చి నెల ఆఖరులోగా, ప్రజల అభ్యంతరాలు, పంచాయితీల అభ్యంతరాలు తీసుకొని ప్రభుత్వము నిర్ణయించినటువంటి Rules ప్రకారంగా విభజన జరిగిందా లేదా, ఇంకా విభజనకు సంబంధించిన proposals ఏవైనా pending లో ఉన్నాయా, ఈ విషయాలను పరిష్కారం చేయాలని, అవసరమైతే ప్రభుత్వముకూడా ఈ appeals ను వినడానికి, ఈ మార్చినెల ఆఖరులోగా, అటువంటి provision పెట్టుకోవాలని, ఈ పంచాయితీ ఎన్నికలు ఈ పద్ధతులలో జరపాలని నేను మనవి చేస్తూ ముగిస్తున్నాను.

డా ఎం చెన్నారెడ్డి అధ్యక్షా, రెండురోజులపాటు చాలా దీర్ఘంగా చర్చలు జరిగినాయి చాలామంది గౌరవనీయసభ్యులు తమకు ఉండేటటువంటి అనుభ

వాలను దృష్టిలో పెట్టుకొని చాలా విమర్శలు, చాలా సలహాలు ఇచ్చినారు దానికి వారందరికి కృతజ్ఞత తెలుపుకొంటున్నాను విషయాలు చాలాఉన్నాయి కాబట్టి వీలైనంతవరకు క్లుప్తంగా పిలైనన్ని విషయాలను ఈ సభముందు మనవి చేయడానికి ప్రయత్నంచేస్తాను ఈ చర్చలలో ప్రధానంగా పంచాయితీ రాజ్య వ్యవస్థను గురించి స్థానికంగా పంచాయితీ సమితులలో కలుగుతూ ఉండేటటు వంటి అనుభవాలను చాలామంది గౌరవసభ్యులు చెప్పారు ముందుకు అతి తొందరలోనే వచ్చేటటువంటి పంచాయితీ ఎన్నికలను గురించి గౌరవనీయ సభ్యులు వారికిఉన్న అనుమానాలను, భయాందోళనలను చెప్పారు Block delimitation, High Power Committee వారు చేసిన విషయాలుగాని, పంచాయితీ constitution కు సంబంధించిన వివరాలుగాని చాలామట్టుకు చెప్పారు వాటన్నింటిని నేను చివరకు ఆలోచనచేస్తూ, మొట్టమొదటలో మాత్రము క్లుప్తంగా కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను పంచాయితీలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగితే బాగుంటుందని చెప్పే ఆలోచన సరిఅయినటువంటిది కాదని చెప్పేవాదన కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు దీనివలన ఎంతో ఆశ, లోభము, ప్రలోభము కలిగించి ప్రజాస్వామికములో ఉండేటటువంటి అధికారాన్ని వినియోగించుకోకుండా అరికట్టడానికి చేస్తున్నటువంటి ప్రయత్నం అని చెప్పారు ప్రజాస్వామికము అంటె పోటీలు ఉంటేనే ప్రజాస్వామికము కాదు పోటీలే కాకుండా, ప్రజాభిప్రాయానికి స్థానంఇచ్చి దానికి impact ఉండి, ప్రజల పైన పలుకుబడి కలిగి, దానివల్ల అందరు కలిసి సమిష్టిగా పనిచేసుకోడానికి ప్రయత్నం చేయడంకూడా ప్రజాస్వామికము అవుతుందని చెప్పేటటువంటి మాటలలో ఎవరికైనా భేదాభిప్రాయం ఉంటె ఉండవచ్చును గాని, అది సమంజసమైనదిగా, సమగ్రమైన విషయముగా నేను మనవిచేస్తున్నాను ఖాదీబోర్డు schemes గురించి గౌరవనీయ సభ్యులు కమలాదేవిగారు చెప్పారు దేవరకొండలో ఎవరో ఒకరు దంపుడుబియ్యం సొసైటి ఏర్పాటుచేస్తే, దానికి పంచాయితీ సమితి ఇవ్వవద్దు అన్నా, ఖాదీబోర్డువారు ఇచ్చారుఅని పంచాయితీసమితి ఇవ్వవద్దని చెప్పేటటువంటి పద్ధతికూడా ఇప్పుడు ఉండేటటువంటి పద్ధతులలో ఒకమార్పు రావడం వల్ల సాధ్యం అయింది అంతేగాక ఖాదీబోర్డువారు ఎందుకుచేశారో అది మాత్రం నేను చెప్పలేను ఆ విషయాలు కనుక్కోడానికి ప్రయత్నం చేస్తాను నిజానికి ఖాదీబోర్డు డబ్బు సరిఅయినటువంటి పద్ధతిలో వినియోగం కావడం లేదు అనే ఆలోచనతో మట్టుకు దానికి అధ్యక్షులుగా ఉండినటువంటి గౌరవనీయ శాసన సభ్యులు, మిత్రులు తిమ్మారెడ్డిగారు, వారికి ఉండేటటువంటి అనుభవాన్ని

చెప్పారు పంచాయితీలలో ఉండేటటువంటి వ్యవస్థను సరియయిన పద్ధతులలో ఉపయోగించి సమగ్రమైన పరిశీలనచేసుకుని నడవడం బాగుంటుందని చెప్పేపద్ధతిన ఈనాడు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు తేబడినాయి picture లోకి. అయితే దేవరకొండవారు మంచిదికాదని చెప్పినందుకు నేను సంతోషిస్తున్నాను ఖాదీబోర్డువారు ఎందుకుఇచ్చారో కనుక్కుంటాను అని మనవిచేస్తున్నాను అయితే ఇది మొదటి అనుభవము కాబట్టి, అంత సమగ్రంగా machinery ఏర్పాట్లు, administrative set-up ఏర్పాట్లుఅంతా ఇంకా పూర్తి కానందుకు లోపాలు ఉంటాయి అనే సంగతి మనము గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నదని నేను అనుకొంటున్నాను

Village Level Workers గురించి చాలా విషయాలు చెప్పారు "వీరు సమర్థులు కారు, దీనివల్ల ఉపయోగం లేదని, ఇది చాలాచోట్ల ఇన్ని సంవత్సరములుగా ఉండేటటువంటి ఈ Village Level Workers institution లో ఒక క్రొత్తదనం రావలసిన అవసరం ఉన్నదని" గౌరవసభ్యులు చేసిన విమర్శనలను నేను అర్థంచేసుకుంటాను పంచాయితీ పనికిరాదు తీసివేయాలి అనేటటువంటిది మాత్రం సరియైనది కాదు దీంట్లో 12, 14 సంవత్సరములనుండి గ్రామసేవకుడు, Village Level Worker అని చెప్పేటటువంటి సంస్థ మన గ్రామాలలో పెట్టుకొన్నాము మొట్టమొదటలో కొద్ది సమితులలో మాత్రమే ఉన్న రోజులలో చాలా ఉత్సాహంగా, చాలా ఆశాజనకంగా ఉండేటటువంటి ఒక institution గా మనందరికి కనబడింది కాని ఇప్పుడు ఈ కార్యక్రమం మొత్తం రాష్ట్రము అంతటా విస్తరింపజేయబడి జరుగుతూ ఉన్నది, ఆవిధంగా ఇప్పుడు ఈ కార్యక్రమం పాతబడుతూ ఉన్నందువలన ముందుమాదిరిగా ఇది ఉత్సాహవంతంగా కన్పడడం లేదు ఎందుకంటే, సహజంగా మానవునియొక్క స్వభావము, ఎప్పటికప్పుడు మరుపురాకపోతే, పాతవాంట్లో అంత ఉత్సాహం కనపడకుండా ఉండడం ఒక రకమైనది అయితే పరిస్థితులకు అనుగుణ్యంగా మార్పులు తీసుకువచ్చి రెండు సంవత్సరాలపాటు దీర్ఘమైన training ఇచ్చి వీలైనంతవరకూ దీనిని improve చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము కాని గౌరవనీయ సభ్యులు కొంతమంది ఒకవిషయం చెప్పారు నేను వారు చెప్పింది సహృదయంగానే తీసుకొంటాను. నిజానికి అతడు inspire చేయలేకపోతున్నాడు. గ్రామాలలోకి పోయి అనుభవము ఉండేటటువంటి మనుష్యులతో మాట్లాడి వారికి మార్గదర్శకంగా ఉండేటటువంటి యోగ్యత అతనిలో కన్పడడం లేదు,

స్కూలులో చదువుకాగానే పోయిన కుర్రవాడు ఈ inspiration ఇవ్వజాలటం లేదనేమాటగా అన్నారు కాని ఎవరినైనా ఇంకొక డిపార్టుమెంటు నుంచితెచ్చి పనిచేయిద్దామనుకుంటే అది లాభంగాలేదు. ఒక డిపార్టుమెంటులో పనిచేసే అతడు aptitudes attitudes మారి గ్రామాలకుపోయి సరైన పద్ధతిలో పనిచేస్తాడా అనే అనుమానం ఉన్నది ఆంధోని రెడ్డిగారు గ్రామసేవికల గురించి చెప్పిన విమర్శ అనుభవంతోకూడి ఉన్నది పెళ్ళికాని అమ్మాయిలు స్కూలులో చదువుకాగానె గ్రామాలకుపోతే impact చేస్తున్నారా అనేది ఆలోచన ఉన్నది దీనిని ఎలా సర్దుబాటు చేయాలా అనేది చూస్తున్నాము సెకండరీ గ్రేడ్ టీచర్సు, అనుభవం ఉన్నవారు, పెళ్ళి చేసుకొన్నవారు, గ్రామాలకు పెళ్ళిపని చేయాలంటే చేయగలరా? గ్రామాలలో పర్యటనచేసి తిరిగే కార్యక్రమాలలో పాల్గొంటారా? ఇది అంతసులభంగా సాధ్యం అయ్యేది కాదు

వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ చాల విషయాలు చెప్పారు ఈ పంచాయితీ కార్యక్రమాలు ప్రత్యేకించి బీదలకు ఎట్లాలాభం అవుతుందనేమాట చెప్పారు చాలమంది గౌరవ సభ్యులుకూడ చెప్పారు 14 సంవత్సరాల అనుభవం తరువాత, వరుసగా ఒక ప్లాను తరువాత మరొక ప్లానుచేస్తూ, వివరాలు అన్నీ సేకరించి లెక్కలుచూస్తే పేదవారికి ఎంతో లాభం కలిగడంలేదని చెప్పే మాట సర్వసాధారణంగా వినబడుతోంది అనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది, వప్పుకుంటుంది అని మనవిచేస్తున్నాను-అయితే అది సాధారణంగా అంత సులువుగా చేసే కార్యక్రమమా అని అనిపిస్తోంది బావనయ్యగారు, రామారావుగారు, నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు ప్రత్యేకించి హరిజనులకు, గిరిజనులకు 15%, 3%, ఖర్చుకావాలనేది, ఎక్కడ ఎట్లా జరుగుతోంది అని వారు అడగడం సబబుగా ఉన్నది రాష్ట్ర ప్రభుత్వంగాని, ప్లానింగ్ కమీషన్‌గాని, సెంట్రల్ గవర్నమెంటుగాని ఈ విషయాలు పట్టుదలగా ఆలోచిస్తున్నారు Easy కాదు కాబట్టి మేము చేయజాలడం లేదనిగాని, చేయకూడదనే సంకల్పంగాని లేదు ఆ విధంగా మనవిచేయుటవల్ల ఏమిలాభమని గౌరవ సభ్యులు కోపంగా అడగి వచ్చును అది నాకు తెలుసు కష్టాలున్నప్పుడు, బాధలు తొలగనప్పుడు, ఇబ్బందులున్నప్పుడు, ఈ విధంగా కోపంరావడంలో పొరపాటులేదని, ఆ కోపాన్ని ఆ విధంగా అర్థంచేసుకోవాలి కాని దానికి సొల్యూషన్సు సమగ్రంగా సరిక్కాలేవని అనిపిస్తోంది పంచాయితీ సమితులలో లోపం ఉన్నది. హరిజనుల కార్యక్రమాలు జిల్లా పరిషత్తులకు వప్పచెప్పండి. లేక మరీ [illegible]కు పోయి

social welfare departmentకు వప్పజెప్పండని చెప్పడంలో-ఇది comprehensive solution కాదు 15% of the work for Harijans, 3% of the work for scheduled tribes అవుతోందా అని చెప్పేది కనుక్కోమని inspection report అడిగినప్పుడు ఆ proforma లో ఉన్నది కాని నేనుకూడ అంగీకరించాలి—అది చాల vague గా ఉన్నది స్పష్టమైన అర్థం కల్పించడానికి వీలుఏడుతుందేమో ఆలోచించాలి ఇది ఎట్లా చేయాలనేది—గౌరవ సభ్యులు కొంతమందితో—ఈ అసెంబ్లీ పూర్తి కాక పూర్వమే అవకాశం దొరికితే—సమిష్టిగా డిపార్టుమెంటల్ ఆఫీసర్లుతో ప్రత్యేకించి హరిజన, గిరిజన నాయకులతో సంప్రదిస్తాను దానికి ఒకటి, రెండు, మూడు అని స్పష్టంగా చెప్పడానికి ఎట్లా వీలవుతుందో ఆలోచన చేసుకోవాలని ఉన్నదని గౌరవ సభ్యులతో మనవిచేస్తున్నాను వెంకటేశ్వర్లుగారు కొన్ని విషయాలు చెప్పారు అన్యాయం జరుగుతోందని ఒకటి, రెండు ఉదాహరణలు చెప్పారు అవి ఉదాహరణకు చెప్పారేగాని, ప్రత్యేకంగా అవే అని నేను అనుకోవడం లేదు వారు చెప్పిన వాటికి ఉదాహరణంగా కొన్ని నేనుకూడ చెబితే బాగుంటుందనుకొంటున్నాను అసలు అన్యాయం, ఇబ్బందులులేవని చెప్పుటలేదు ఇది చాల విస్తృతమైనటువంటి కార్యక్రమం కొన్ని వేల పంచాయితీలు జనసామాన్యంతో సంబంధం ఉండి, రకరకాలైన పరిస్థితులను ఎదుర్కొంటూ, కార్యక్రమాలు జరుపుకొంటున్నప్పుడు కలిగే ఇబ్బందులు, చిక్కులు, ప్రభుత్వం అర్థంచేసుకొనుటలేదని కాదు వీలైనంతవరకు న్యాయంగా సమయానికి తొందరలో చేయాలని చేస్తున్నాము కొన్ని తొందరగా జరుగుటలేదనే మాట పంచాయితీరాజ్ మంత్రిగాగాని, డిపార్టుమెంటులో పనిచేసే ఆఫీసర్లుగాని వప్పుకొనక తప్పదు వారు చెప్పిన ఒకటి రెండు విషయాలలో అపవాదు దూరము చేయుటకు మనవిచేస్తున్నాను. నరసంపేట పంచాయితీ గురించి చెప్పారు, ఇది best Panchayat గా ఉండినా కూడ దానిని సూపర్‌సీడ్ చేయడానికి ప్రభుత్వం పూనుకొన్నది, కలెక్టరు పూనుకొన్నాడు—అని చెప్పారు నాకుకూడ ఆందోళనకలిగి ఆ వివరాలు సేకరించాను

"As per the report of the D P O. dated 13-7-1962, the following irregularities were noticed in the administration of the Panchayat.—

(i) The sarpanch accorded permission to Sri Muthayya to construct a pucca building in a

disputed site knowing fulwell that the legality of the allotment of the house site is pending with the higher authorities,

(ii) *Irregularities in conducting panchayat meetings* The sarpanch failed to conduct the panchayat meetings though notices of meetings and agenda were circulated to the members Most of the meetings were convened as special meetings allowing no sufficient statutory interval between the date of issue of notice and the date of meetings In the matter of service of notice on members, signatures were not obtained and the members took notice in the meeting notice board whenever they were available and some times on the date of the meeting itself

అట్లాగే incurring of expenditure 1961లో రు 11,600 లు incurring of expenditure లో irregularity కనిపించింది 1961-62లో ఇంకొక సందర్భంలో రు 30,604 per కనిపించింది ఈ విషయాన్ని

"As it was the sarpanch misappropriated panchayat funds in the execution of works, the Collector of Warangal was requested to evaluate the works executed by him and recover the amounts from the sarpanch"

ఈ రకంగా కొన్ని విషయాలు ముందుకు వచ్చినప్పుడు దానిపైన ఆలోచన చేయడం, చర్య తీసుకోనడం జరిగిందిగాని ప్రత్యేకంగా మరేమీ లేదు నెక్కొండ పంచాయితీ గురించి చెప్పారు వారు చెప్పిన దానికి కలెక్టరును విచారణకు పంపించబడిందిగాని నిర్లక్ష్యం చేశామనుకోనడం న్యాయంకాదు

ఆంథోనిరెడ్డిగారు మాట్లాడుతూ చాల సలహాలు చెప్పారు extension Officer-Agriculture అని fresh గా కాలేజీనుంచి వస్తున్నాడు అతడు గ్రామాలకుపోయి రైతులకు అనుభవంతో, బలముతో, అధికారముతో, సంపూర్ణమైన confidence తో చెప్పజాలటం లేదనేమాట మాకు అనుభవంలో వస్తోంది. వీలైనంతవరకు ఈ Extansion Officers ను, డాక్టర్సును B D. O's ను

పంపించడంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ డిపార్టుమెంటులతో సమాలోచనలు జరిపి కొన్ని నిర్ణయాలు తీసుకొన్నది. దూరంగా ఉండే గ్రామాలకు వెళ్ళేటప్పుడు, సౌకర్యాలు లేనిచోట పనిచేసేటప్పుడు, కొంత అనుభవం ఉన్నవారు కావాలి. లేకపోతే డాక్టరు బెదరిపోవచ్చు. పేషెంట్సు అదిరిపోవచ్చు. అందువల్ల డిస్ట్రిక్టు హాస్పిటల్సులోగాని, మరెక్కడైనాగాని ట్రైనింగు పొంది పనిచేసిన వారిని పోస్టు చేయాలని చెప్పడం జరిగింది. అట్లాగే తాశిల్దార్సుగా రెండు సంవత్సరాలుగా పనిచేసినవారికి B D O's గా పంపాలని, Agriculture Officers ను కూడ పని అనుభవం ఉన్నవారిని, రిసెర్చి స్టేషన్సులో పనిచేసిన వారిని పంపాలని, పెట్టుకొన్నాము. ఇవన్నీ పెట్టుకొన్నా ఈ కార్యక్రమాలు ఎంత విస్తృతంగా, ఎంత తొందరగా, పెరుగుతున్నవో చూస్తే ఉన్న principles అన్నీ ఆచరణలో పెట్టడానికి సాధ్యంకాకుండా పోతోంది. ట్రాన్సిటరీ పిరియడ్‌లో పోతున్నాము. క్లాసులు పెంచుతున్నాము, ప్రైమరీహెల్తు సెంటర్సు పెంచుతున్నాము. అనేకమైన package programmes పెట్టి agriculture ఆఫీసర్సును పెంచుతున్నాము. తొందరలో production పెంచి దారిద్ర్యాన్ని పోగొట్టడానికి ప్రయత్నం చేసేటప్పుడు ఇబ్బందులుకూడ ఉంటాయి. అది గౌరవ సభ్యులు దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ గ్రామాలు 1947 లో ఉన్నట్లే ఇప్పుడుకూడ ఉన్నవని, దోమలు, బురద, పోయినవా, ఈ పట్టణాలుచూసి ఆ గ్రామాలుచూస్తే అవి వేరేలోకాలుగా, నరకముగా కనబడుతున్నవని అన్నారు. బురద, దోమలు, పోయినవి claim చేయుట లేదుగాని, 1947 కి 1964 కి భేదంలేదంటే అది న్యాయమేనా, యదార్థమేనా, అనిపిస్తోంది. ఆ గౌరవ సభ్యునకు గ్రామాలమీద ఉండే అభిమానంతో, ప్రేమతో అట్లా చెప్పారుగాని, దానిని లిటరరీగా తీసుకుంటే ఆ మెంబరుపట్ల న్యాయంచేసే వారంకామేమో అనుకుంటాను. గ్రామాలలో చాలవరకు అభివృద్ధి జరుగుతోంది—రోడ్లు, స్కూలుసు, నిర్మాణం జరుగుతోంది. Protected water supply schemes కు ముందుకు వస్తున్నారు.

అయితే మనం ఒక సమస్య పరిష్కరించుకొంటూపోతే మరొక సమస్య పుడుతున్నది. పాప్యులేషను పెరుగుతుంటే, ఫామిలి ప్లానింగ్ అమలు జరుపుకొంటున్నాము. ఎంప్లాయిమెంట్ తగ్గుతుంటే, ఎంప్లాయిమెంట్ పోటెన్షియాలిటీ పెంచటానికి ఏ కార్యక్రమాలు పెట్టుకొందామా అని ఆలోచిస్తున్నాము. అయితే గాలిలో ఉన్న ఊపు ఎంత జోరుగా ఉన్నదో అంత జోరుగా మనం నడవటంలేదు. మనం బాగా శీఘ్రంగా నడుస్తున్నా, అది సరిపోవటంలేదని

అంటే, దానిని నేను అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నాను కేవలం అదేపనిగా రంధ్రాన్వేషణ చేయడమనే ధోరణిగా చెప్పేవారిని గురించి నేను అదనంగా చెప్పాలంటే, నాకు కష్టంగా ఉంది ఏమైనా చెప్పకపోతే బాగుండదేమో ఫలానా పంచాయితీ సమితిలో అన్యాయం జరుగుతున్నది, ఆ పంచాయితీ సమితి అధ్యక్షుడు మంత్రిగారికి చుట్టమో, లేక, ఆఫీసర్స్‌కు చుట్టమోనని చెబితే, ఆ గౌరవనీయ సభ్యుడు ఉన్నంత అదృష్టవంతులం మేం మాత్రము కాము మాకు నిజంగా చుట్టాలు దేశం అంతటా ఉన్నారు అది మా దురదృష్టమైతే దురదృష్టము, బలమైతే బలం, అది ఏదైనా కావచ్చును గౌరవ సభ్యులకు ఉన్నంతగా నిర్దిష్టమైన ధోరణిలో సమాజంలో మాకు స్థానం లేకుండాపోవటం అది కొంత మంచిది కాదేమో—అది నాకు తెలియదు కాని—రంధ్రాన్వేషణలో స్పెషలైజ్ చేసే ధోరణిలో చెబితే మాత్రం నేను చెప్పలేను మేడిచల్ పంచాయితీసమితి అధ్యక్షుని గురించి చెప్పారు అతడు నాకు పెద్ద దగ్గరిచుట్టం కూడా కాదు మేడిచల్ పంచాయితీ అధ్యక్షునిపైన నేరారోపణలమాట నిజమే అది విచారణ జరిగినమాట కూడా నిజమే ఎన్నెన్నో ఆరోపణలు వస్తే—అందులో నేను ఒకటి రెండు విషయాలు క్లుప్తంగా హౌస్ ముందు చెప్పటానికి ప్రయత్నం చేస్తాను ఒక ఛార్జి ఏమిటంటే హౌసింగ్ స్కీము ఆ ఊరిలో ఉంటే డబ్బు ఒక్కొక్కరికి 800 రు లు ఇచ్చారు బి డి ఒ ముందు, పంచాయితీ సమితి అధ్యక్షుని ముందు ఆ డబ్బు ఇవ్వబడింది తరువాత ఆ డబ్బు మరొకరు తీసుకొన్నారు కాబట్టి పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌ది తప్పు అంటే—అతనికి మేము నోటీసు ఇవ్వాలన్నా ఇది ఎట్లా సాధ్యం అవుతుంది? ఎవరికైతే లోన్ శాంక్షన్ అయినదో, వారు ఆ డబ్బు తీసుకొన్నట్లు కనబడుతున్నది అతడు ఎవరో ప్రయివేటు వానికి ఆ డబ్బు ఇస్తే, పంచాయితీ సమితి అధ్యక్షునితో ఎట్లా సంజాయిషీ తీసుకోవాలో అర్థంకాదు అందువల్ల అది లా డిపార్టుమెంటుకు మిగతావాటికి పరిశీలనకొరకు పంపించబడింది ఏదైనా తప్పుజరిగితే తప్పకుండా చర్య తీసుకోవలసిన అవసరం ఉంటుంది అన్నదాంట్లో ఎవరికి సందేహంలేదని మనవిచేస్తున్నాను ఆ పంచాయితీ సమితి అధ్యక్షుడు ఎవరో కంట్రాక్టర్ మంచిగా పనిచేస్తే, అతనికి సర్టిఫికేట్ ఇచ్చారన్నారు అది ఎట్లా తప్పో నాకు అర్థంకాలేదు ఆ కంట్రాక్టర్ మంచివాడుకాకపోతే, ఇన్‌సెంటివ్ ఇస్తే, పంచాయితీ సమితిలో ప్రశ్నలేవదీసి అడగవచ్చునుగాని అది ప్రభుత్వం ఇన్‌సెంటివ్ అని యీ రకమైన అపార్థమైన వ్యాఖ్యానం చేయటం ఎట్లా సరిపోతుందో అర్థం కావటంలేదు స్టేట్ ఛాంబర్ ఆఫ్ పంచాయిత్స్ మీద విపరీతంగా వ్యాఖ్యానం

జరిగింది అది చాలా దురదృష్టము రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అన్ని పార్టీల వారు వారి జిల్లాలలో ఉన్నవారిని ఎన్నుకొని పంపించారు 20 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్సుగా ఉన్నారు అయితే అదనంగా అనుభవం కలిగినవారిని కొంత మందిని—ఐదారుగురిని—చేర్చాము ఆ ఐదారుగురు సభ్యులలో కొందరు అసెంబ్లీ సభ్యులుకూడ ఉన్నారు అన్ని పార్టీలకు చెందినవారు ఉన్నారు మంత్రుల లేఖలపైన కోపం ఉంటే—పాపం, ఆ గౌరవ సభ్యునిమీద నాకు జాలి వేస్తున్నది దానిని గురించి ఏమి చెప్పాలో నాకు తోచకుండా ఉంది మంత్రులు లేఖలు వ్రాసి డిపార్టుమెంటల్ గా జరుగుతున్న కార్యకలాపాలు అధికారికంగా ప్రజలందరకు చెప్పుకొంటే బాగుంటుంది ఒక డిపార్టుమెంటల్ కార్యక్రమం—ప్రజలకు అందుబాటులో ఉన్న కార్యక్రమాన్ని ప్రజలకు తెలుపుకోటానికి అది సాధనంగా ఉపయోగపడితే--దానిని గురించి విమర్శించటం నాకు అర్థంకావటం లేదు వెనుకటి డిపార్టుమెంటువారు పంచాయితీరాజ్ అనే పత్రిక నడిపిస్తూ, 8 మాసాలైనకూడ మాసపత్రిక రానటువంటి పరిస్థితి, యీ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయిత్స్ తీసివేసి నెలనెలకు మొదటితేదీన తప్పనిసరిగా పత్రిక తెస్తుంటే, స్టేట్ ఛేంబర్ను అభినందించటానికి బదులు యీ ధోరణిలో చెప్పటం న్యాయమైనది కాదని మనవిచేస్తున్నాను అయితే ఇంకో విషయం చెప్పారు పౌల్ట్రి అన్నది ప్రత్యేకంగా నా దగ్గర యీనాడుకాదు, ఐదు సంవత్సరాలుగా ఉన్నది ఒక వృత్తిగా పెట్టుకొన్నటువంటిది, ఒక ప్రొఫెషన్ గా చేస్తున్నటువంటి దాని పైన యీ రకంగా ఆక్షేపణచేసి, egg-laying farm లో, యీ బ్లాక్సు ఏ విధంగా తోడ్పడతాయో, లేక, యీ బ్లాక్సుకు తోడ్పడుతారో, అన్నది ఏమీ లేకుండా--ఐదు సంవత్సరాలనుండి పంచాయితీ రాజ్య మంత్రిగారు ఏమైనా చెప్పటానికి ఇది ఉపయోగపడింది కాని మరేమీకాదని నేను మనవిచేస్తున్నాను పౌల్ట్రి అంటే ఏమిటి, పౌల్ట్రి కన్సెషన్ ఏమిటి అన్నది ఆలోచించకుండా యీ విధంగా ఆక్షేపించటం సరైందికాదు నిజంగా, ఆదర్శంగా కష్టపడి పనిచేసేవాడు చదువుకొన్న వాడు, తెలిసినవాళ్ళు, ఇటువంటి వృత్తులుచేస్తే బాగుంటుందని చెప్పి, చూసి, సంతోషించి ఆదర్శమైన డిమాన్స్ట్రేటివ్ ప్లాట్స్ అని చెప్పేటటువంటిచోట యీ విధంగా చెప్పటం జరుగుతుంటే,--అది గౌరవ సభ్యులకే నేను వదలిపెడుతున్నాను తప్ప, మరేమీ చెప్పదలచుకోలేదు అధ్యక్షా, యీనాడు కాదు, మూడు నాలుగు సంవత్సరాలనుండి నేను ఉన్నది మునిసిపల్ ఏరియాలో నా ఇంటికి లైట్స్ పెట్టించుకొన్నాననే మాట చెబుతుంటే నాకు ఆశ్చర్యం కలిగింది డాక్టర్ భగవంతంగారి లాంటి సైంటిస్టు అక్కడ ఉన్నారు

యూనివర్శిటీ ప్రొఫెసర్స్ ఉన్నారు డాక్టర్ కృష్ణ ఉన్నారు వీరంతా హైదరాబాద్ జిల్లా పరిషత్ ఏరియాలో ఉన్నారు అటు యూనివర్శిటీ వరకు లైట్ ఉన్నవి సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో లైట్స్ ఉన్నవి మధ్య మాత్రం లైట్స్‌లేవు నిజంగా అక్కడ ఆలస్యం జరగటానికి కారణం నేను మంత్రిని కాబట్టే ఆలస్యం జరిగిందేమోగాని, నేను సాధారణ మైన సభ్యుడుగా ఉంటే ఇంత ఆలస్యం జరిగేదికాదేమో జిల్లాపరిషత్ వారు ఇండ్లు కట్టించినదానికి ఎంత ఫీజు తీసుకొంటున్నారో లెక్కచూస్తే మీకు తెలుస్తుంది కనీసమైన సివిక్ ఎమినిటీస్ నాలుగు సంవత్సరాలైనా రాలేదు నేను రెండు సంవత్సరాలుగా మంత్రిగా ఉన్నారు అందుకని రాలేదేమోనని నేను అనుకోవలసి వస్తుంది ఒక బ్రిడ్జికడితే, ఆ బ్రిడ్జి గురించి పంచాయితీ సమితివారు చేసిన తీర్మానం నా దగ్గర ఉన్నది తూర్పుగోదావరి జిల్లాలో రోజూ బ్రిడ్జిలు కావాలని ఆ జిల్లాకు సంబంధించిన గౌరవ సభ్యులు చెబుతూ ఉంటారు 4, 5 10 లక్షలు ఖర్చుపెట్టి బ్రిడ్జిలు కట్టిస్తూ ఉంటారు పంచాయితీవారు మా పశువులు చనిపోతున్నాయి అని తీర్మానంచేసి వత్తిడిచేసి అడుగుతుంటే నష్టం కలుగుతోందని చెప్పి అక్కడ 10 వేల రు ఖర్చుపెట్టి బ్రిడ్జికట్టినపుడు దానికికూడ రంధ్రాన్వేషణ చేసేవారు ఒక రంగు ఇచ్చి మీ ముందర చెప్పటానికి ప్రయత్నం చెస్తుంటే నాకు కొంత బాధగా ఉన్నది మేడిచల్‌ను రిజర్వు కాన్‌స్టిట్యుయన్సీ చేయటం ఇది మరింత తమాషాగా ఉంది మేడ్‌చల్ రిజర్వు కాన్‌స్టిట్యుయన్సీ చేయటానికి యీ పంచాయితీ రాజ్య డిపార్టుమెంటువారో జిల్లాపరిషత్‌వారో, మంత్రో, అక్కడ ఉన్న డిలిమిటేషన్ కమీషన్‌కు రాంగ్ ఫిగర్స్ ఇవ్వటమో ఏమోగాని—మొత్తానికి నాకు సంతోషం ఏమిటంటే—వారి ఇబ్రహీంపట్నం రిజర్వుకాకుండా ఉండినందుకు మాత్రం గౌరవ సభ్యులు సంతోషపడ్డారు ఒక మంత్రిని తిట్టినా, ఇంకో మంత్రిని మెచ్చుకొన్నందుకు నాకు సంతోషంగా ఉంది ఫరవాలేదులెండి ఆ మంత్రిగాని, యీ మంత్రిగాని, అసలు స్టేటు గవర్నమెంటుకూడ పిక్చర్ లోకి రాకుండా ఉండేటటువంటి పరిస్థితిలోనే డిలిమిటేషన్ జరిగింది అయ్యా, ఆకాశం ఎర్రగా ఉంది, సూర్యుడు మండుతున్నాడు, ఓహో లైట్ ఇక్కడ వెలుగుతోంది—అనిచెప్పి మమ్మల్ని తిడుతూ ఉంటే, అధ్యక్షా, అది మీరు ప్రొటెక్టుచేయాలో, పబ్లిక్ ఒపీనియన్ ప్రొటెక్టుచేయాలో, కాలం ప్రొటెక్టు చేయాలో—అది నాకు తెలియదుగాని మేము అటువంటి మాటలతో మాత్రం బెదిరిపోమని సవినయంగా మనవిచేస్తున్నాను ఒక బి డి ఒను చాలా కఠినమైన పదాలువాడాడని చెప్పి ఎక్కడ ఊహించారో నాకు తెలుసు ఒక వారపత్రికలో

నేను చూశాను ఆ వారపత్రిక నా నోట్లో కొన్ని మాటలు పెట్టటానికి పూనుకొంది ఆ వారపత్రికకు అది సరిపోయింది పాపం, నెల్లూరుజిల్లాలో కొన్ని పరిస్థితులు ఉన్నవి అక్కడ ఉన్న వ్యవహారాలలో ఆ పత్రికకు కొంత అభిమానం అభిరుచి ఉంటుంది అందుకని, ఆ పత్రిక అన్నప్పుడు నాకు అంత బాధ కలగలేదు కాని సంబంధంలేకుండా ఉన్నటువంటి ఒక గౌరవ సభ్యులు ఇదిఒక సంబంధం సందర్భము అని చెప్పినా నోట్లో కొన్ని మాటలు పెట్టారు నేను ఏమన్నానో--ఆనాడు ఆ సభకు అధ్యక్షతవహించిన యీ ప్రక్కకు చెందినటువంటి గౌరవ సభ్యులు శ్రీ రామయ్య చౌదరిగారు దానికి చెప్పినారు కాబట్టి, దానిని గురించి నేను చెప్పదలచుకోలేదు నిజమే ఆఫీసర్స్ తప్పుచేస్తే మందలించవలసిన అవసరం ఉంది ఎట్లా మందలించాలో మాకు తెలుసు ఎటువంటి పదాలు వాడాలో అది పత్రికలలో నా నోటపెట్టినా లేక ఎవరో గౌరవనీయ సభ్యులు మానోట్లోపెడితే ఆ మాటలు మేం ఉపయోగించుకొనేంత, జీర్ణించుకొనేంత అమాయకులంకాదని నేను మనవిచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పంచాయితీ రాజ్యం-ఇది అయూబ్ రాజ్యంగా ఉన్నది, అయూబ్ పంచాయితీరాజ్యం అని చెప్పే మాటకు గౌరవసభ్యులైన మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బాగారెడ్డిగారు చెప్పిన దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను వారుచెప్పిన మాట ఎంతమందికి అది అవమానకరంగా ఉంది ? పంచాయితీరాజ్యంలో పనిచేస్తున్నటువంటి లక్షలాది కార్యకర్తలకు ఎంత అవమానకరంగా ఉన్నదో అది ఆ గౌరవసభ్యులు చూసుకోవాలి దానిని గురించి నేను చెప్పదలచుకోలేదు శ్రీమతి కమలాదేవి యీ పంచాయితీ సమితి అధ్యక్షులు కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సు బి డి ఓస్ పైన వ్రాయటంవల్ల కొన్ని ఇబ్బందులు ఉంటాయేమో చూడమన్నారు నిజంగా వారు చెప్పినదాంట్లో కొంత అర్థం ఉన్నది అన్నది నేను అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నాను ఈ విధంగా చేయటం వల్ల ఆఫీసర్స్ భయపడిపోతున్నారని అనుకొనటానికి వీలు ఉన్నది కాని యీ డిఫికల్టు సమయంలో యీ ట్రాన్సిటరీ పీరియడ్‌లో మనం ఇటువంటి ఎక్స్‌పెరిమెంట్స్. ఇటువంటి ఎక్స్‌పీరియన్స్ తప్పకుండా చేయాలని నేను మనవిచేస్తున్నాను ఆ విధంగా చేస్తూ మెల్లమెల్లగా మనం యీ పంచాయితీ రాజ్య పునాదులను **strengthen** చేయించాలి అక్కడక్కడ ఇబ్బందులులేవని నేను అనను ఈ ట్రాన్సిటరీ పీరియడ్‌లో కొంత అవి తప్పనిసరి అయినా, వాటిని మనం సర్దుకోవాలి పంచాయితీ సమితి అధ్యక్షులను బలంగా చేసుకొనే కార్యక్రమం కూడ ఉంది. అయితే బి డి ఓ లను బలహీనం చేయాలనే ఉద్దేశ్యంకాదు గౌరవ

సభ్యులు జగన్నాథంగారు మాట్లాడుతూ చెప్పారు నిజంగా పంచాయితీ రాజ్యానికి అదృష్టం, వారు అధ్యక్షులు కావటం వారు అధ్యక్షులు కావటం వల్ల నేను చెప్పవలసిన మాటలన్ని వారు చెప్పారు వారు అపోజిషన్ వారైనా కూడ పంచాయితీ సమితులకు ఏమి ఉండాలి, ఏమి ఉన్నాయి అన్నది వారు తరచుగా చెబుతూ ఉంటారు ఎవరు అధ్యక్షుడు? ఎవరు అపోజిషన్‌లో ఉన్నారు? అనే దానినిబట్టి యీ మాటలు చెప్పటంలో కొన్నిసార్లు చిక్కులు అగాదాలు వస్తూ ఉంటాయి వీటిని మనం రియలిస్టిక్‌గా, కొంత ఓర్పుతో అంగీకరించి, కొంత ఎక్స్‌పీరియన్స్‌గా ముందుకుపోతుంటే ఇది సాధ్యమవుతుంది అంతేగాని, ఒకేసారి యీ యీ కాన్‌ఫిడెన్షియల్ రిపోర్ట్సు తీసివేయడం అది సరైనది కాదేమోనని భావిస్తున్నాను వారియొక్క ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను కాని దానికి నివారణ మాత్రం ఇదికాదని మనవిచేస్తున్నాను

Cessation of Panchayat Samithi President గురించి శ్రీమతి కమలాదేవిగారు చెప్పారు సూర్యాపేటలో అది నిజం Stay order ఏవిధంగా యివ్వబడిందో కూడ మనవిచేయవలసిన బాధ్యత నాకు ఉన్నది అక్కడ సమితి అధ్యక్షులు 4 మాసాలు దాటినా meeting కు పిలవలేదు కాబట్టి ఆయనను తీసివేయాలనే order Collector విచారణచేసి పంపించారు ఈలోగా నాకు ఒక representation writing లో వచ్చింది— meeting పిలిచాము అని నేను meeting కు పిలిచాను, ఒక అధ్యక్షుడు చెపుతూఉన్నాడు ఇది మొదటిసారి కాబట్టి Act లో కొంత vague గా ఉన్నది ఎప్పుడు cessation అవుతుంది, ఎట్లా కావాలి, ఆటోమాటిక్కా, గవర్నమెంటుకు refer కావాలా, notice యివ్వాలా, ఆయనదగ్గరకు letter పంపించాలా— అనేటటువంటిదంతా వివరాలకు సంబంధించినది ఈ department అనుభవంలో అవన్నీ రానందుకు యిప్పటికి స్పష్టంగా తెలిసేది లేదు ఆవిధంగా వచ్చినప్పుడు ఏమి జరిగిందో కనుక్కొని తెలపమని పంపించారు కలెక్టరునుంచి యింకా రిపోర్టు రాలేదు పంచాయితీ సమితి అధ్యక్షుడు నావద్దకు వచ్చినప్పుడు నేను ఆయనను అడిగినాను నాకు representation పంపించావుగాని ఏమిటిసంగతి అని అడిగాను ఆయనమాటల వల్ల నాకు స్పష్టమైనది ఆయన స్వయంగానే అంత definite గా లేదు అందుకని ఆ Stay order withdraw చేసి orders పంపించబడ్డాయనికూడ నేను మనవి చేస్తున్నాను Stay orders యిచ్చి పంచాయితీ సమితి ఎన్నికలు వచ్చేవరకు ఆపాలనే ఉద్దేశ్యం లేదు అది నల్లగొండ కర్మమో, దురదృష్టమో, మర్మమో, మరేమిటో నాకు తెలియదుగాని 4 పంచాయితీ సమితుల అధ్యక్షులు ఈ పేరుమీద

holdout అయిపోయినాయి సమయానికి meeting పిలవనందుకు ఒకసారే 4 పంచాయితీ సమితులలో ఈవిధంగా జరిగింది సమయానికి meeting పెట్టాలి అనే clause పంచాయితీ సమితి Act ఈమధ్యన amend చేసినప్పుడు ఈ House అంగీకరించిన సంగతి గుర్తుకు తెస్తున్నాను వీరు meeting కు పిలవకుండా ఉండిపోవాలని చెప్పే విషయంలో నాకు చాల పట్టుదల ఉన్నదనేది యిదివరకు మనవిచేసినదే తిరిగి మనవిచేస్తున్నాను అటువంటప్పుడు కొందరు పిలవలేదు కొందరు పోయినారు అందులో నల్లగొండ జిల్లాలో నలుగురు పోయినారు చెప్పడానికి బాధపడాలో సంతోషపడాలో నాకు తెలియకుండా ఉన్నది దానికి ప్రత్యేకంగా Stay orders యిచ్చి ఆపవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను గౌరవసభ్యులు శివయ్యగారు చాలసేపు వివరంగా analytic గా చెప్పారు Decentralisation జరిగినప్పుడు అంతా పక్షపాతంగా జిల్లా పరిషత్‌లు, స్టాండింగ్ కమిటీలు, పంచాయితీ సమితుల కార్యక్రమాలు జరుపుతున్నారని అన్నారు, పక్షపాతం ఎంతవరకు ఎన్నిడిగ్రీలలో ఎవరెవరు ఎంతవరకు చేస్తున్నారనేది భేదంకావచ్చు నేను మొదలే మనవి చేశాను ఇది non-parties మీద చేయాలి అన్నారు అది ఎంతవరకు సాధ్యం అవుతుందో నాకు తెలియదు ఒకసారి Leader of the opposition ఈ House లోనే చెప్పారు Parties లేవని చెప్పేటటువంటి మాట మీరు మాట్లాడుతున్నారు 70, 80 per cent popoulation ఉండేటటువంటి గ్రామాలలో పార్టీలు లేవని చెపితే అసెంబ్లీ ఎన్నికలప్పుడు మాత్రం పార్టీలు వస్తాయా అనేమాట నాకు చాలనచ్చింది నేను అనేక పర్యాయాలు చెప్పినదే మళ్ళీ మనవిచేశాను మనం చెప్పేమాటలు ఎంత ఆదర్శంగా ఉన్నా ఈ non-party basis మీద ఎట్లాచేయాలి ? ఏమిటి ? ఈ చిక్కును పోగొట్టడానికి ఏమైనా మార్గాలుఉంటే ఆలోచనచేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాను అంతకుమించి Actలో Administrative department లో ఏదోఒక లోటుపెట్టి action తీసుకుంటే సాధ్యంకాదనేది మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను Teachers transfer ఒక సమస్యగా ఉన్నది పంచాయితీ సమితి ప్రెసిడెంట్లు చేస్తున్నారు అన్యాయం జరుగుతోందని చాలమంది కోపంగా చెపుతూఉంటారు జగన్నాథంగారు చాల చక్కగా ఇవాళచెప్పినారు మా పంచాయితీ సమితి అధ్యక్షులను మీరు నెల నెలకు రిపోర్టు అడుగుతారా ? మాకు అవమానకరంగా ఉన్నదని అన్నారు వారికి అవమానకరంగా ఎందుకు ఉండాలో నాకు అర్థంకాలేదు మేము review కొరకు అడిగినాము ఆ పంచాయితీ సమితి అధ్యక్షులపక్షాన అసెంబ్లీముందు,

కౌన్సిల్ ముందు చెప్పకోడానికి ఉపయోగపడాలి అని మీరు చేసే అధికారం మీకు ఉన్నదిగాని ఎందుకుచేసినారో చెప్పండి పంచాయితీ సమితి అధ్యక్షులు పొరపాటున చేయలేదు, సకారణంగా చేసినారు ఈ కారణాలవల్ల చేసినారు అని House ముందు చెపుతాము అయితే ఈ ఉత్తరం నేనువ్రాసి సంవత్సరం అయిపోయినా యింతవరకు వివరాలు రాలేదు ఈమధ్య review పెట్టాలని నెలనెలకు report అడిగినాము అందువల్ల వారు కోపపడవలసిన అవసరంలేదు Legislative Council లో teachers representatives చాలామంది ఉన్నారు ఈరోజు ఉదయం కూడ అనేక ప్రశ్నలు దానికి సంబంధించే ఉన్నాయి ఈ transfers తగ్గించడానికి మార్గం ఉన్నదిగాని మొత్తానికి మొత్తం cent percent యిది జరిగిందని చెప్పడానికి చాల కష్టంగా ఉన్నది పక్షపాతం జరుగుతూఉన్నది దీనినిఏవిధంగా పోగొట్టాలి? పక్షపాతం ఉన్నదిగాని మెల్లమెల్లగా తగ్గించుకోడానికి అందరము ప్రయత్నంచేస్తూ ఉన్నాము అన్ని రాజకీయ పార్టీల వారు ప్రయత్నంచేస్తూ ఉన్నారు తప్పులవల్ల అవుతాయి, ఉద్రేకంతో కొన్ని అవుతూఉంటాయి అయినా effort in the right direction చేస్తున్నాము అని సంతృప్తిపడాలని నేను కోరుతున్నాను Employment of untrained teachers చేసుకుంటే మీకు ఎందుకుకోపం, Selection Committee వారిని మేము ఎందుకుఅడగాలి అని జగన్నాధంగారు అన్నారు నిజంగాయింత సంపూర్ణమైన స్వాతంత్ర్యం వారికియిస్తే మంచిదే కాని చెప్పేమాట మంచిదిచెప్పినా బాగా ఉండేది Untrained teachersను పెట్టుకోడానికి, మీరు ఎవరు అడ్డం వస్తారని వారు case మంచిదే చెప్పారుగాని argument చాల weakగా ఉన్నది Untrained teachers ను పెట్టకూడదు, పెట్టనవసరం లేదు ప్రత్యేకించి ఆంధ్రలో trained teachers కొరతలేదు తెలంగాణాలో కూడ trained teachers కొరత లేకుండా చేసేందుకు training institutions ఉన్నాయి కనుక అది సరైనది కాదు పంచాయితీ సమితివారు ఎంతఖర్చుపెట్టాలని మాటిమాటికి మమ్ములను ఎందుకు అడుగుతూ ఉంటారని వారు అన్నారు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు కొంత limit పెట్టాలి Limit దాటి పెడితే మేము పంచాయితీ సమితిలో సవాల్ అడుగుతున్నాము అని చెప్పారు ఈవిధంగా voluntary గా కొన్నినియమాలు పెట్టుకొనడం ఆవసరమని నేను చెపుతున్నాను వారు జీప్‌కుచెప్పిన argument నాకు అంత నచ్చలేదు 5 సంవత్సరములు అయింది జీప్‌కు రూ 12 వేలు repair అయింది ఇది తీసివేసి క్రొత్తదియిస్తే బాగా ఉంటుందన్నారు క్రొత్తది రాగానే 6 నెలలు ఏమోగాని తరువాత

repairs రావనే guarantee ఎక్కడ అని నేను అడుగుతున్నాను జీపుల సమస్య చాల పెద్దగా ఉన్నది కొందరు చెపుతూఉంటారు నేను ఈ suggestion యిస్తే బాగా ఉండదేమో ననుకుంటున్నాను ఈ జీప్ లు ఉండడంవల్లనే officers night halt చేయకుండా వెంబడే పరుగెత్తుకొస్తున్నారు ఈ జీపుల పీడాపోతేనే బాగావుంటుందేమోనని కొంతమంది సలహాచెప్పడంకూడ జరుగుతూ ఉన్నది నేను అప్పుడే అదిఏమీ చెప్పలేను ఎందుకంటె– మంత్రిగారే ఈ మాట అన్నారు మీరు ఎందుకుచేయడం లేదు అంటే కాదు సలహాఉన్నది ఇన్నిరకాలైన ఆలోచనలు ఉన్నాయి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు జీపుల గురించి ముందుకు జాగ్రత్తగా చూచుకోవాలి ఈజీపులను వేరేడిపార్టుమెంటుల వారు చాల తీసుకుపోతున్నారు

(Mr Speaker in the Chair)

ప్రత్యేకించి రెవెన్యూ డిపార్టుమెంటువారు అడుగుతున్నారు Arrears collect చేయడానికి campaign చేస్తూ ఉన్నారు అని చెప్పేమాట నిజమే Blocks reorganise అయిననాడు కొన్ని surplus zeeps available ఉంటాయి అనేది కనబడుతూ ఉన్నది అప్పుడు దానిని గురించి సమగ్రమైన నిర్ణయం తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము జగన్నాథంగారు చెప్పిన మరొక మాట నాకు నచ్చలేదు అని చెప్పడానికి నేను బాధపడుతున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య Surplus వచ్చిన తరువాత యిస్తాము అంటున్నారు వాళ్ళకుయిస్తే పాడు చేస్తున్నారు ఖర్చు వీళ్ళనెత్తిన పడుతున్నది కనీసం అదైనా అవుతారా ?

డా ఎమ్ చెన్నారెడ్డి గోపాలకృష్ణయ్యగారు మాపక్షాన వకాలత్ చేస్తున్నందుకు సంతోషంగా ఉన్నది మేము కూడ department లలో యిదే అంటూ ఉంటాము రెవెన్యూ వాళ్ళదగ్గర మైలుకు 8 అణాలు, 5 అణాలు charge చేయాలనే పద్ధతి పెట్టుకున్నాము Department లో ఆ accounts adjustment జరుగుతున్నది Blocks reorganise అయితేకొన్ని surplus zeeps available అవుతాయి అవి ఆ purpose కొరకు వారికి యిచ్చేసి, మళ్ళీ బ్లాక్ జీపులు వాడుకోకుండా ఉండే అవకాశాలు ఉన్నాయి Blocks reorganise అయిన తరువాత పరిస్థితులు సమగ్రంగా ఆలోచన చేయడానికి వీలు ఉంటుందని నేను మనవిచేస్తున్నాను జగన్నాథంగారు చెప్పినది యింకొక

మాట నాకు అర్థంకాలేదు అది చాల unscientific గా అన్నది వారు B A LL B అనుకుంటాను వారు science graduate కారు వకీళ్ళను నేను offend చేయడం కాదు, అధ్యక్షా అందులో మీరు అధ్యక్షులుగా ఉన్నప్పుడు నేను అట్లా అనలేనుగదా ! ఏమైనా వారికి డాక్టర్లు, బి ఎస్ సి లు,- సైన్సు చదువుకున్న వాళ్ళకు ఉన్నట్లుగా అంత అనుభవం ఉండదు Insemination వల్ల ప్రమాదం వస్తుంది దూడ వారంరోజులలోనే చనిపోతుంది, పాలులేకుండా పోతున్నాయి అనిచెపితే ఒకటిమాత్రంమంచిదే ఆయన Extension Officerను పిలిస్తే అభిప్రాయం చెప్పలేదు అతనుకూడ కర్మంజాలక, ఈయనను చూసి పంచాయితీ అధ్యక్షులు గదా అని భయపడి నిజమే Sir, artificial insemination మంచిదికాదు అని వారు చెప్పిఉంటే కొంపకూలిపోయేది ఈ artificial insemination చాల scientific basis తో ప్రపంచం అంతా అన్ని దేశాలలో చాల సమగ్రమైన ఆర్థిక కార్యక్రమాలు రూపొందించేటటువంటి మహత్తరమైన కార్యక్రమం అనేసంగతి మనం గుర్తుంచుకోవాలి పంచాయితీ సమితి అధ్యక్షులు ప్రత్యేకించి ఒక incident జరగవచ్చు, accident జరగవచ్చు, ఎన్నోరకాలుగా జరుగుతూ ఉంటాయి దానిని వారు ఆవిధంగా తీసుకోక నిరుత్సాహపడకుండా రెండోసారి artificial insemination తప్పకుండా try చేయించాలని నేను వారికి సలహా చెప్పుతున్నాను పాతపట్టణంలో stay యిచ్చారు అని వారు చెప్పారు పాతపట్టణంగాని, కొత్తపట్టణం గాని ఎక్కడైనా ఏమైనా జరిగితే మాదగ్గరకు వస్తూ ఉంటుంది, Stay order యిస్తాము ఇప్పుడు నేను advocate కానని, కొంత diffident గా feel అవుతున్నాను Stay నేను యివ్వాలా లేదాఅని చెప్పినప్పుడు కొందరు advocate మాకు appear అయి చెపుతారు, even in High Cout, even in the Supreme Court whenever there is an appeal and provision for revision అని అది అక్కడ తేలిపోతే charge చేసో, handover చేసో supersede అయిపోతూఉంటే మేము వినడానికి అవకాశం ఉండదు కాబట్టి దయచేసి మీరు దానిని ఆపండి అనేపద్ధతి జరిగింది కావాలని యిది పాతపట్టణం లోనే యివ్వలేదు ఎట్లావచ్చిందో ఎందుకువచ్చిందో అవన్నీ యిప్పుడు నాకు జ్ఞాపకం లేవు అందుకనే నేను అనేకపర్యాయాలు చెప్పాను ఈ port folio అంత కష్టమైనది మరొకటి లేదు మరేదైనా నాలుగు పోర్ట్‌ఫోలియోలు చేసుకోవచ్చు 10 సంవత్సరాలు వయస్సుఅయినా పెంచుకోవచ్చు ఎన్ని applications ఎన్నికథలు పెద్దపెద్ద non-officiels సభలో చెపుతూఉండే సలహాలు

ఉంటాయి దానిలోమాత్రం మేము తట్టుకోలేకుండా బాధపడుతున్నాము పాత పట్టణం విషయంలో ఎవరు యిచ్చారో ఎందుకు యిచ్చారో నేను చెప్పలేను దానిని ప్రత్యేక పక్షపాతదృష్టితో చేసినాము అని చెప్పడంమాత్రం న్యాయమైనది కాదని నేను మనవిచేస్తున్నాను కాకాని వెంకటరత్నంగారు చాల నిర్మాణాత్మకంగా ఆలోచనచేస్తూ ఉంటారు ఎన్నోరోడ్లు వేయించుకుందామనే ఆ spiritను మాత్రం హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు Sugar cane cess లో 40% మాకుయిస్తే ఎలా ? ఒక్కొక్కటి 25 లక్షలలో ఈ సగమైనా యివ్వకూడదా ? అని అడిగారు, ఇదే argument అసెంబ్లి సభ్యుడుగా ఉండి నేను చేశాను. కాని Finance, Revenue departments అన్ని adjustment చేసేటప్పుడు దేనికి ఎంత యివ్వాలి ? Sugar cane cess ఒకటి మాత్రం principleగా correct కాదు Sugar cane cess sugar cane కొరకే ఖర్చుపెట్టాలనేది మాత్రం సాధ్యంకాదు Excise వల్ల వచ్చిన ఆదాయమంతా Excise కొరకే ఖర్చుపెట్టమంటే చక్కగా air conditioned rooms కట్టించి కొన్ని కొత్తకుండలు తెచ్చి కల్లుదుకాణాలకు ఖర్చుపెట్టమని ఒత్తిడి, ఆందోళనవస్తే కష్టం అయితే నేను యిది అపహాస్యంగా చెపుతున్నానని వారు బాధపడకూడదు 40% కన్న యింకా ఎక్కువ యిప్పిస్తే బాగా ఉంటుంది దానికి నేను ప్రయత్నం చేస్తున్నాను వారు చెప్పినమాటలు డిపార్టుమెంటు చేతులు బలపరచడానికి ఉపయోగపడతాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను

బాపనయ్యగారు మాట్లాడారు అధ్యక్షా, వారు ఎంత తీవ్రంగా మాట్లాడినా, వారు చాలా అనుభవంతో, యధార్థం చెబుతారనే నమ్మకం నాకు ఎప్పటి నుండో వున్నది వారు కొంత కోపంగా చెప్పారు డైరెక్టర్ ఆఫ్ వుమెన్ వెల్ ఫేర్ గూర్చి చెప్పారు ఎన్నో వివరాలు వారు తెలుసుకున్నందుకు నాకు సంతోషంగా వున్నది చివరికి, బొలారంలో మిలిటరీ ఆఫీసర్ యింట్లో పెట్టారని మాకు తెలియనివిషయం కూడా చెప్పారు ఇన్ని విషయాలు తెలుసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను వారి information కొరకు చెబుతాను సూటబుల్ అకామొడేషన్ కొరకు వారు ప్రయత్నిస్తున్నారు ఉమెన్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు గురించి ఎట్లాచేయాలనే దానిని గురించి కొంతకోపంగా చెప్పారు డైరెక్టర్ ఆఫ్ వుమెన్ వెల్ ఫేర్ . వారు అనుకున్నంత కఠినహృదయం వున్నవారు కాదు. సహజంగా స్త్రీలకువుండే మెత్తని హృదయం ఆమెగారికి వున్నది సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటువారు చెప్పారు దీనిపై నేను హామీ యిస్తున్నాను రామారావుగారు, ఎంతమంది హరిజనులు. పంచాయితీ ప్రెసిడెంట్లు

అయినారని వారు అడిగారు వారెప్పుడు మాట్లాడినా ఎన్నోలెక్కలు యిస్తూ వుంటారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఉమెన్ వెల్ ఫేర్ మీకెందుకు వచ్చింది?

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి Adjust చేసుకోనడానికి కలుపుకున్నాం లెండి,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య జవాబుదారీవుండే మినిస్టరికి subject లేదు, subject వున్న మంత్రికి జవాబులేదు

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి నేను జవాబుచెప్పడం లేదని చెప్పడం సరియైనది కాదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వారు pass on చేస్తున్నారు

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి నేను pass on చేయడంలేదు డిమాండు వచ్చినప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు చర్చలలో పాల్గొనడానికి అవకాశం వుంటుందని చెబుతున్నాను రామారావుగారు యీసారిమాత్రం ఫిగర్సు యేమీ యివ్వలేదు వారు చెప్పు విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు చైర్మన్నుకు రిజల్యూషన్ పెట్టడం-అదిసాధ్యం అవుతుందా! ఆవిషయం నాకు తెలియదు అది నిజంగా సాధ్యమైతే నేను సంతోషిస్తాను షెడ్యూల్డుట్రైబ్సుకు సంబంధించి పోయినసారి వెంకటేశ్వర్లు ఒక సమస్యను లేవదీస్తే, ఆక్టులో అమెండుమెంటు లేకుండానే కాన్‌స్టిట్యూషన్ లోని ప్రొవిజన్సుద్వారా అవసరమైతే గవర్నరుగారు కలగజేసుకోవచ్చునని నేను యిదివరకు మనవిజేశాను The weakest links of the chair should always be protected in the interest of the chair itself అనే విశ్వాసం నాకు ఉన్నది వారి సేల్సు రిజర్వేషన్.విషయమున్నది, నేను మనవి జేశాను హరిజన, గిరిజనులకు సంబంధించి, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తుల స్వరూపం ఎట్లా వుండాలనే విషయమై అసెంబ్లీ adjourn కాకముందే గౌరవ సభ్యులతో అవకాశాన్ని తీసుకుని, మాట్లాడతానని మనవిజేస్తున్నాను గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లుగారు, పాపం వారు అమాయకులో, నేను అమాయకుడనో తెలియదు వారు, 50 మంది హరిజనులువుంటే, ఒక సీటు యిస్తే సరిపోతుందని ఒప్పుకున్నారు, నేనూ ఒప్పుకున్నాను ఆక్టులో పెడితే గందరగోళంగా వున్నది

అని అంటున్నారు ఏమైనప్పటికి హరిజనులు, గిరిజనులు అయినా, వంద కాక పోయినా, 50 అయినా— అది నేనిప్పుడు చెప్పలేనుగాని, యిప్పుడప్పుడే late అయిపోయింది ఎప్పుడైనా అవకాశం వున్నప్పుడు నావరకు నేను సంపూర్ణంగా అంగీకరించడానికి సిద్ధంగా వున్నానని నేను మనవిచేస్తున్నాను చివరగా, ప్లాను రెవ్యూగురించి చెప్పారు అది చాలా అవసరం అందులోని విషయాలు మినహా యించడం అంత easy అయిన విషయంకాదు ఆవిషయంలో ప్రభుత్వంయొక్క నిర్లక్ష్యంగాని, ఉపేక్షగాని ఏమీలేవని మనవిచేస్తున్నాను డీసెంట్రలైజేషన్ గూర్చి మాట్లాడుతూ— ఇది సెంట్రలైజేషన్ ఆఫ్ ది కాంగ్రెస్ పార్టీ అన్నారు ప్రసాద్‌గారు ఈనాడు ప్రజానీకం అంతా కాంగ్రెసుకు బలం యిస్తున్నారు నిజానికి యిదంతా ప్రజలకే పోతున్నది ప్రజల రిప్రజెంటేషన్‌గా జిల్లా పరిషత్తు లలో కాంగ్రెసువారు వున్నారు అసెంబ్లీలోవున్న strength అక్కడ reflect అవుతుందని అనడం, ప్రసాద్‌గారు అర్థంచేసుకోకుండా అన్నారని మాత్రం చెప్ప డానికి వీల్లేదు అయితే, పంచాయితీ సమితి ఎన్నికల, జనరల్ ఎన్నికల వాతా వరణాలు పూర్తిగా వేరుగా వుంటాయి Local circumstances అక్కడ reflect అవుతాయి అందువలన, వారావిధంగా అనడం సరికాదని మనవి చేస్తున్నారు

'Revive one of the tiers' అన్నారు అది thought provoking idea మద్రాసులో వారు యిప్పటివరకు జిల్లా పరిషత్తు tier adopt చేసుకో లేదు, అయితే, యిదిపనికిరాదని మాత్రం నేను త్రోసిపుచ్చడం లేదు ఈ విష యమై మేము చాలా ఆలోచించాము These tiers వుండాలి District Development Council మద్రాసులో అడ్వయిజరీ బాడీగా పెట్టుకున్నారు, అది అంత మంచిదికాదని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటున్నదని నేను మనవిచేస్తు న్నాను అయితే, అదొక constructive idea పరిపాలనలో ఎకానమీ చేయ మని, సెంప్లిఫై చేయమని ఇదెప్పటికయినా సాధ్యమవుతుందా, అనేదిచూడాలి అది ఒక constructive idea గా మాత్రం నేను భావిస్తున్నానని మరొకసారి మనవిచేస్తున్నాను ప్రసాద్‌గారి స్పీచ్ నేను ఎప్పుడువిన్నా నాకు మరింతగా వినాలని అనిపిస్తూఉంటుంది అధ్యక్షా, వారు ఫిగర్స్‌తో, లాజికల్‌గా చెబుతూ వుంటారు వారు వకీలు, చక్కటి నైపుణ్యంతో వాదిస్తారు ఖమ్మం ప్రైమరీ హెల్తు సెంటర్ గూర్చి చెప్పారు వారొక్కరే గాక, కొంతమంది మిత్రులను కూడా తీసుకొచ్చి చెప్పారు దీనినిగురించి నేను commit కావడం లేదు ఆ ఆ విషయాన్ని నేను clear చేయదలచుకున్నాను వెరిఫికేషన్ కొరకు కలెక్టరు

గారికి పంపించాము అదిరాంగానే చూస్తాము కనుక, ఆ విషయమై యీ House లో నేనేమీ commit కాలేదని చెబుతున్నాను ఆ తరువాత, నేను commit అయినానని అంటే హౌస్ ప్రొటెక్షన్ యివ్వాలని మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాకు చాలా ధైర్యం—మీరెప్పుడూ commit కారని

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి చాలా సంతోషం ఆ విషయం ప్రసాద్ గారికి తెలియదు

విఠల్ రెడ్డిగారు రాత్రింబగళ్ళు అదేపనిగా పంచాయితీసమితి కార్యక్రమాల పిచ్చితో పనిచేసే పంచాయితీసమితి అధ్యక్షుడు అయితే అక్కడక్కడ ఆలోచనలో కొన్ని పొరపాట్లు జరుగుతాయి Releases పూర్తిగా జరగడం లేదని, డిపార్టుమెంటు అన్యాయం చేస్తున్నదని, వారి కడుపులో ఎంతో బాధవున్నది అయితే facts వారు చూడలేదు Last year కూడా ఈ సమస్య వచ్చింది అయితే యిప్పుడా వివరాలలోనికి నేను పోవడంలేదు కొన్ని facts మాత్రం మీముందు పెట్టడం అవసరంగా భావిస్తున్నాను

అధ్యక్షా, ఈ releases పంచాయితీ సమితులకు ఎట్లా దొరుకుతున్నదో, వెంటనే నాచేతికి దొరికిన కొన్ని figures, తెలియజేస్తాను 1961-62 లో మొత్తం అన్ని సెక్టార్స్ లో యిచ్చిన డిస్ట్రిబ్యూషన్స్ దృష్టిలో వుంచుకున్నప్పుడు అగ్రికల్చర్ కు- 9%, అనిమల్ హజ్బెండరీకి 14%, ఫారెస్టు- 11%, ఫిషరీస్ 10%, కోఆపరేషన్ 10%, కమ్యూనిటీ డెవలప్ మెంటు 17% ఈ విధంగా next yeas కూడా చేశాము 9% అగ్రికల్చర్, 11% అనిమల్ హజ్బెండరీ, ఫారెస్టు 75%,- మిగతా demands వచ్చినప్పుడు యీ అంకెలు నాకు వ్యతిరేకంగా quite చేయబడతాయనే risk తీసుకునే యీ విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను— ఫిషరీస్ 17%, కోఆపరేషన్ 9%, కమ్యూనిటీ డెవలప్ మెంటు 22% ఈవిధంగా ఉన్నాయి ఈవిధంగా అన్నింటికి సంబంధించి ప్రియారిటీ ప్రకారం ఉంటుందని మనవిజేస్తున్నాను

మొత్తం ప్రభుత్వానికి కార్యక్రమాలమీద ప్రయారిటీ యివ్వాలనే కన్విక్షను వుంది దాని ద్వారా ఇది జరుగుతోంది డబ్బు తక్కువ యిస్తున్నమాట యదార్థం కాదు, 12 లక్షలు వచ్చాయి, 5 సంవత్సరాలలో డివైడ్ కావా

లన్నారు సెంట్రలు కమ్యూనిటీ ప్రాజెక్ట్సు మినిస్ట్రీవారు ఒక ఫార్ములా తయారు చేశారు మొదటి సంవత్సరంలో 1 2 lakhs as against 12 lakhs to be divided by five ఒకలక్షా 20 వేలన్నారు రెండవ సంవత్సరం ఒక లక్షా 68 వేలన్నారు మూడవ సంవత్సరంలో 2 లక్షల 16 వేలన్నారు నాలుగవ సంవత్సరం 2 లక్షల 64 వేలన్నారు లాస్ట్ ఇయర్ - 5వ సంవత్సరం 4 లక్షల 32 వేలన్నారు ఈవిధంగా డబ్బు టాపరింగ్ చేసి యివ్వాలి 5 సంవత్సరముల ప్లాను 305 కోట్లు ఉంటే మొదటి సంవత్సరం 61 కోట్లు, రెండవ సంవత్సరం 61 కోట్లు అని యివ్వం మొదటి సంవత్సరం 44, 45 యిచ్చాము, రెండవ సంవత్సరం 55, మూడవ సంవత్సరం 55, 60 యిచ్చాం తరువాత 70, 74 కోట్లు కూడ యివ్వవలసి వుంటుంది కాబట్టి టాపరింగ్ అనే ప్రిన్సిపుల్ చాలఅవసరం డబ్బు యిచ్చారు నిజమే కాని సమయానికి రిలీజు కాలేదనే కోపంవుంటే నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను నేను ఎక్కువకాలము తీసుకో దలచుకోలేదు, ఒకవద్దు వివరాలు మాత్రం చెబుతాను Releases made for the community development programme in 1962-63

ఆ సంవత్సరం టోటల్ రిలీజు చేసినది 5 కోట్ల 9 లక్షలు అందులో ఎప్రిల్ 1962 లో within the first week of passing the Budget 28 పర్సంటు యిచ్చాము అంటే ఒక కోటి 42 లక్షల 80 వేల రూపాయలిచ్చాము మే నెలలో పదిలక్షల 29 వేలు యిచ్చాము జూనులో 2 లక్షల 89 వేలు యిచ్చాము జులై లో 3 లక్షలు అంటే మొదటి మూడు నెలలలోను 31 పర్సంటు యిచ్చాము ఆగస్టులో ఒక కోటి 71 లక్షలు యిచ్చాము ఇది టోటలు కమిట్ మెంటులో 35 పర్సంటు అవుతుంది సెప్టెంబరు 62 లో 55 లక్షలు యిచ్చాము, అంటే 11 పర్సంటు అక్టోబరులో 34 లక్షలు అంటే 7 పర్సంటు ఫిబ్రవరి 63లో— ఆఖరుకుయిచ్చి, యిబ్బంది కలిగిస్తున్నారుఅనేది— 8 పర్సంటుమాత్రమే, అది 36 లక్షలు అవుతుంది Releases well-placed, fairly reasonable time వున్నాయనే సంగతి మనవి చేస్తున్నాను

తెలంగాణా ఆక్టులో ఒక పొరబాటో, గ్రహపాటో వుండి 15 పర్సంట్ ఆఫ్ రిలీజెస్ అని వుంది 15 పర్సంటు ఆఫ్ ది లాండ్ రెవిన్యూ యిస్తున్నారని విషయాలు బాగా చదివే ప్రసాదుగారు కూడ అన్నారు తెలంగాణాలో 15 పర్సంటు కూడ యివ్వడం లేదు, అన్యాయం చేస్తున్నారు అన్నారు నేను ఆ అంకెలుకూడ మనవి చేస్తాను 1961-62 లో లాండ్ రెవిన్యూ ఎంతవుందంటే

పదికోట్ల పదకొండు లక్షలు ఈ అంకెలలో కొద్ది తేడాలుంటే వావిలాల గోపాల కృష్ణయ్యగారు తగాదా పడకూడకూడదని మనవిచేస్తున్నాను తొందరలో నాకు దొరికిన అంకెలు యివి విషయం అర్థంచేసుకోవడానికి, బాక్ గ్రౌండ్ ఇవ్వడానికి ప్రయత్నంచేస్తున్నాను గాని లాండ్ రెవిన్యూ తగాదాలలోకి యిప్పుడు పోవడం లేదు 61-62లో 10 112 కోట్లు దానికి 25 నయాపైల యీక్వలైజేషను గ్రాంటుతో 1 35 యిచ్చాము మొత్తం పంచాయితీ సంస్థలకు యిచ్చినది 18 3 కోట్లు అది 180 పర్సంటు అవుతుంది అదేవిధంగా 62-63లో 16 49 - 25 3 కోట్లు యిచ్చాము - 153 పర్సంటు 63-64లో అది 190 అవుతుంది 64-65లో what we are providing in this budget which I am sure you will approve will be 240 per cent of the things

సభ్యులు చెప్పినా చెప్పకపోయినా ప్రభుత్వానికి వీటిమీద కన్విక్షనువుంది, విశ్వాసం వుంది, పంచాయితీలకు, పంచాయితి సమితులకు యిస్తున్నది పంచాయితీలు కలెక్షను చేయడంలేదని చెప్పారు లాభం లేకుండావుందని చెప్పారు లాన్డ్ యియర్ కలెక్షను - 62-63వి - 63-64 ఫిగర్సు లేవు 2 కోట్ల 79 లక్షల రూపాయల డిమాండువుంటే- హౌస్‌టాక్స్, ప్రోపర్టీటాక్సు కలిపి 1 70 కోట్లు కలెక్టు అయింది

This would constitute a very considerable figure which will be about 60 to 70 per cent of the total

ఇప్పుడు అనేకచోట్ల పంచాయితీ సమితి అధ్యక్షులు నూటికి నూరు క్లియర్ అయిపోయాయని మాటర్ ఆఫ్ ప్రైడ్‌గా తీసుకుంటున్నారు ఇది హెల్దీసైన్ వారికి కన్విక్షనువుంది వారు రెస్పాన్సిబిలిటీ తీసుకోడానికి తయారుగావున్నారు ఆక్టు పాస్‌అయింది కాబట్టి, ఎలక్షనుల తరువాత ఎక్జిక్యూటివ్ అసిస్టెన్స్ మేము యింకా యివ్వగలిగితే పరిస్థితులు యింకా మెరుగుపడతాయని నాకు సంపూర్ణ విశ్వాసం వుంది టీచర్ల ట్రాన్స్‌ఫరులగురించి చెప్పాను రెవ్యూకమిటీలు పెట్టాలనుకున్నాను, పెట్టాము రిపోర్టులు వస్తాయి నల్లగొండ జిల్లాలోవుండే పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని అక్కడ టీచర్సుసంఘం చేస్తున్నపనికి వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను తెలంగాణాలో టీచర్సు అంతా - ప్రైమరీ టీచర్సు తప్ప- ఒకే సంఘంగావున్నారు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాల లోని టీచర్సు ఒకేసంఘంగా వుండాలని, అక్కడ పనిచేసే ఆర్గనైజర్సుకు - ఆఫీసు బేరర్సుకు ఫుల్‌టైము జీతాలు యిచ్చిపెట్టితే బాగుంటుందనే ఆలోచన

నాకున్నది రకరకాలైన సంస్థలువుంటే కష్టంగా ఉంటుంది నల్లగొండ జిల్లాలో కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్మను, డి ఇ ఒ వున్నారు ఆ కమిటీలో ఆ జిల్లా టీచర్స్ అసోసియేషను ప్రసిడెంటును ఉంచడానికి ఎక్స్‌పెరిమెంటుగా ఏర్పాటు చేశాము ట్రాన్స్‌ఫరులు ఎక్కడ జరుగుతున్నాయో క్వార్టర్లీ రెవ్యూ చేసే టప్పుడు వారు టీచర్సు రిప్రజెంటేటివ్‌గా వుంచడానికి ఏర్పాటు చేశాము ఇది హౌసువారు ఆమోదిస్తారని అనుకుంటున్నాను ఇకముందు అంతమంది టీచర్సు ఒకేసంఘం పెట్టుకుంటే, డిస్ట్రిక్టు టీచర్సు ప్రశిడెంటుకు ఫుల్‌టైమ్ జీతం యిచ్చి ప్రశిడెంటుగా వున్నంతసేపు అరగనైజేషను వ్యవహారాలుచూస్తూ స్టాండర్డ్సు పెంచ డానికి- టీచర్సు సంస్థలు నిర్మాణాత్మకంగా చేయాలని ఆలోచిస్తున్నారు స్టాండర్డ్సు ఎట్లా పెంచాలి కరికులం ఏమిటి, సిలబస్ ఏమి వుండాలనేవి ఆలోచి స్తున్నారు ఎడ్యుకేషనల్ ప్రోబ్లెమ్సుమీద ఆలోచిస్తున్నందుకు దోహదం యివ్వా లనే ఆలోచన వున్నది బాగారెడ్డిగారు హెడ్‌మాస్టర్, కొండాపూర్ గురించి ఆర్ డి ఒ లెటరు వ్రాసినా డి ఇ ఒ చేయలేదన్నారు డి ఇ ఒ ఆవిధంగా చేస్తే చాల నిర్లక్ష్యం చేశాడని, పొరపాటు చేశాడని ఈ వేదికపైనుంచి చెప్ప డానికికూడ నేను సిద్ధంగా వున్నాను చర్చించుకొని పరిష్కారం చేయడానికి పూనుకోవాలి కాని, ఇది బాధ్యతతోకూడినపని కాదని చెప్పవలసివచ్చినందుకు విచారపడుతున్నాను దీనివల్ల స్కూల్సును ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు అప్ప జెప్పడమో, డి ఇ ఒ ను నేరుగా జిల్లా పరిషత్తుక్రింద వారి అధీనం చేయడమో కష్టం ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను శివయ్యగారు ఇంటర్ పంచాయతీ సమితి ట్రాన్సఫరులగురించి, అవి మంచివికావన్నారు ఇదివరకుకూడ నేను చెప్పాను అది మంచిదికాదని, జాగ్రతగా ఎట్లాచేయాలో డిపార్టుమెంటువారు పరిశీలన చేస్తున్నారని మనవిచేస్తున్నాను జగన్నాథంగారు మంత్రీరిపోర్ట్సు ఎందుకు అని కోపంగా అన్నారు పంచాయితీ సమితులనుంచి డిఫెన్సుకొరకు రిపోర్టులు అడుగుతున్నాము కాని మరొకటి కాదు ఎలిమెంటరీ, సెకండరి ఎడ్యుకేషను పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు యివ్వడంవల్ల - రెవ్యూ చేసుకుంటే మంచిగా జరిగిందనిపిస్తోంది టీచర్సు ఉత్సాహంగా ఉన్నారు, బాపనయ్యగారికి ఎవరైనా పొరపాటుగా చెప్పారో, లేక వారు రాంగ్‌గా ఇంటర్‌ప్రెట్ చేసు కున్నారో గాని - ఇబ్రహీంపట్నం తాలూకాలో ఎలిమినేరులో ఒక టీచరును చేయిచేసుకొని, దెబ్బలుకొట్టారు అని చెప్పారు అది పంచాయితీ సమితులకు అధి కారాలు యివ్వడంవల్ల కాదు దారిలో పోతూ త్రాగుబోతుగా వుండి, పిచ్చిగా వ్యవహారంచేసి, బాధ్యతలేకుండా వుండే మనిషితప్ప పంచాయితీసమితి అధికారా

లుండడంవల్ల కాదు దయచేసి వారు యీ రెండింటినీ కలపకూడదని మనవి చేస్తున్నాను పంచాయతి అధ్యక్షులు- ఒక రెవిన్యూ విలేజి అఫిషియల్ చేశారని రిపోర్టు వచ్చింది కలెక్టరు విచారణ చేస్తున్నాడు దారిలో పోతుంటే త్రాగుబోతు కొట్టినట్లు జరిగింది కమలాదేవిగారు వుమన్ వెల్ ఫేర్ కార్యకర్తలగురించి చెప్పినప్పుడు మహిళా కార్యక్రమం ఎఫిషియంటుగా, యూస్ ఫుల్ గా - నేను వారికి యింకొక మాట సజెస్ట్ చేస్తున్నాను కంటిన్యూడ్ ప్రోగ్రాం మాత్రం లేకుండా వుందని వారితో ఏకీభవిస్తున్నాను ఏమిచేయాలో as a Panchayat-raj Minister గా నేను ఒక సొల్యూషన్ కనుక్కోలేక పోతున్నాను టు దట్ ఎక్స్టెంట్ ఐ ప్లీడ్ గిల్టీ అని చెప్పడానికి సిద్ధంగా వున్నాను ఎక్కడైనా అల్లిన బుట్టలు తీసుకువచ్చి చూపిస్తారనే నిస్సబ్దత కూడ కనిపిస్తోంది ప్రతి పంచాయతీ సమితిలో మహిళామండలికి ఒక బిల్డింగు ఎందుకు కట్టించకూడదనేది వుంది, ప్రొవిజను కావాలంటే శాంక్షను చేయబోయే డబ్బునుంచి ఏర్పాటుచేయడానికి వీలువుంది అదికూడ లాభం లేదంటారేమో - అసెంబ్లీ సమావేశం పూర్తికాక పూర్వం గౌరవ మహిళాసభ్యులు స్పెసిఫిక్ గా యిట్లాయిట్లా చేయండి అని చెబితే – డైరక్టర్ ఆఫ్ వుమన్ వెల్ ఫేర్, డిపార్టుమెంటు ఆఫీసర్ను అంతా కూర్చుని మాట్లాడుకుంటే బాగుంటుంతని మనవిచేస్తున్నాను ముఖ్యసేవికలను ఎందుకు ప్రమోట్ చేస్తున్నారు అన్నారు కమలాదేవిగారికి కూడ ఆడవారిపైన యింత పక్షపాతం వుంటుందని నేననుకోలేదు వారికి వున్నందుకు నాకు సంతోషం ప్రభుత్వం పాలసీ అంగీకరించింది, ఇప్పటికి ప్రమోట్ ఇద్దరిని ప్రమోట్ చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషను సెలక్షను యిచ్చారు ముఖ్యసేవికలు లేడీస్ కాబట్టి యివ్వకూడదనేది లేకుండా ప్రమోషనుకు అవకాశాలు కల్పించబడినాయి ఇద్దరూ వెయిటింగ్ లిస్టులో వున్నారు అవకాశం రాగానే యిస్తారు

ప్రైమరీ హెల్తుసెంటర్లు గురించి జనరల్ గా ఒక విషయం మనవిచేయవలసి ఉంది భవనాలు కట్టుకోకుండా ఉండే పరిస్థితిని ఆపాలి, పబ్లిక్ ఇచ్చిన డబ్బునైనా కనీసం ఖర్చుచేసుకోవాలి డాక్టరు కూర్చోడానికి examine చేయడానికి మందులు ఇవ్వడానికి కనీసం ఆ portion of the Primary Health Centre పైనా కట్టుకుంటే బాగుంటుంది అంతవరకు ఎస్టిమేట్సు 12వేల రూపాయలుంటాయని మా ఇంజనీర్లు చెప్పారు కాబట్టిజనరల్ గా సర్క్యులర్ గా ఇవ్వబడింది పబ్లిక్ ఇచ్చిన డబ్బునైనా తప్పకుండా ఖర్చుచేసి వెంబడే ఆ portion of the building నైనా కట్టించాలని సర్క్యులర్లు ఇవ్వబడ్డాయని మనవిచేస్తున్నాను మైనర్ ఇరిగేషన్ గురించి జనరల్ గా చెప్పారు , ఒక

మాట గౌరవ సభ్యులకు కోపంగాకూడా ఉంది Initial grant 51/- కోట్లు ఇచ్చి కావాలంటే సప్లిమెంటరీగా ఇస్తామంటే మీరు imagination లేదా, ఆలోచన లేదా అన్నారు Imagination ఉండే ఆ మాట చెప్పాను కావలిసిన డబ్బు దొరుకుతుందనే ధైర్యం ఉంది. మైనర్ ఇరిగేషన్ ప్రోగ్రామును సెంట్రల్ గవర్నమెంటు, ప్లానింగ్ కమీషనర్, స్టేట్ గవర్నమెంటు recognise చేస్తున్నాము కాబట్టి ఈ డబ్బు బడ్జెటులో పెట్టాము ఎక్కువ ఒక్కసారే పెట్టాలంటే సాధ్యం కాదు ఎక్కడైనా మిగిల్చి ఇస్తాము. లేదా కేంద్రంనుంచి అయినా తెస్తామనే ఉద్దేశంతో ప్రత్యేకంగా నోట్ లో add చేశారు 18 కోట్లు బదులు 28 కోట్లు ఖర్చుచేస్తున్నాము అదనమైన డబ్బు ఇవ్వబడుతుంది జిల్లా పరిషత్తులలో అనుభవం ఉన్నవారు మైనర్ ఇరిగేషన్ గురించి complaint చేస్తూంటారు--అంతా పి డబ్ల్యు వారే చేయాలా, మేము సర్వేకూడా చేసుకో కూడదా ? అని చెబుతూంటారు దానిని పరిష్కారం చేయడానికి పి డబ్ల్యు డి మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగారు, వారి ఛీఫ్ ఇంజనీర్లు, పంచాయితీ రాజ్ సెక్రటరీ ఒక కాన్ఫరెన్స్‌లో కూర్చుని నిర్ణయించేశారు 25 ఎకరాలలోపు sources కు surveying, construction, estimates అన్నీ జిల్లాపరిషత్తుల staff వారే చేసుకోవడానికి వీలుంటుంది దానికి మించిన మైనర్ ఇరిగేషన్ కార్యక్రమమే పి డబ్ల్యు వారు చేస్తారు, అందులోకూడా పంచాయితీ సమితుల వారికి జిల్లాపరిషత్తుల వారికి మాతో సంబంధంలేకుండా మా ప్రయారిటీస్‌తో నిమిత్తంలేకుండా ఇష్టంవచ్చినట్లు చేస్తున్నారనే కోపం ఉంటే దానికి mutual గా agree అయ్యే జిల్లా పరిషత్తులలోని concerned standing committees లో పెట్టి వారి priorities దృష్టిలో పెట్టుకునే పి డబ్ల్యు వారు చేస్తారు ఎవరుచేస్తే మనకు ఏమి, మనకు పనికావాలి కదా అని నేనూ ఒప్పుకున్నాను జిల్లాపరిషత్తు అధ్యక్షులు అందరూ దీనిని అంగీకరించాలని commend చేస్తున్నాను పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సర్వీస్ reorganisation విషయం ఉంది ఒకే ఎస్ ఇ, ఒకే సి ఇ బిల్డింగ్స్, పబ్లిక్ హెల్తు, పంచాయితీరాజ్ చూడాలంటే కష్టంగా ఉంది దానిని ఈ మధ్య reorganise చేశాము ముగ్గురు ఎస్ ఇ లను పంచాయితీరాజ్ కార్యక్రమంలో పెట్టాము ఈనాడు అక్కడ 18 కోట్ల రూపాయలకు మించిన కార్యక్రమం జరుగుతోంది ముగ్గురు S Es మూడు రీజియన్సులోను ఉన్నారు C E కి బిల్డింగ్సు తప్పించి పబ్లిక్ హెల్తు, పంచాయితీరాజ్ మాత్రమే ఉంచాము అంతేకాకుండా adequate staff district and lower levels లో లేకపోతే కార్యక్రమం ఎట్లా సాగుతుందని

మేము conference లో అందుకు yardsticks evolve చేయడానికి C E ని కోరడమైనది. వారు yardsticks evolve చేయగానే వాటిని దృష్టిలో పెట్టుకుని తగినంత adequate staff పెట్టుకోవడానికి decentralized గా క్రింది లెవెల్సులో power ఇస్తే problems meet చేయడానికి ప్రయత్నం జరిగింది Protected water supply గురించి చెప్పబడినది Rural water supply గురించికూడా ఉన్నది అక్కడక్కడ పక్షపాతం జరుగుతోందని చెప్పారు అందుకు విచారిస్తున్నాను ఎక్కడైనా జరుగుతున్నాంటే దయచేసి గౌరవ సభ్యులు చెబితే బాగుంటుంది మేము ఆరు మాసాలలో ఆరు సర్క్యులర్లు పంపించాము ఏ ఏ ఊరులలో కావాలని మేము పంచాయితీ సమితులకు పదే పదే సర్క్యులర్లు ఇచ్చాము దానివల్ల 8 కోట్లు కార్యక్రమాలు చేయగలుగుతామన్నాము Social welfare department వారిని బ్రతిమలాడుకుని ఇది అంతా ఒకచోటపెట్టి 8 కోట్లు మీకు ఇస్తామని జిల్లాపరిషత్తులకు పంచాయితీ సమితులకు కార్యక్రమం ఇచ్చాము మాకు కేంద్రంనుంచి ఎల్ డి వర్క్సు డబ్బు మొదటి సంవత్సరం 40 లక్షలు ఇస్తే 23 లక్షలు మాత్రమే ఖర్చుచేసుకో గలిగాము తరువాత 40 లక్షలు ఇస్తే 40 లక్షలు ఖర్చుచేశాము ఈ సంవత్సరం 1963-64 లో 32 లక్షలు ఇస్తే మాకు 72 లక్షలు కావాలంటే కేంద్రప్రభుత్వం వారు 40 లక్షలు ఈ month లోనే release చేశారు అదికూడా ఖర్చు చేశాము అంతేకాకుండా వచ్చే సంవత్సరం 1964-65 లో 200 లక్షలు తీసుకున్నాము కేంద్రం ఇస్తామని అన్నారు అన్ని పద్దులుకలిపి 8 కోట్లు ఖర్చుచేసే అన్ని కార్యక్రమాలు చేసుకుందామనే అనుకుంటున్నాము 50% villages ఇందులో ఉన్నవి మిగతా 50% కూడా ప్రోగ్రామ్సులో cover చేయడానికి వీలున్నది గౌరవసభ్యులకు ఒకటే హామీ ఇవ్వదలచుకున్నాను ఏమైనా ఈ ఊరు ఫలానా పార్టీ కాబట్టి ఇవ్వకూడదని ఎక్కడైనా అంటే నాకు వ్రాస్తే ఆ గ్రామాలను include చేయించి అదనమైన మొత్తాలను ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాము అట్లా అనడం న్యాయంకాదని సరియైనదికాదని నేను అంగీకరిస్తున్నాను Protected water supply scheme గురించి ఇదివరలో అసెంబ్లీలో సమాధానాలు చెప్పినప్పుడు poor picture ఇవ్వవలసి వచ్చింది ఎన్నోచోట్ల డబ్బుకడితే మేము సర్వేకూడా చేయలేకపోయాము కొన్ని సంవత్సరాలుగా సర్వే ఆగిపోయింది సర్వేతో ముడిపెట్టితే పిచ్చికుదిరేవరకు పెళ్ళికాదు, పెళ్ళి అయేవరకు పిచ్చికుదురదు అనే అవస్థలో పడ్డాము ఏమైనా పెళ్ళి చేద్దాము అని ఈ సంవత్సరం 150 లక్షల రూపాయలు protected water

supply scheme కు శాంక్షన్ చేశాము ఈ సంవత్సరం 1964-65 లోనే పూర్తిచేయాలి ఈ పెళ్ళిచేస్తే పిచ్చి అదేకుదురుతుందని ఉద్దేశం Adequete staff ఇస్తే సర్వేకూడా అదే జరుగుతుందనే విశ్వాసంతో చెప్పాము Public contribution చాలా ఇబ్బందిగా ఉంటుందని సాధ్యంకాదని ప్రసాద్‌గారు అన్నారు. Public contribution తో చాలా గ్రామాలు ముందుకు వస్తున్నాయి, ముందుకు వస్తున్నప్పుడు మీరుకూడా బలపరచండి Public contribution లేకుండా ఉండే సంగతి ఆ stage వచ్చినప్పుడు తరువాత చూద్దాము ఇక blocks delimitation, panchayats constitution ఈ రెండు విషయాలు చాలా ముఖ్యమైనవి పదినిముషాలలో తొందరలోనే ముగిస్తాము పంచాయితీ సమితుల classification చరిత్ర చాలా పెద్దది ఒక high power committee వారు రిపోర్టు ఇచ్చారు దురదృష్టాన కొంత ఆసల్యమైనది, అందుకు విచారిస్తున్నాను అనేకమైన ఇబ్బందులు వచ్చాయి Practical ఇబ్బందులవల్ల సమయానికి రాలేదు నాలుగైదు రోజులవుతుంది రిపోర్టువచ్చి, నా హద్దువరకు నేనుకూడా రిపోర్టును సంపూర్ణంగా చదువుకోలేదు Informal consultative committee లో ఈ House లోని గౌరవ సభ్యులను చాలామంది ప్రతిపక్షనాయకులను కాంగ్రెసుపార్టీ నాయకులను సమావేశపరచి మూడవ తేదీన ఈ విషయంపై చర్యతీసుకోడానికి అవకాశం దొరికింది గౌరవసభ్యులకు రిపోర్టు పూర్తిగా ఇవ్వలేదు గోపాలకృష్ణయ్యగారికి మాత్రం చాటుగా ఒక సైక్లోస్టయిలు కాపీ అందించాము Open గా ఇవ్వడంలేదని వారితో చెప్పారు మొత్తం print చేయిస్తున్నాము రెండు మూడు రోజులలో ప్రింటుచేసినది గౌరవ సభ్యులకు టేబిల్‌పై పెట్టిస్తాము ఈలోగా చదువుకునేందుకు అడిగితే గోపాలకృష్ణయ్యగారికి ఇచ్చాము ఎవరయినా breach of privilege అని తీవ్రంగా అడుగుతారని భయంతో స్పష్టం చేసుకుంటున్నాను ? ఈ రిపోర్టు నేనుకూడా చదవలేదు చర్చలు జరుగుతున్నాయి ఒక సమస్యను తీసుకుంటే అనేకమైనవి ఉత్పన్నమవుతూంటాయి ఈ సమస్యలో చాలా సమస్యలు ఉత్పన్నమవుతాయి ఒకవేళ బ్లాక్సు తగ్గిస్తే ఏరియా ఏమిటి, population ఏమిటి, retrenchment ఏమవుతుంది, retrench అయినప్పుడు వారికి ఉద్యోగాలు ఇస్తారాలేదా—ఇవన్నీ ఎన్నో వస్తాయి ఒక లేబర్ లీడరు retrench అయితే దానిపైనే దృష్టిపడుతుంది అగ్రికల్చర్ ఆఫీసరు ఉండాలి, వెటర్నరీ ఆఫీసరు అక్కరలేదు అంటే ఎవరైనా పశువులమీద అభిమానం ఉంటే వారు వెటర్నరీ ఎట్లా తీసివేస్తారు అంటారు ఈ రకంగాచూస్తే చాలా చిక్కు-

లున్నాయి ఒకటే assurance ఇస్తున్నాను ప్రసాద్‌గారు చెప్పినట్లు అంగీకరించడానికి సిద్ధంగాలేను House ముందు పెట్టకుండా చేయడానికి వీలులేదనే మాట యథార్థమైనదికాదు ఆనాడు Houseలో వచ్చినపుడుకూడా చెప్పాను అన్ని పార్టీల లీడర్సుతో consult చేయడానికి informal consultative committee లో కొంత మందిని ఆహ్వానం చేశాము ఇంకా చర్చించుకోవా లంటే నాకు బాధకాదు, ఏదో hustle చేయాలనికాదు సమయం అధికంగా లేదని మాత్రం మనవిచేస్తున్నాను ఇటువంటి administrative problems తోని details ను House ముందుపెట్టి discuss చేయాలంటే సాధ్యంకాదు వారి అభిప్రాయంతో అంగీకరించలేనందుకు నేను విచారిస్తున్నాను నాలుగవ ప్రణాళిక సిద్ధంచేసేటప్పుడు backward, forward areasను classify చేయ డానికి norms fix చేయాలని, criteria fix చేయాలని సిద్ధాంతం ఒప్పుకున్నాము, ఆ రకంగానే మనం పోతున్నాము Delimitation చేసేటప్పుడు backward areas దెబ్బతినకూడదని గౌరవసభ్యులు చెప్పారు అది యథార్థం దానిని దృష్టిలో పెట్టుకుంటాము అడ్మినిస్ట్రేషన్ దెబ్బతినకూడదని చెప్పారు అది కూడా దృష్టిలో పెట్టుకుంటాము ఎకానమీ చేస్తామంటే తగ్గిస్తున్నారు కాని ఇందులో ఎకానమీలేదనడం న్యాయంకాదు గౌరవ సభ్యులు సుందరయ్యగారు informal consultative committee లో చర్చలు జరిగినపుడు---వారి అభిప్రాయం ఇక్కడ చెప్పడానికి ఇబ్బందిలేకపోతే--చెప్పారు ఇబ్బందులున్నా వదలిపెట్టండి అని, అదేపార్టీకిచెందిన ప్రసాద్‌గారు మరొక అభిప్రాయంచెప్పారు Delimitation వల్ల అక్కడ తమకు అధికారంవున్న బ్లాకులను merge చేయ డానికి తగ్గించడానికి జరిగే ఎత్తు ఏమో అని భయం ప్రకటించారు అదిసరియైనది కాదు కమ్యూనిస్టు బ్లాకులు ఎక్కడెక్కడ ఉన్నయో లిస్టుపెట్టుకుని ఎర్రగీతలు చుట్టూపెట్టి merge చేయాలంటే ఎర్రగీతలు ఎక్కడైనా merge అవుతాయా, అధ్యక్షా, మేము అట్లా చేయదలచుకోలేదు All other scientific criteria వీలయినంత తీసుకుని జాగ్రత్తగా చేయడానికే ప్రయత్నం చేస్తున్నాము తప్ప మరొకటికాదు ఎకానమీ ఎంత అవుతుంది అంటే 1 1/2 కోట్లు అవుతుందా అన్నారు ఇంతచేసినా ఎకానమీలేదు అన్నారు 67 లక్షల రూపాయలు recurring expenditure లో ఎకానమీ ఉంది అదనంగా కొంత staff పెట్టుకోవడానికి అవసరం కమిటీవారు సూచించారు అది ఒప్పుకోవలసిన అవసరం ఉంటుందని నేను అనుకోవడం లేదు అదికూడా ఒప్పుకున్నా 55 లక్షలైనా ఎకానమీ ఉంటుంది

ఇంకోటి, recurring expenditure మీద Jeeps అవన్నీ దగ్గర తగ్గటం వల్ల రెండుకోట్ల డెబ్బది లక్షల economy ఉంటుంది Economy పెట్టుకోవడం మంచిది అయితే economy తీసుకొనిపోయి general revenues లో పెట్టుకోమని యివన్నీ డెవలప్ మెంటు కార్యక్రమాలు, జిల్లాపరిషత్తు, పంచాయితీ సమితులు, ప్రైమరీహెల్తు సెంటర్సు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వినియోగించబడినదంటే ఎవరికీ అంతబాధగా ఉండదని ఆశిస్తున్నాను అయితే యిదివరకే మనవిచేశాను రిపోర్టు మాకు మొన్ననే అందినది Concerned మంత్రిగా ఉంటూ నేనే ఇంకా చదువుకోలేదు మంత్రివర్గం తుదినిర్ణయ అవకాశం యిప్పుడు దొరకలేదు తొందరలో దొరుకుతుందని ఆశిస్తున్నాను Direct, indirect elections గురించి చాలసార్లు మాట్లాడాను ఆలస్యం అవుతుంది కనుక దానిని పునశ్చరణచేయడం అనవసరం అనుకుంటాను ఏమయినా పంచాయితీ మెంబర్సుతో ఎన్నికలు జరగాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం ముందు తీవ్రంగా ఉంది అది delimitation తోపాటు నిర్ణయం జరుగుతుందని మనవిచేస్తున్నాను పంచాయితీల పునర్విభజన గురించి జరుగుతూ ఉన్నది యిదివరకు ప్రశ్నల సందర్భంలో చెప్పినట్లు ఏమిచేసినా యిప్పుడున్న పంచాయితీలను తగ్గించడానికి ప్రయత్నం జరగలేదు పెంచడానికి జరుగుతుంది ఎట్లా జరుగుతుంది అని రూల్సు తయారుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం ఇది చాలా విశాలమైన సమస్య కాబట్టి ఇబ్బందులు చిక్కులురావడానికి ఆస్కారం ఉందని తెలుసును ప్రయత్నం చేస్తున్నాం ఏప్రిలులో ఎన్నికలు జరపాలనుకున్నాం గౌరవ సభ్యులు యిక్కడ ఉంటారు కనుక మే నెలలో పెట్టుకోవాలనుకున్నాం బ్లాక్స్ delimitation చేయడంలో మిగతావి చేయడంలో ఆలస్యం అయితే, మేనెల చివరలోగాని అవసరమైతే జూను నెలలోగాని పెట్టుకుందాం పైనలు నిర్ణయం అతితొందరలో బ్లాక్సు delimitation కు సంబంధించినది, method of electionsకి సంబంధించిన నిర్ణయం మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నప్పుడు తొందరలో ప్రకటించడానికి అవకాశలుంటాయనేది మనవిచేస్తున్నాను పంచాయితీ ప్రెసిడెంటు ఎన్నికలు ఆరోజే జరుగుతున్న సంగతి ఒప్పుకున్నాను ఆరోజు జరగడంవల్ల చాలా మంచిది కరప్షనులేకుండా పోతుందని సర్వత్రా అన్నిపార్టీలు అంగీకరించారు. ఫీల్డులో పనిచేసే కార్యకర్తలకు స్థానం ఉండాలి ఫీల్డులో పనిచేయకుండా డబ్బు సంచులతో వ్యవహారాలు సాగించడానికి అవకాశంలేకుండా చేయడానికి తాపత్రయం మనకందరికీ ఉంది భేదాభిప్రాయం లేదు దానిగురించి symbols పెట్టి ఎలక్షను మెథడును చాలా సింప్లిఫై చేయడానికి ప్రయత్నం చేశాము జనరలు

ఎన్నికలలో వలె వోటింగు హడావుడి లారీలు ఎక్కడం అదంతా లేకుండా చూడాలని ఆరు symbols పెట్టించినాము కొన్ని సింబల్సు రెండు, కొన్ని నాలుగు ఉండేటటువంటి ballot papers ప్రింటు చేయాలని చూపినాము జనరలు ఎన్నికలలో వాడుకునే సింబల్సుకాకుండా గుర్రం కాంగ్రెసు, సైకిలు కాంగ్రెసు, లేకపోతే చెట్టు కమ్యూనిస్టుపార్టీ లేక మరొక పార్టీ అని జనరలు ఎన్నికలలో వాడుకునేటటువంటివి అక్కడ వాడుకుంటే చిక్కులు వస్తాయి రాజకీయ వాతావరణం మరికొంత confusion రాకుండా చూడాలనే ఆలోచనతో ఆ విధముగా వేరే సింబల్సు ఏర్పాటు చేశాము ఆ సింబల్సులో పేరు వ్రాయడం కష్టం అప్పుడే విత్ డ్రా చేస్తారు విత్ డ్రా చేసిన తరువాత పేర్లు పంపించాలంటే మన డిపార్టుమెంటు వారు అన్నారు చాలా అవసరం కూడా, నీసం రెండు వారాలైనా పడుతుంది లోకల్ గా ఉండే ప్రెస్సులు వాడుకుంటే ఓ రామయ్య రామమ్మ అని పడతాడేమోననే భయంకూడా ఉంది Local efficiency అన్ని జిల్లాలలోను బాగాలేదు చాలా ఆలోచనచేసి అందరితో సంప్రదించి అనుభవజ్ఞులతో, Law Department ఆఫీసర్లతో సంప్రదించిన తరువాత పేర్ల అవసరంలేకుండా, సింబల్సుతో, గుర్తులతో ఎన్నికలు జరుపుకుంటే బాగుంటుందనుకున్నాను మీకందరికి తెలుసును Final nomination అయిన తరువాత 20 రోజులు ఎన్నికలు జరగకుండా ఉంటే ఎంత tension గ్రామంలో ఉంటుందో ? జనరలు ఎన్నికలలో tension తో బాధపడ్డాం మామూలు గ్రామాలలో ఇంటిప్రక్కపోయి వారిని మోసుకొనిపోయి, వారిని తీసుకొనిపోయి, బెదిరించి, లాలించి, యివన్నీ చేస్తుంటే చిక్కులు వస్తాయనే భయంతో, nervous tension గ్రామాలలో ఎక్కువపెట్టడం న్యాయం కాదు జనరలు హెల్తు దెబ్బతింటుందని పేర్లు తీసివేశాము దానికి కూడా మీ ఆమోదముద్ర ఉంటుందనేవిశ్వాసం నాకు ఉంది సింప్లిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాం పంచాయత్ రాజ్ సర్వీసెస్ రూల్సు గురించి ప్రశ్నల సందర్భంలో మనవిచేశాను ప్రధాన విషయాలు చాలా చెప్పటం కుదరలేదని నాకుతెలుసును కొద్దిపాటి సమయంలో చెప్పాలంటే సాధ్యంకాదు వాగ్దానం చేసిన పది నిముషాలలో ముగిస్తాను జనరల్ ప్లాను రివ్యూ, economic conditions, agricultural productions రూపం ఎట్లా ఉంటుందో ఫిగర్సు tally కాలేదని యిక్కడ ఉండే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఫిగర్సు బడ్జెటు స్పీచిలో కేంద్ర మినిస్టరు యిచ్చిన ఫిగర్సులో కొంత తేడా ఉందని గౌరవనీయులైన వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పారు కాని అది నిజంగా అదికాదు వారు ఇచ్చింది

జనరలుగా స్టేటు అంతలో annual లెక్కలు అంతా తీసుకుని వివరాలతో యిచ్చినది Source of figures ఒకటే Method applied also అంతా ఒకటే Scientific method ప్రకారం చేస్తారు Statistics లో కొన్ని పర్యాయములు తగాదాలు ఉంటాయని ఒప్పుకుంటాను వీలయినంతవరకు సమన్వయంచేసి departmental figures లో తేడా లేకుండా చేయడానికి ప్రత్యేక కమిటీ నియమించి ఆలోచన చేస్తున్నాం అన్నిటిని చదువుకొనడానికి సమన్వయ పరచడానికి ప్రయత్నం చేస్తున్నాం ఈ డిమాండును గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను

శ్రీ ఎన్ ప్రసాదరావు పంచాయితీల విభజనగురించి ఇవ్వాళ ప్రొద్దున చెప్పాను కలెక్టరు ఫిబ్రవరి 29 తారీఖు ఫైనలుగా నిర్ణయించారని యిప్పటికి తెలుస్తోంది అందులో జరిగిన పొరపాట్లను సరిచేయడానికి కలెక్టరుకు రివ్యూచేసే అధికారంగాని యిచ్చి ప్రభుత్వం దానిని రివ్యూచేసే అధికారంతో మార్చి నెలాఖరువరకు పెట్టినట్లయితే ప్రజలు చెప్పుకొనడానికి అవకాశం ఉంటుంది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను

డా ఎం చెన్నారెడ్డి మార్చి నెలాఖరుకు అని స్పష్టంగా చెప్పలేను కాని యిదివరకు మనవిచేసినట్లు బ్లాకు డీలిమిటేషనుతో యిది యిమిడిఉంది కాబట్టి దానితో నిర్ణయం తీసుకొని యిప్పుడుఉండే dates సడలించి యిటువంటి యిబ్బందులు ఉంటే కలెక్టర్ల లెవెలులో గాని గవర్నమెంటు లెవెలులో గాని final touches యివ్వడానికి అవకాశం యిస్తాము Dates ఎంతవరకు యివ్వగలుగుతామో యిప్పుడే చెప్పాలంటే న్యాయంగా ఉండదు కొంత ఆలోచన చేసి తప్పకుండా accommodate చేయడానికి ప్రయత్నం చేస్తాం

శ్రీ పి రాజగోపాలనాయుడు Bifurcation కి ప్రభుత్వం instructions యిచ్చిందా ? ప్రతి బ్లాకులో ఒక్కొక్క పంచాయితీని 3, 4, 5 గా విభజన చేస్తున్నారు ఇంతకుముందు merge చేయాలనే proposal ఆపేశారు కనీసం రివిన్యూ విలేజి ప్రజలు కోరితేతప్ప ఉద్యోగస్థులు bifurcate చేయడానికి వీలులేకుండా చూస్తారా ?

శ్రీ విఠల్ రెడ్డి (నర్సాపూర్) అధ్యక్షా, మంత్రిగారు నా ప్రశ్నకు సమాధానం యివ్వలేదు, నరసాపురం సమితి అధ్యక్షుడుగారి విషయంలో ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ జి బాపనయ్య జనరలు బిస్కూ మంత్రిగారికి మనచేశాను పేద లకు డబ్బులో చాలతక్కువగా ముడుతోంది వారికికూడా ముట్టేరకంగా ప్లానును reorganization చేయడం ఏమైనా ఉంటుందా, ఇదేరకంగా బీదలకు ప్లానులో డబ్బులేని పరిస్థితి ఉంటుందా, మంత్రిగారు కలవు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేను అడిగినవాటిలో ప్రధానమైన విషయం ఉంది ప్లానింగులో avoidable waste చాలా జరుగుతోందని కేంద్రంలోకూడా వినవస్తోంది అటువంటి పరిస్థితులలో మన స్టేటులోకూడా ఎంతవరకు జరుగుతోందో వాటినిగురించి evaluation కమిటీని officials, non-officials తోనేమో ఇప్పుడు వేస్తున్న మాదిరిగా Departmental Evaluation Committee కాకుండా ఒకటి ఏదైనా వేసే ప్రయత్నంఉందా? దానివల్ల చాలా పాఠాలు నేర్చుకోనడానికి వీలుంటుంది నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఉపయోగకరంగా ఉంటుంగి ఆలోచిస్తారా అని అడిగాను దానికి జవాబు రాలేదు

శ్రీ ఎన్ ప్రసాదరావు భీముని పట్నంలో కంట్రాక్టరు U D C ని కొట్టిన విషయం సీరియస్‌గా ఉంది Prosecute చేయాలని collector కు application యిచ్చుకున్నదానిని refuse చేశాడు దాని విషయంలో N G O's Association ప్రభుత్వానికి వ్రాసినది దాని విషయంలో పొజి షన్ clarify చేస్తారా ?

శ్రీ జె మల్లారెడ్డి Blocks reduce అయితె primary health centres తక్కువవుతాయనే అనుమానం ఉంది నాకుమాత్రం లేదు దాని విషయం కలవిస్తారా ?

శ్రీ జీ సి వెంకన్న అధ్యక్షా మంచినీటి బావుల ఎస్టిమేటు 10 వేలు 15 వేలు 20 వేలు అంటే వెనుకబడిన ప్రాంతాలలో కంట్రిబ్యూషను యివ్వ డానికి వీలులేదు మా వెనుకబడిన ప్రాంతంలో త్రాగడానికి నీరులేదు కనుక ఎస్టిమేటు 5 వేలపైన ఉంటే కంట్రిబ్యూషను లేకుండా నీరు సప్లయి చేయడానికి ఆలోచిస్తారా ?

డా ఎం చెన్నారెడ్డి అధ్యక్షా, గౌరవనీయులైన విఠల్ రెడ్డిగారు నరసాపూర్ పంచాయితీ సమితి అధ్యక్షుని గురించి చెప్పినారు నిజంగా వారు లేవదీసినవి ఇతర గౌరవసభ్యులు లేవదీసినవి చెప్పడానికి సాధ్యంకాదు అన్ని వివరాలు తెప్పించుకోడానికి సమయం లేదు విచారణ జరుగుతూ ఉన్నది నాకు

అంతవరకే జ్ఞాపకం, కలెక్టరును రిపోర్టు అడిగినాం, రిపోర్టుకూడా వచ్చినట్టుంది అది కనుక్కుంటాం బాపనయ్యగారు చెప్పిన విషయం బీదలకు సహాయం దొరకడంలేదు, ఎంత కావాలో కార్యక్రమం జరుగలేదు, అట్లాగే హరిజనులకుకూడా అన్నారు ఇదివరకు మనవిచేశాను ఇది చాలా సమగ్రమైన సమస్య ఒకటి రెండు సర్క్యులర్సు యిచ్చి తేల్చే ప్రశ్న కాదు అటువంటి కార్యక్రమాలు చేసినాము General economic property, increased production, national income యివన్నీ చేస్తూ దానితో వీటిని maintain చేయడం అవసరం కాబట్టి వాటిని అన్నిటిని ఆలోచన చేసుకొనడం ఎట్లా సాధ్యం అవుతుందో దానిని రూపొందించడానికి ప్రయత్నం చేస్తున్నామని యిదివరకే మనవిచేశాను హరిజనులగురించి ప్రత్యేకముగా అసెంబ్లీ కాక పూర్వము మరొకసారి పంచాయితీ సమితులలో, జిల్లా పరిషత్తులలో వారి కార్యక్రమాలపట్ల వారి అభిప్రాయాలు తెలుసుకొంటాము అని ఇదివరకే మనవిచేశాను Bifurcation of Panchayats గురించి గౌరవనీయులైన రాజగోపాలనాయుడుగారు అడిగారు అన్ని రాజకీయ పార్టీల నాయకులను పిలిచి మాట్లాడడము జరిగింది దానికి వారు వచ్చివుంటారనుకొంటాను Rules ను 1, 2 రోజులలో table పైన పెట్టిస్తాము Bifurcation automatic గా చేయాలి లేకపోతే కావాలని చేశారని, చేయలేదని అనడం జరుగుతుంది జనాభా లెక్కలను చూసుకొని automatic గా bifurcate చేయాలని instructions ఇచ్చాము Bifurcate చేయకూడదని unanimousగా resolution pass చేయడమో, ఏమైన కారణాలచేత bifurcate చేస్తే ఇబ్బంది వుంది, చేయకూడదు అని కలెక్టరు సలహా ఇస్తేనో అప్పుడు ఆలోచన చేయడానికి వీలుంటుంది అనేమాట instructions లో ఇచ్చాము ఆ జి ఓ ని table పైన పెట్టడానికి ప్రయత్నము చేస్తాము ప్రసాదరావుగారు మరల అదేఅన్నారు ఎట్లా గడువు ఇస్తాము అనేది ఇదివరకే మనవిచేసాను కాబట్టి రాజగోపాలనాయుడుగారు చెప్పిన విషయము దానిలో cover అవుతుందని మనవిచేస్తున్నాను Backward areas లో ఎట్లా వీలు అవుతుంది అని వెంకన్నగారు అన్నారు Water supply గురించి వారి speech లోకూడ చెప్పారు అవస్థపడుతున్నారు నేనుకూడ చూశాను డిలే భాగములో పెట్టుకున్నారు Contribution అన్నిచోట్ల రాదనే విషయము Rural water supplyకి wells ని త్రవ్వేటప్పుడు contribution 1,000 రూపాయల కంటె ఎక్కువ కాకూడదు పూర్తిగా rocky soil అయితే constructionకి అయ్యే ఖర్చులంతా జిల్లాపరిషత్తే పెట్టుకొంటుంది అనేది స్పష్టముగాచెప్పాము Protected water supplyకి ఇదివరకు general గా ఇచ్చిన contributions వున్నది ఆ contributions ఉంటాయి యిప్పుడు తీసే పరిస్థితులు

రాకూడదు అని ఇదివరకే మనవిచేశాను Contributions కి సంబంధించి economic criteria ని దృష్టిలో పెట్టుకొన్నాము Backward areas లో 1/6th contributions ని వుంచాలని average areas లో 1/4 th contribution ని వుంచాలని Prosperous areas లో 1/3 contribution పెట్టాలని ఆలోచన ప్రభుత్వము చేస్తున్నది General గా పనికివస్తుంది వావిలాల గోపాలకృష్ణయ్యగారు ముఖ్య సమస్యను గురించి చెప్పారు Evaluation Committee report నుంచి quote చేశారు ఆ కమిటీ officials తో వేయబడినది చీఫ్ సెక్రటరీ, ప్లానింగు సెక్రటరీ, ఫైనాన్సు సెక్రటరీ కలిసి చేస్తున్నారు 12 రిపోర్టులు ఇచ్చారు ఒక రిపోర్టునుంచి గోపాలకృష్ణయ్యగారు చేశారు అది కాకుండా వారి ఉపన్యాసములో కూడా చెప్పారు, ముఖ్యమంత్రిగారు ఉపన్యాసము చేసినప్పుడు కూడా అన్నారని వారి ఉపన్యాసాన్ని quote చేస్తూ గోపాలకృష్ణయ్యగారు చెప్పారు Evaluation చేస్తాము కాని non-officials తో కలిసిచేస్తాముని అనలేదని ముఖ్యమంత్రిగారన్నారు Officials తో పనిచేస్తున్న Evaluation Committee వుంది దాని రిపోర్టులు గౌరవసభ్యులకు అందచేస్తున్నాము ఆ కమిటీలో non-officials ని పెట్టడమా అనే సమస్యలు నేను ఏమి అనుకొంటానంటే Planning Advisory Committee ఒకటి వుంది దానిలో different sub-committees ఉన్నవి దానిలో అన్ని రాజకీయ పార్టీలలోని ముఖ్యులు ఉన్నారు ఆ కమిటీలో అన్ని వివరాలు చర్చ చేయడానికి వీలుగా ఉంటుంది అక్కడ డిపార్టుమెంటల్ ఆఫీసర్సు వుంటారు అని అభిప్రాయము Evalution Committee కి చీఫ్ సెక్రటరీ అధ్యక్షులుగా ఉండి చెబుతూవుంటే మాకు చాల ఉపయోగపడుతోంది ఆ కమిటీ తయారు చేసిన report నుండే వావిలాల గోపాలకృష్ణయ్యగారు quote చేశారు అందువల్ల సంతృప్తిపడి ప్లానింగు అడ్వైజరీ కమిటీలోని సబ్ కమిటీలలో చర్చ చేసుకొంటే సరిపోతుందనుకొంటాను Primary health centres తగ్గిస్తారా అని మల్లారెడ్డిగారన్నారు తగ్గిస్తారనే question లేదు వీలయితే ఇంకాఎక్కువగా పెంచుతామని మనవిచేస్తున్నాను

Mr Speaker I shall now put the cut motions to vote of the House Cut motion No 2 standing in the name of Sri P. Rajagopala Naidu is before the House

The question is

"To reduce the allotment of Rs. 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose For not reducing the wasteful expenditure in community development works "

The cut motion was declared negatived

Sri P Rajagopala Naidu Sir, I demand a poll

The House divided

Ayes 32 Noes 82

The cut motion was negatived

Mr Speaker The question is

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose

పంచవర్ష ప్రణాళికలపై పెట్టబడుచున్న ఖర్చులో అధిం మొత్తాలు ప్రణాళికాభివృద్ధిపై గాక, స్వార్థపరుల జేబుల్లోకి పోవుచున్నదని ప్రభుత్వానికి తెలిసి కూడ, కఠిన చర్యలు తీసికోవటంలో ప్రభుత్వం విఫలమైనందుకు చర్చించుటకు గాను,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

రెండు పంచవర్ష ప్రణాళికలు ముగింపబడి మూడవ పంచవర్ష ప్రణాళికలో 3 సంవత్సరములు గడిచిపోయినప్పటికి అధికాహారోత్పత్తి పారిశ్రామిక ఉత్పత్తిని అభివృద్ధి గావించుటకు తీసుకోబడిన చర్యలు విఫలమైనందుకు ప్రభుత్వ దివాలకోరు విధానాలను చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

గ్రామ పంచాయితీ ఎన్నికలు, సమితి అధ్యక్షు, ఉపాధ్యక్షు ఎన్నికలు ఒకే రోజు జరుపుటకు ప్రభుత్వం తగు చర్యలు తీసికోనందుకుగాను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

ఆయా సమితి అధ్యక్షులు, ఆయా సమితి ప్రాంతమందలి గ్రామ పంచాయత్ కమిటీ సభ్యులచేతనైనా ఎన్నుకోబడే విధానాన్ని ప్రభుత్వం చేపట్టనందుకు విచారాన్ని తెలియజేయుటకు

The cut motions were negatived

Mr Speaker The question is

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

పంచాయితీ సమితి అధ్యక్షులు ఆయా సమితి ప్రాంతములోని ఓటర్లచేత ప్రత్యక్షంగ యెన్నుకోబడే విధానాన్ని ప్రభుత్వం చేపట్టినందుకు జరుగుచున్న అరాచకముగురించి చర్చించుటకుగాను.

The cut motion was declared negatived

Smt A Kamala Devi Sir, I demand a poll

The House divided

Ayes 32 Noes 86

The cut motion was negatived

Mr Speaker The question is

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development, Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

గ్రామ పంచాయితీ అధ్యక్షులు ప్రత్యక్షముగ ఎన్నుకోబడనందువల్ల కలుగుచున్న ఇబ్బందులను చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

భువనగిరి తాలూకాలోని తార్కపల్లి బ్లాకు యేర్పడి 15 మాసాలైనప్పటికి నేటివరకు 2, 3 మాసాలవరకైనా ఒక్క బి డి ఓ ను నియమించనందువల్ల కలుగుచున్న ఇబ్బందులను ప్రభుత్వదృష్టికి తెచ్చుటకుగాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

భువనగిరి తాలూకాలోని తార్కపల్లి బ్లాకుకు ఇంతవరకు జీపును సప్లై చేయనందువల్ల బ్లాకు పనులెలా కుంటుపడుచున్నవో ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు గాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా సమితులందు నిర్వహించబడుచున్న కంబళ్ళ, చేనేత, నవారానేత, కుట్లు ఆదితర కేంద్రాలపై గావింపబడుచున్న దుబార ఖర్చులు, అక్కడ ఉత్పత్తి గావింపబడుచున్న ఉత్పత్తి నామమాత్రమే అయినందువల్ల ప్రభుత్వం పెట్టుచున్న ఖర్చులు వృధా యెలా అవుచున్నదో ప్రభుత్వదృష్టికి తెచ్చుటకు గాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

ఆయా సమితుల ప్రాంతాలందు కోళ్ళ పెంపకము, బాతుల పెంపకముపై పెట్టబడుచున్న దుబార ఖర్చుల గురించి చర్చించుటకు గాను

To reduce the allotment of Rs. 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

తెలంగాణ నిధులనుండి యివ్వబడుచున్న డబ్బునుండి తెలంగాణ జిల్లాలందు జిల్లా పరిషత్‌ల యాజమాన్యాన నిర్మింపబడుచున్న రోడ్డుల నిర్మాణ మేలా అధ్వాన్నంగవుందో ప్రభుత్వదృష్టికి తెచ్చుటకుగాను, ఈ రోడ్డుల నిర్మాణం పి డబ్ల్యు డి శాఖచే నిర్మింపబడుట అవసరమని ప్రభుత్వదృష్టికి తెచ్చుటకుగాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

భువనగిరి తాలూకాలోని ఆలేరు సమితిలో ఆలేరు, రఘునాథపుర రోడ్డు వి ఆర్ ను నియమించినపుడు ఆలేరు సమితి అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచ్‌ల అభిప్రాయములను కాలదన్ని తన అనుయాయులైన వారిని వి ఆర్ గ నియమించి పనిచేయించుట, దానిపై జిల్లా పరిషత్ అధ్యక్షుల, జిల్లా కలెక్టర్ల దృష్టికి వ్రాతపూర్వకంగా తేబడినప్పటికి వారు యేలాంటి చర్య తీసికోనందువల్ల యేర్పడిన పరిస్థితిని చర్చించుటకుగాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

భువనగిరి తాలూకాలోని ఆలేరు సమితి అధ్యక్షులు సమితిలోని ఆయా గ్రామాలకు మంచినీళ్ళ బావులకు డబ్బు కేటాయించి ఆయా గ్రామాల సర్పంచుల అభిప్రాయము గైకొనక, సమితి అధ్యక్షులు తన అనుయాయులనే వి ఆర్‌గ నియమించుట జరిగింది నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షుల, నల్లగొండ జిల్లా కలెక్టర్ల దృష్టికి తెచ్చినా యేలాంటి చర్య తీసుకోబడనందున చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 6,42 98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

ఆలేరు సమితిలో ఆయా రైతులకు సబ్సిడి బావులకు డబ్బు కేటాయించినపుడు, ఆలేరు సమితి బి డి ఓ గారు ఆయా గ్రామాలకువెళ్ళి రైతులకు బావులు వున్నది లేనిది చూచి ఫలానివారికి ఇవ్వకూడదని నోటు వ్రాసినప్పటికి ఆలేరు సమితి అధ్యక్షులు తన అనుయాయులకు సబ్సిడిబావులకు డబ్బుఇచ్చుట, దానిపై

జిల్లా కలెక్టరుగారి దృష్టికి తేగ వారు యేలాంటి చర్య తీసుకొనేంగుకు, చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

ఆలేరు సమితి అధ్యక్షులు, దేశరక్షణకు సంబంధించిన ఫండ్స్ కొట్టివేసినాడని నల్లగొండ జిల్లా కలెక్టరుగారికి ఆలేరు సమితిలోని, ఆలేరు, కొలనుపాక, కాచారా పంచాయత్ కమిటీ అధ్యక్షులు, శ్రీమతి ఆరుట్ల కమలాదేవి, ఎం ఎల్ ఎ గారు వ్రాతపూర్వకంగ తెలిపినప్పటికి నేటివరకు ఆలేరు సమితి అధ్యక్షులపై యేలాంటి చర్య తీసుకోనందుకు వచ్చిన దుష్ఫలితాలపై చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

భువనగిరి తాలూకా, ఆలేరుసమితి అధ్యక్షులు, సమితిజీపును రెండుసార్లు, మోతుకూరు సమితి ప్రాంతమునకు, తార్కపల్లి నాన్ బ్లాకు ప్రాంతానికి తీసుకు వెళ్ళినట్లు, ఏరోజు జీపును ఎక్కడికి ప్రభుత్వ అనుమతి లేనిది తీసుకువెళ్ళినది శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి ఎం ఎల్ ఏ గారు నల్లగొండ జిల్లా కలెక్టరుగారికి వ్రాతపూర్వకంగా తెలిపినా నేటివరకు ఆలేరు సమితి అధ్యక్షులపై యేలాంటి చర్య గైకొననందుకు చర్చించుటకు గాను

The cut motions were negatived

Mr Speaker The question is

To reduce the allotment of Rs. 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose To urge on Government to sanction of protected water supply scheme to villages of Munganur, Kavali Taluk, Nellore district.

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose To urge on Government Chotabemavaram Yerra Tank repair, Atmakur taluk, Nellore District

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose To urge on the Government to provide drinking water well to the Harijans of Siddareddipalem, Chennur village, Kovvur taluk, Nellore District

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose For the failure of the Government to complete the drinking water well of the Harijans of Marripad village, Kovvur taluk, Nellore District

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose For the failure of the Government to complete Tada Sriharikota Road in Sulurpet taluk, Nellore District for the last several years

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose For the failure of the Government to complete Kovvur - Patur road in Kovvur taluk, Nellore District for the last several years

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service, and Local Development Works by Rs 100/-

Purpose For the failure of the Govt., to complete,

Allur-Gogulapalli road, Kovur taluk, Nellore Dist for the last several years

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service, and Local Development Works by Rs 100/-

Purpose for the failure of the Govt to cut down wasteful expenditure in the Panchayat Samithis

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose to impress upon the Govt, to allot adequate funds to carryout M I Works which yield quick results

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devpt Projects National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose: Expressing disagreement for the abnormal delay on the part of the Govt, to refund rupees 5000/- to Sri V Venkaiah who has donated for the opening of Middle School at Thirumerla village, Kovur Taluk Nellore Dist,, as the purpose for which the donation has been made has not been carried

To reduce the allotment of Rs 6,42 98,000 for Community Devpt, Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose To urge on Govt for the bifurcation of Jammipalem Panchayat, Kovur, Tq, Nellore Dist, for the purpose of convenience

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devpt Projects, National Extension Service and Local Devt Works by Rs 100/-

Purpose To urge on Govt, for the bifurcation of Nagayagunta Panchayat, Kovur Tq, Nellore Dist, for the purpose of convenience

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

Purpose To urge on the Govt, for the bifurcation of Turakapalem Panchayat, Darsi Taluk, Nellore Dist, for the purpose of convenience

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devpt Projects, National Extension Service and Local Devt Works by Rs 100/-

Purpose To urge the Government for the laying of the road from Nellore-Sangam road to Marripadu, Kovur Tq, Nellore Dist.,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devpt Projects, National Extension Service and Local Devpt Works by Rs 100/-

Purpose To urge the Govt, for the laying of the road from Buchireddipalem to Thurimerla, Kovur Tq, Nellore Dist,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extension Service and Local Devt Works by Rs 100/-

Purpose To urge the Govt, for the laying of the road to Pydisonpet, Kondurpalem n/o Revala, Kovur Tq, Nellore Dist,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extension Service and Local Devt., Works by Rs. 100/-

Purpose for failure of the Govt, to fix the pay scales of V L Ws (our State) on par with the Madras State

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extn. Service and Local Devt, Works by Rs 100/-

Purpose To urge on Govt, to sanction protected Water supply scheme to Kanigiri Town, Nellore district,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extn, Service and Local Devt, Works by Rs 100/-

Purpose To urge on Govt, to sanction protected Water Supply Scheme to village of Parlapalli, Kovur, taluk, Nellore district

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extn. Service and Local Devt, Works by Rs- 100/-

Purpose To urge on Govt, to make a provision to construct a Bridge connecting Ramanathapuram h/o Kovur Kovur (Tq) Nellore Dist, with Cherllopallem-Mudivarthi Road

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt, Projects, National Extn Service and Local Devt, Works by Rs 100/-

Purpose To impress on the Govt, to provide irrigation facilities to an extent of 300 acres of land which was assigned to the Harijans and other landless poor, at Siddavaram village, Rapur tq, Nellore dist,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt, Projects, National Extn Service and Local Devt., Works by Rs. 100/-

Purpose. To urge on Govt, to construct an office building for the Panchayat of Dundigani village, Kavali Tq Nellore district.

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt, Projects, National Extn, Service and Local Devt, Works by Rs 100/-

Purpose For laying of a road from Dungigani village, Kavali Tq, Nellore Dist, to Akbarabad for a distance of two miles as it is pending for a long time

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt, Projects, National Extn, Service and Local Devt, Works by Rs 100/-

Purpose for the abnormal delay of the Govt, to sanction the scholarship to the Scheduled Castes and Scheduled Tribes and other Backward classes in the State

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extn Service and Local Devt, Works by Rs 100/-

Purpose To urge on the Govt, for the formation of a tank for the benefit of the Harijans of Dungigam village, Kavali Tq, Nellore Dist,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt Projects, National Extn, Service and Local Devt., Works by Rs 100/-

Purpose To express dissatisfaction for the failure of the Govt, to complete road works which had been taken-up under post-war road Development Scheme.

To reduce the allotment of Rs 6,42 98,000 for Community Devt, Projects, National Extn, Service and Local Devt., Works by Rs. 100/-

Purpose To urge on Govt, to sanction drinking water to the Harijans of Jammalipalem h/o Inamadugu, Kovur Tq, Nellore Dist

The cut motions were negatived

Mr. Speaker The question is

To reduce the allotment of Rs, 6,42,98,000 for Community Devt, Projects, National Extn, Service and Local Devt, Works by Rs 100/-

Purpose

ఖమ్మం జిల్లా, కొత్తగూడెం పంచాయతీ సమితిలోని హరిజనుల యిండ్ల నిమిత్తం మంజూరయిన డబ్బును తిప్పనపల్లి గ్రామ హరిజనులకు యివ్వకుండా కాజేసిన రావికంపాడు సర్‌పంచ్ మీద చర్య తీసుకొనటంలో విఫలమైన ప్రభుత్వ చర్యపట్ల అసమ్మతి తెలుపుటకుగాను,

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Devt. Projects, National Extn Service and Local Devt., Works by Rs 100/-

బ్లాక్‌ల డీ లిమిటేషన్ గురించి ప్రతిపక్షంతో చర్చించనందుకుగాను చర్చించటానికి—

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

పంచాయితీ బోర్డులు ఏర్పడటంలో వరంగల్ తాలూకా సివారు పల్లెలను మినహాయించిన దాన్ని చర్చించుటకు గాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

సి. డి ఫండు క్రిందటి అత్యవసర పరిస్థితివల్ల వ్యవసాయదారులకు ఎక్కువకి చేయించటం జరుగుతూ వున్నది సి డి. ఫండు క్రిందట-రిలైజ్ అయిన డబ్బును

నిదర్శన క్షేత్రములకు మరియు సహకార క్షేత్రములకు పంచాయితీలకు మాత్రమే పరికరములు ఇవ్వవచ్చునని నిబంధనావళి వుండుటంలో సి డి ఫండు క్రిందట అగ్రికల్చరర్ వద్ద రీలైజ్ అయినడబ్బు వ్యయము కావటంలేదు అట్టి నిబంధనావళిని తీసివేసి సరసమైన ధరపైన రైతులకు వ్యవసాయాభివృద్ధికి అవసరమైన పరికరము ఇప్పించేందుకుగాను

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

సమితులకు జిల్లా పరిషత్తులకు స్టేషనరీ ప్రభుత్వం స్టేషనరీ డిపార్టుమెంటు నుండి ఖరీదు చెయ్యవలెనని నిబంధనావళి ఉండుటంలో సమితులకు స్టేషనరీ సకాలానికి దొరకటం లేదు ప్రభుత్వం స్టేషనరీకి నెలల పరియంతరము, తిరగవలసి వస్తూవున్నది సమితి పనులకు ఆటంకము కలుగుచున్నది ప్రభుత్వ స్టేషనరీనుండి మాత్రమే ఖరీదు చేయవలెనని ఉన్న నిబంధనావళిని

To reduce the allotment of Rs 6,42,98,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs 100/-

అమ్ముకోటానికి వారికి సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేసింది ప్రభుత్వమే ధాన్యానికి ఇంత ధర ఇవ్వాలని ఖాయంచేసింది కనుక రైతులు తక్కువధరకు అమ్ముకొనవలసిన పరిస్థితి యీనాడు లేదు ధాన్యంధర పెరిగిందని ఒకవైపు చెబుతూ, వ్యవసాయ కూలీలకు హెచ్చుకూలి ఇవ్వాలని మరొకవైపున చెబుతూ, అవ్వా కావాలి, బువ్వా కావాలి అని వాదిస్తున్నారు వ్యవసాయదారుల పంటలకు ధరలు పెరిగాయంటే, ఏదో వారికి పెద్దగా పెరిగింది లేదు దానివల్ల ఏదో బండలు కూలిపోయే పరిస్థితి లేదు జపాన్ పద్ధతిలో వ్యవసాయం చేయటానికి — నాటువేసే పరిస్థితి ఉన్నప్పుడు— యీనాడు నిజామాబాద్ జిల్లాలో 5 గంటలకు 2 రూ లు కూలిఇస్తున్నాడు ధరలుపెరగకపోతే, రైతుకు గిట్టుబాటు ఏమాత్రం ఉంటుంది ? అన్నది దృష్టిలో ఉంచుకోవాలి మా ముధోల్ నియోజకవర్గంలో గెయిరాన్ నెం 6 పత్తి వేయాలని రిజర్వు చేశారు కాని 7, 8 సంవత్సరాలనుండి ఆ పంట రావటంలేదు ఇంతకన్నాపూర్వం రిజర్వేషన్ చేసినపుడు 25 అంగుళాల వానపడితే పంట సక్రమంగా వచ్చేది ఇప్పుడు వాన దినదినం పెరిగి, 50 అంగుళాలపైన పడినప్పటికి పత్తిపంట పండటంలేదు మా ముధోల్ తాలూకాలో ఎకరానికి పత్తిపండే పంట ఎనిమిది సంవత్సరాలకు ఇప్పటికి పోల్చిచూస్తే, సంవత్సరం సంవత్సరానికీ పంట తగ్గిపోతున్నది రైతులకు గిట్టుబాటు లేదు పత్తి ధర లేదు పత్తికి 20 సంవత్సరాలనాడు ఉన్నధరయే ఇప్పుడుకూడ ఉండటంచేత రైతుకు గిట్టుబాటుకాక, పత్తివేసేపొలంలో యీనాడు మిర్చిపంట వేస్తున్నాడు అసలే పత్తిధర తక్కువ ఉన్నప్పుడు ఈ రిజర్వేషన్ మనం రద్దుచేయకపోతే ఇంకో రెండు సంవత్సరాల లోపల పత్తిదీపం వెలిగించటానికికూడ దొరకని పరిస్థితి ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను ఈనాడు మార్కెట్ల్ 35, 36 రూ లకు దొరికే పత్తిగింజలను 42 రూ లు చొప్పున తీసుకోమని ప్రభుత్వం నిర్బంధపెట్టటం వల్ల రైతులు పత్తిగింజలు తీసుకోవటం లేదు అందువల్ల ఎంతో స్టాక్ నిలవ ఉంది దీనిని వేలంవేసి తీసివేయాలని నేను జిల్లా పరిషత్‌లో మనవిచేశాను కాని దానిని వేలం వేయటంలేదు అది అట్లాగేఉంది అక్కడ ఎంతోడబ్బు నష్టమైనది అక్కడ పత్తిగింజలు నిస్సారంగా, మూనెలేని పరిస్థితి ఉంది విత్తనాలు, విత్తనాలు పండించే భూములు మంచిగా ఉండేటట్లు చూడాలని కోరుతున్నాను చిన్న చేపపిల్లలను చెరువులలో వేసి, ఆ విత్తనాలు అధికంగా చేయాలనే పద్ధతి మంచిగా ఉంది ఆకాశంలో ఎన్ని నక్షత్రాలు ఉన్నాయంటే నీ నెత్తిమీద ఎన్ని వెంట్రుకలుఉన్నాయో అన్ని—అని చెప్పినట్లుగా, యీ చేపపిల్లల విత్తనాల విషయంలో లెక్కలు చెబితే అది సరైనది కాదు మొదట చిన్నచేప పిల్లలను జమచేసి, ఒక

హావుజ్‌లో పెట్టి, పెద్దచేప వాటిని తినని పరిస్థితి కల్పించాలి అవి పెద్దగా అయి, పెద్దచేప తినని పరిస్థితి వచ్చినప్పుడు, వాటిని తీసుకువెళ్ళి చెరువులోవేస్తే ప్రమాదం లేదు ఒక విస్తీర్ణాధికారి చేపలుకూడ అహింసాపద్ధతిగా అయినవని, అటువంటిచేపలు తెచ్చామని ఒకచేప ఇంకోచేపను తిననిపరిస్థితి ఉన్నదని అన్నారు నాకు సాదృశ్యంగా చూపిస్తే సంతోషిస్తానని చెప్పాను ఆటవీశాఖగురించి చెప్ప దలచుకొన్నాను రైతులకు కావలసిన పనిముట్లు సరిగా రావటంలేదు మేకలకు కొంతభూమి రిజర్వుచేయించి చూపించినప్పటికి అడవిలోకి మేకలు ప్రవేశిస్తున్నవి ఇందులో లంచగొండితనం అధికం అవుతున్నది, మేక ఒక్కింటికి 2 రూ లు తీసుకొంటున్నారు కాగితాలమీద మాత్రం మేకలను అడవిలోకి రానివ్వటంలేదని చెప్పే పద్ధతి ఉంది వ్యవసాయదారుడు అరకకు ఒక రూపాయి కాని, నాలుగు కుంచాల వడ్లుగాని ఇస్తున్నారు మనం ఒక నిబంధనపెట్టి, అడవిలోఉన్న రేంజర్ వ్యవసాయదారులకు సక్రమంగా సరిగా పనిముట్లు అందజేయటానికి గట్టిగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ నా ఉపన్యాసాన్ని సమాప్తం చేస్తున్నాను

(Mr Deputy Speaker in the chair)

శ్రీ పి రాజగోపాలనాయుడు అధ్యక్షా, వ్యవసాయ మంత్రిగారు మొట్టమొదట బెల్లం కంట్రోలు తీసివేయాలని కోరుతున్నాను బెల్లం కంట్రోలు ఎందుకు పెట్టినారు అని ఆలోచన చేసుకున్నట్లయితే యిది ఉత్పత్తిదారులకోసం కానేకాదు వినిమయదారులకోసమా అనిఆలోచన చేసినట్లయితే వారికోసంకూడ కాదని తెలుస్తున్నది చక్కెర ఉత్పత్తికోసమని చెప్పారు చక్కెర ఉత్పత్తి ఎవరికోసం? మన జనాలకోసం కాదు అలాగ అయ్యేటట్లయితే 35 లక్షల టన్నుల చక్కెర విదేశాలకు ఎగుమతి చేయబడేది కాదు ఆ ఎగుమతి కూడ, యిక్కడ ఏ price అయితేఉన్నదో దానికంటె ఒకక్వింటాల్‌కు 16 రూపాయలు తగ్గించి అమ్మేవారు ఆ 35 లక్షల టన్నుల చక్కెర యిక్కడ అమ్మేటట్లయితే తప్పనిసరిగా చక్కెర ధరలు ఎప్పుడోతగ్గేవి చక్కెర అమ్మకం ఎక్కువఅవుతూ [illegible] అందరికి అందుబాటులో ఉండేది అప్పుడు బెల్లం కంట్రోలు పెట్టాల్సిన అవసరం లేదు బెల్లంధరలు ఎక్కువగా ఉన్నాయా అంటే లేవు ఒకసారి మంత్రి గారే చెపుతూ యిది accidentalగా coincide అయింది మేము కంట్రోలు పెట్టడంవల్ల ధరలు తగ్గిపోయినాయని మీరు అంటున్నారు కాని production వస్తున్నది కాబట్టి తనంతతానుగా బెల్లం ధర తగ్గిపోయింది గాని control వల్ల తగ్గిపోయినాయనేది సరికాదని వారు చెప్పినారు నేనుకూడ వారి వాదంతో

ఏకీభవిస్తున్నాను Production యిప్పుడు market లోకి వచ్చినది ధరలు చాల తగ్గిపోయి ఉన్నాయి అంటారు ధరలు హెచ్చుగా ఉన్నాయని కొందరు అక్కడక్కడ మాట్లాడేవారు ఉన్నారు. ఈ ప్రభుత్వం దగ్గర cost of cultivation యింతవరకు ఎక్కడా లేదు ఈ cost of cultivation లెక్కలు తీయించండి రైతులయొక్క కుటుంబాలకు ఏదైతే ఖర్చు అవుతున్నదో ఆ life index కూడ యింతవరకు తయారు చేయలేదు ఇక్కడ economics and statistics bureau ఉండికూడ ప్రయోజనం ఏమి లేదు Cost of cultivation లెక్కలు తయారు చేయకుండా ఉన్నారు కార్మికులకు సంబంధించిన life index తయారు చేస్తున్నారు బాగానే ఉన్నది కాని దానితోపాటు రైతుల కుటుంబాలకు సంబంధించిన life index తయారు చేస్తున్నారా అంటే లేదు రైతులు ఋజువు చేసుకోనేదానికి లెక్కలు ఏమాత్రంకూడ చూపకుండా, చెపితే యివన్నీ సరైన లెక్కలు కావని త్రోసిపుచ్చుతూ యిలాగ కంట్రోళ్ళు పెడుతున్నారు ధరల విషయంలోకూడ ఒకమాట చెప్పవలసిఉన్నది ఈమధ్యనే మన సోదరులంతా చెప్పినారు Rice mills అన్నీ జాతీయం చేయాలని జాతీయంచేసి రైతులయొక్క కంఠాన్ని నొక్కి పెట్టేదానికి ధాన్యాలధరలన్నీ అదుపులో పెట్టాలనే ఉద్దేశ్యము వాళ్ళకు ఉన్నట్లుగాఉన్నది రైతులందరినీ control చేయాలనే ఉద్దేశ్యం వారికి ఉన్నట్లుగా ఉన్నది అందువల్ల rice mills ను జాతీయం చేయాలని అంటున్నారు ఇది సమంజసమని నేను అంటున్నాను రైతులు అమ్మేటప్పుడే తక్కువ ధరలకు అమ్ముతారు Rice millers దగ్గరకు వచ్చిన తరువాత, వారు హెచ్చు ధరలకు అమ్ముతున్నారు వారికి ఎక్కువగా లాభాలు వస్తున్నాయి. అందువల్ల వాళ్ళందరిని తీసివేయాలని చెప్పుతున్నారు నేను ఒకవిషయం అడుగుతున్నాను మంత్రిగారు జవాబు చెప్పాలని నేను కోరుతున్నాను అమ్మేటప్పుడు రైతులకు తక్కువ ధర వస్తున్నది నిజమే అది ఎందువల్ల? ప్రభుత్వం రైతులమీద శ్రద్ధలేకుండా వారికి storing capacity అనేది కల్పించకుండా ఉండడంవల్ల వెనువెంటనే వాళ్ళ ధాన్యాన్నంతా market లోకి తీసుకురావడంవల్ల వస్తున్నది ప్రభుత్వమే కనుక వాళ్ళకు credit facilities కల్పించినట్లయితే mill owners కు వెనువెంటనే యివ్వవలసిన అవసరం లేదు. Mill owners దగ్గరనుంచే ఏదైనా credit వస్తున్నది కాబట్టి కూడా Storing capacity కలుగుతూ ఉన్నది. Reserve Banks ద్వారా రైతులకు ఋణాలు యిచ్చేదానికి వీలుగా millers కు అప్పులు యివ్వనీయకుండా, నిరంచుతున్నారు [illegible] పున rice-millers వంతా తీసివేసి ధాన్యం వాళ్ళపాలు [illegible] ప్రభుత్వం

చేతులలో పెట్టుకోవాలని అనుకొంటున్నారు ధాన్యం వ్యాపారాన్ని చేతులలో పెట్టుకొని దానివల్లవచ్చే ఫలితాన్ని ఈదేశం యిదివరకే చూచిఉన్నది మద్రాసు రాష్ట్రంలో గాని ఆంధ్రరాష్ట్రంలోగాని లేదా ఈ భారతదేశంలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు ఈ control పెట్టి నడిపినప్పుడు ఏ ప్రభుత్వమైనసరే సామాన్యంగా రైతుల దగ్గర ఏధరకు అయితే దొరుకుతున్నదో ఆధరకే consumersకు యివ్వగలిగినారా? 18 రూపాయలు బస్తా తీసుకున్నప్పుడు 25, 30, 32 రూపాయలు consumersకు యిచ్చినారు Middleman ను తొలగిస్తామని ఒకప్రక్క చెపుతూ ప్రభుత్వమే middleman గా వ్యవహరిస్తున్నది కోటానుకోట్ల రూపాయలు ఈ వ్యాపారంలో నష్టపడ్డది ఇలాగ వచ్చినటువంటి నష్టాన్ని పన్నుల రూపేణ రైతులమీద రుద్దాలంటున్నది ఇలా చేయడంవల్లనే ధరలు హెచ్చుగా ఉన్నాయి అందరికి నష్టం అని అనవచ్చు ఒక్క ధాన్యంధరలే ఎక్కువైపోతున్నాయని కాదు అన్నింటి ధరలు ఆకాశాన్ని అంటుకుంటూ ఉన్నాయి ఇలాగ ధరలన్నీ ఆకాశాన్ని అంటుకున్నట్లయితే సామాన్య జనాల కందరికి కష్టం కలిగితే కలుగవచ్చు అందువల్ల అన్నిధరలు మీరు తగ్గించగలిగితే తగ్గించాలి అశోక మెహతా కమిటీ రిపోర్టులో కూడ stabilization of all prices చేయాలి అని చెప్పారు ధాన్యాలు ధరలు తగ్గించి మేము ఏదో చేశాము దేశానికి అంతా లాభం చేశాము అంటే— 100కి 70 మందిగా ఉన్నటువంటి రైతులు కూలీలు అందరుకూడ దెబ్బతింటారు ధాన్యాల ధరలు వ్యవసాయ వస్తువుల ధరలు ఎప్పుడైతే దెబ్బతింటాయో, అప్పుడే వాటిమీద ఆధారపడే కూలినాలి జనులందరు కళాకారులుగా ఉన్నటువంటి కమ్మరి కుమ్మరి మొదలైన వారందరు దెబ్బతింటారనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి అన్ని ధరలు తగ్గించేదానికి ప్రయత్నాలు చేయవలసిందే గాని ఒక్క ధాన్యం ధరలు తగ్గించేదానికి ప్రయత్నం చేసినట్లయితే తప్పనిసరిగా రైతాంగమంతా కూడ దీనిని ఎదుర్కొంటుందని నేను మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను Agriculture production increase చేయాలి అంటున్నారు ఒక్క విషయం మాత్రం నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను ఆంధ్రాలో తెలంగాణాలో ఉత్పత్తులు తీసుకున్నట్లయితే ఉత్పత్తి లెక్కలప్రకారం Bureau of Statistics, Bureau of Economics వారి ఉత్పత్తి లెక్కల ప్రకారం ఆంధ్రలో 1200 పౌనులు సగటున ఉత్పత్తి అవుతున్నట్లు తెలంగాణాలో 650, 500 పౌనులు, 400 పౌనులు యిలాగ ఉత్పత్తి అవుతున్నది. తెలంగాణా మొత్తంమీద తీసుకున్నట్లయితే 550 పౌనుల కంటె ఎక్కువగా ఒక ఎకరాకు ఉత్పత్తి కావడం లేదు అలాగే ప్రతి

పైరుకూడ సగంకంటె ఎక్కువగా లేకుండా ఉన్నది దానిని ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 20 జిల్లాలలో 9 జిల్లాలు తెలంగాణాలో ఉన్నాయి 9 జిల్లాలలో ఉన్న ఉత్పత్తి అంతాకూడ సగంమాత్రం గానే ఉంటే ఆహారోత్పత్తి అనేది హెచ్చు కావడానికి వీలుఉంటుందా ? ఎక్కువగా నీరు యివ్వకుండా కావలసినటువంటి సౌకర్యం కలిగించకుండానే ఉత్పత్తిని పెంచే దానికి వీలుఉండదని నేను అనుకుంటున్నాను రాంజేంద్రనగర్‌లో చేసిన experiment వల్ల తేలింది అక్కడ చాల హెచ్చుగా ఉత్పత్తి చేయడానికి వీలుఉన్నది తెలంగాణాలో రాజేంద్రనగర్ ఉన్నది అలాగే తెలంగాణా జిల్లాలన్నింటిలో కూడ ఉత్పత్తి హెచ్చుచేసేదానికి వీలు ఉన్నప్పుడు ఎందువల్ల చేయకూడదని నేను అడుగుతున్నాను డైరక్టర్‌గారిని గాని, స్పెషల్ ఆఫీసర్‌గారిని గాని ప్రత్యేకోద్యోగినిగాని వేసి దీనిని పరిశీలించమంటే మంచిది ఆవిధంగా పరిశీలించి అక్కడ ఉత్పత్తులను పెంచేటట్లయితే చాల బాగా ఉంటుంది మెట్ట వ్యవసాయానికి తగినటువంటి ప్రాధాన్యాన్ని రాష్ట్రంలో యివ్వడం లేదు మెట్ట వ్యవసాయానికి సంబంధించి రెండు జిల్లాలలో pilot projects పెట్టినాము అంటున్నారు pilot projects పెట్టినంతమాత్రాన సరికాదు ఒకటి రెండు జిల్లాలలో రెండు మూడు బ్లాకులలో మెట్ట వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి—అంటే మూడేండ్లకు కూడ మెట్ట వ్యవసాయంలో అభివృద్ధి అనేది కలగదు దానికి ఒక ప్రత్యేకమైన scheme పెట్టాలి ఆ ప్రకారం చేసేటట్లయితే మెట్ట వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది Bombay లో కొంతవరకు సాధించినారని చెపుతున్నారు వారు ఎంతవరకు సాధించారో మనం చూడవలసియున్నది ఆ ప్రకారం మనం చేయవలసి యున్నది Package scheme అని పెట్టినారు దానికి కావలసినటువంటి ఉద్యోగస్థులను నియమిస్తున్నారు డబ్బుగాని దానికి కావలసిన వస్తువులుగాని, ఏదీ కూడ ప్రజలకు అందేటట్లు లేకుండా ఉన్నది అందువల్ల ప్రభుత్వం నియమించిన ఉద్యోగులు ఏమీ చేయలేక పోతున్నారు ఇది industrial production కాదు ఇది వ్యవసాయోత్పత్తి Season ప్రకారం పైరు వేయకపోతే అభివృద్ధి కాదు అదను వచ్చినప్పుడు రైతులు ప్రభుత్వం యిచ్చే సౌకర్యాలు ఉపయోగించుకోనేటట్లుగా package scheme రూపొందించి కావలసిన funds లేదా materials గాని వారికి supply చేయాలని కోరుతున్నాను

అడవుల పరిపాలన విషయంలో ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకమైన ధోరణి అనుసరిస్తున్నదని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఎందుకంటారా ? ప్రభుత్వం జమీందారీ అడవులన్ను తీసుకుని, వాటిని పెంచడానికి ప్రయత్నం

చేస్తున్నది చాలా మంచిదే కావచ్చును అయితే, చుట్టుపక్కల వున్నవారు వంట చెరకు ఎక్కడనుండి తెచ్చుకోవాలి ? కూలినాలిజనం కో ఆపరేటివ్ సొసైటీ అంటారు వారు వంటచెరకు తెచ్చుకుంటూవుంటే, దానికి అపార్థాలు కల్పిస్తున్నారు ఇది సమంజసమైన విషయంకాదు ఈ విషయమై కందుల ఓబులరెడ్డిగారు మంత్రిగా వుండగా ఆలోచన జరిగింది అప్పుడు ఉద్యోగులను వారు సమావేశ పరచారు వారు వంట చెరకు తెచ్చుకొనడానికి అవకాశం కల్పిస్తేనే అడవులకు రక్షణ దొరకదు, గ్రామీణ ప్రజల కోర్కెను అంగీకరించడానికి వారు ఒప్పు కున్నారు దానిపై పైలట్ ప్రాజెక్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు జిల్లాలో ఒక తాలూకాలో తీసుకొంటామన్నారు అది ఏమైనదో తెలియదు తరువాత వచ్చిన వారు దానిని బుట్ట దాఖలు చేశారనుకుంటాను

ఇంక, మేకల విషయం చెప్పవలసి వున్నది ఆంధ్ర జిల్లాలలోనేగాక, తెలంగాణా జిల్లాలలోకూడా మేకలు ఎక్కువగా వున్నాయి వాటికి పర్మిట్స్ యిచ్చే విషయమున్నది ఇది ప్రొహిబిషన్ ఆక్టులాగ వున్నది మేకలు అలాగే వున్నవి దీనిపై ఎంతో ఆందోళన జరిగింది ఆ వీలు కల్పించాలని తిమ్మారెడ్డి గారు అన్నారు ఓబులరెడ్డిగారున్నప్పుడు కూడా ఈ విషయమై తర్జనభర్జనలు జరిగాయి. Open block గాకుండా ఒక మూత block గా విడిచిపెట్టాలనే ఆలోచన జరిగింది అది యేమైనదో తెలియదు మంత్రిగారు ఈ విషయంపై కూడ తగు నిర్ణయం తీసుకొనవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె శీతయ్యగుప్త (బేగంబజారు) అధ్యక్షా, వ్యవసాయ శాఖా మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచు కున్నాను

తెలంగాణాలో 45 రెగ్యులేటెడ్ మార్కెట్స్ వున్నాయి. ఆంధ్రలో రెగ్యులేటెడ్ మార్కెట్స్ లేవు ఆంధ్రలోకూడా అదేవిధంగా చేయాలని ఎన్నో దినాలనుండి ప్రభుత్వానికి చెప్పుకుంటున్నాం రెండు సంవత్సరాల క్రితం ఒక బిల్లుకూడా వచ్చింది. సెలెక్టు కమిటీకి వచ్చింది అదింకా pass కాలేదు తెలంగాణా, ఆంధ్ర ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ నుండి ఒక తీర్మానంచేసి పంపించారు. అంతకుముందు మంత్రిగారు దానిని ఈ బడ్జెటు సెషన్‌లో ప్రవేశ పెడతామన్నారు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో రెగ్యులేటెడ్ మార్కెట్స్ పరిస్థితి ఒకే రకంగా ఏర్పడినంతవరకూ ధరల స్థిరీకరణ లేక వ్యవసాయ దారుడి కేమీ లాభం వుండదు తెలంగాణాలోవున్న ఆక్టు నైజాం హయాంలో తయా

యినది అది డెమోక్రసీలో ఏమాత్రం పనికిరాదు అందులో చాలా మార్పులు కావలసి వున్నది కాబట్టి దీనిని తీసుకరావలసిందిగా కోరుతున్నాను

ధరలు పెరిగిపోతున్నాయని యింతకుముందు చాలా మంది సభ్యులు చెప్పారు ఇది చాలా విచిత్రంగా అనిపిస్తుంది. ధరలు తగ్గినప్పుడు మీటింగుల ద్వారా ధరలు పెంచమని తీర్మానాలు చేస్తారు ధరలు పెరిగితే సిటీలలో—పల్లెటూళ్ళకుపోయి వ్యవసాయదారునికి ఎలాగా వీళ్లు చెప్పుకోలేరు—సత్యాగ్రహాలు చేస్తుంటారు ఈ హార్వెస్ట్ సీజన్‌లో అక్కుళ్ల ధర 55 రూపాయలు తణమే సిటీలో 65 రూపాయలు వున్నది దీనికి కారణం కొంత పంట తక్కువగా వుండడమేనని ప్రభుత్వం కూడా ఒప్పుకున్నది ఈ ప్రభుత్వమే కాదు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ మొదలైన రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కూడా చెబుతున్నది సంవత్సరానికి లక్షల టన్నులు మనం export చేస్తున్నాం. అటువంటి ఆంధ్రప్రదేశ్‌లో 47 రూపాయలు అక్కుళ్లు 55 రూపాయలు సాలూర్లు. దీనినేవిధంగా పరిష్కరించాలో ప్రభుత్వం ఆలోచించిందా అని అడుగుతున్నాను 47 రూపాయలు హైదరాబాదులో అక్కుళ్లు అమ్మాలని ఖానూన్ చేస్తే ఆ 47 రూపాయల్లో ప్రొడ్యూసర్ లెక్కలలో 39 రూపాయలు అవుతుంది వ్యవసాయదారునికి యీనాడు యీధరలు గిట్టుబాటుగా వున్నాయా? అనే విషయం మనం ఆలోచించాలి నిజానికి వారికేమీ గిట్టుబాటు లేదు. ఈనాడు అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి సత్యాగ్రహం చేసేముందు వ్యవసాయదారుని వద్దకుపోయి అడగాలి ఈ ధర నీకు గిట్టుబాటుగా వుందా, లేదా మేము సత్యాగ్రహం చేయవచ్చునా? అని వ్యవసాయదారునికి ఏమాత్రం గిట్టుబాటు లేదు ఎందుకంటే—నాకు కూడా వ్యవసాయం ఉన్నది నేను వ్యాపారస్తుని మాత్రమే కాదు నాకు 30 ఎకరాలు వున్నది నాకు వ్యవసాయం సంగతి బాగా తెలుసు ఫెర్టిలైజర్స్, పనిముట్లు కూడా ధరలు ఎక్కువగా ఉన్నాయి సేల్సుటాక్సు 4 1/2% మన రాష్ట్రంలో ఉన్నది ఏ రాష్ట్రంలోను లేదు ఇది ధరలు పెరగడం గాదా? ఈ విషయంలో మేము ప్రభుత్వానికి ఒక మెమోరాండం సబ్‌మిట్ చేశాము. దానిపై బాగా ఆలోచించి ప్రభుత్వం చేయవలసి ఉన్నది రైతుకు ఎంత గిట్టుబాటు అయితే, అంతకు ఒప్పుకోడానికి మేము కేవలం ప్రభుత్వం - మిడిల్‌మెన్ వున్నారు అని చెబుతున్నారు 20, 25 రూపాయలు మధ్యస్థులు తింటున్నారు అంటున్నారు. అయితే దేశంలో ఏ వ్యాపారం చేసే వారితో ఎక్కువ సంపద వున్న వ్యాపారస్తులతో ఒక్కసారి ఆలోచించండి ఆనుభ వ్యాపారస్తులు [illegible] యితర వ్యాపారస్తులను

చూడండి ఆ రంగాలలో ఎక్కువ శ్రీమంతులు ఉన్నారు అసలు యిప్పుడున్న ధరలు వ్యవసాయదారునికి గిట్టుబాటుగా వున్నాయో లేదో చూడండి ఎక్కువలో ఎక్కువ 60-62 లో ప్రొడ్యూసర్, కన్స్యూమర్ సెంటర్స్లో 63-64 వున్నది సన్న బియ్యం 85 రూపాయల వరకే ఉన్నది దానిపైన ఒకటవ నంబరు బియ్యం ఉన్నది దానిని 2% మంది వాడతారు మంత్రిగారు కూడా వ్యవసాయదారులే అందుచేత, ప్రొడ్యూసర్ను, కన్సూమర్ను, వ్యాపారస్థుడిని కలిపెట్టి చేయవలసిందిగా కోరుతున్నాను 57 రూపాయలు ఆక్కుళ్లు ధర చేయండి హోల్ సేల్గా 60 రూపాయలు అమ్మాలి అమ్మితే చిక్కులేదు అని, నాలుగు రూపాయలు తక్కువ అయినా, ఉన్న సరుకు నష్టానికి అమ్మడానికి వారు ఒప్పుకున్నారు లేక, కంట్రోలు అంటే—ఎక్కడ కంట్రోలు వస్తుందో, అక్కడ దొంగతనం వస్తుంది ఎవరు ఆఫీసర్ ? ఎవరు బ్లాక్ మార్కెటీర్ ? ఇది వరకు కంట్రోలు పెట్టినప్పుడు మనం చూశాము మనకా అనుభవం ఉన్నది వ్యవసాయదారుని నుండి తినేవాడి వరకూ అందరూ దొంగలే, చివరకు శిక్ష విధించే జడ్జి కూడా దొంగ మార్కెట్లోనే కొనుక్కుని తినవలసివచ్చింది గాంధీగారు చెప్పారు—ఈశ్వర విరుద్ధమైన పని యేమీ చేయవద్దని సత్యాగ్రహాలు చేస్తున్నారు వ్యవసాయదారునికి గిట్టుబాటు అయితే, మాకేమీ అభ్యంతరం లేదు

ఇంకో విషయం వేర్ హౌసింగ్లో యీనాడు కొన్ని లక్షల టన్నుల ఆహార ధాన్యాలున్నాయి వాటిని తక్షణమే విడుదల చేయాలి పంటలు తక్కువగా వున్నాయనుకుంటున్నాం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రొక్యూర్మెంటుకి ఏర్పాట్లు చేసింది. ఆక్కుళ్లు 47 రూపాయల ధరకు ప్రొక్యూర్ చేస్తున్నారు.

15 వేలు, 16 వేలు, 12 వేలు వచ్చే పెద్దపెద్ద మార్కెటు నిజామాబాద్ వంటి సెంట్రలు మార్కెటువంటి చోట్లకూడ వేయి, 500 వచ్చే పరిస్థితి వచ్చింది ఇది చాల కష్టంగా వున్నది లైసెన్సింగ్ ఆర్డరు వేయి రూపాయలు, 500 రూపాయలు, 200 రూపాయలు—దీనికి సెంట్రలు గవర్నమెంటు కారణమని మంత్రిగారు చెప్పవచ్చు కాని వారు దయతో దీనిని ఆలోచించాలి చిన్న వ్యాపారస్తులు పదివేల రూపాయలు, 50 వేల రూపాయలు వ్యాపారం సంవత్సరానికి చేసేవారు — సింపథిటిక్గా కన్సిడర్ చేస్తామని చెప్పారు ఆలోచించమని చెబుతున్నాను ఇక్కడ మార్కెటింగ్ డైరెక్టొరేట్ వున్నది అది అగ్రికల్చర్ మార్కెటులో వుండేది మళ్ళా సెమినారులో ప్రయత్నం చేసి వేరే డైరెక్టొ

రేటు వుంటే బాగుంటుందని సూచన యిచ్చాము, ప్రభుత్వం ఒప్పుకుంది వేరు చేసింది మళ్లా ప్రభుత్వం ఆ డైరెక్టొరేటు తీసేసి అగ్రికల్చరులో పెట్టాలని ఆలోచిస్తున్నట్లు కనుపిస్తోంది అట్లాచేస్తె బాగుండదు సమంజసం కూడ కాదని మనవి చేస్తున్నాను మార్కెటింగు వింగ్ వేరే వుండాలి అది వ్యాపారస్థులకు కాదు, వ్యవసాయదారులకు సంబంధించి ఉన్నది కాబట్టి ధరల స్థిరీకరణకు, అన్ని విధాలా ధరలు వచ్చేటట్లు చేయడానికి ప్రచారం చేయడానికి మంచి మెషినరీ కాబట్టి సెపరేట్‌గా ఉంచాలని మనవి చేస్తున్నాను సెంట్రలు గవర్నమెంటు లైసెన్సింగ్ ఆర్డరు ఇతర ఆర్డర్లు ప్రభుత్వం బాగా ఆలోచిస్తున్నది మొత్తం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ సర్‌ప్లస్ ఏరియా, ఆదర్శవంతమైనది ఇక్కడే బియ్యం ఎక్కువగా పండుతుంది కాబట్టి ఇక్కడ కష్టం రాకుండా ప్రభుత్వం చూడాలి ప్రొక్యూర్‌మెంటు కార్యక్రమం ప్రకారం ప్రొక్యూర్ చేసినది యిక్కడనే స్టాక్ చేసిపెట్టాలి ఇక్కడ స్టాక్ చేస్తే ధరలు పెరిగినప్పుడు తక్షణమే విడుదల చేయడానికి అవకాశం ఉంటుంది ప్రొక్యూర్ చేసి సెంట్రల్ గవర్నమెంటుకు, వేరే రాష్ట్రాలకు పంపుతున్నారు సీజను రాగానే సదరన్ జోనులో కేరళ, మదరాసు, మైసూరు రాష్ట్రాలకు ఎంతో సరుకు విడుదల అయిపోయింది ఇప్పుడు సదరన్ జోనులో వుంది కాబట్టి ప్రభుత్వం ఏమీ చేయజాలదు ఇందులో చేంజి కావాలంటే కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందేమోగాని—20 పర్సెంటు ప్రొక్యూర్‌మెంటు చేస్తామని చెప్పారు, అది సంతోషించవలసిన విషయం ప్రభుత్వం ఒక సజెస్టియన్ యిచ్చింది అక్కళ్ల ధర 57 రు లు అని మర్చంట్సుకు చెప్పారు చిల్లర వ్యాపారస్థులకు 60 రు.లు అన్నారు ఆ ప్రకారం ఇక్కడ సరుకు అమ్ముడుపోయింది జిల్లాలనుంచి గిట్టుబాటు ఉంటే క్వింటలుకు ఒక రూపాయి తీసుకొని అమ్ముతామని వ్యాపారస్థులు వాగ్దానం చేశారు ప్రభుత్వం బాధ్యత ఏమంటే—58 రు లు గిట్టుబాటు అయ్యేటట్లు జనం ఆ ధరలు యిచ్చేటట్లు ఏర్పాటు చేస్తే చక్కగా సక్సెస్ అవుతుంది ఈఅవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి బాపనయ్య వ్యాపారంలో వ్యాపారస్థుడుగాని, రైతులుగాని లాభపడటం లేదన్నారు అయితే, కన్స్యూమర్స్ లాభపడుతున్నారా ?

శ్రీ కె. సీతయ్యగుప్త వ్యాపారస్థులకు లాభం లేకపోతే బ్రతికేదెట్లా ?

శ్రీ ఎం రాఘవరావు అధ్యక్షా, వ్యవసాయశాఖ పద్దుక్రింద 6 కోట్ల 28 లక్షల రూపాయలు కేటాయించామని చెబుతున్నారు కేవలం ప్రభుత్వం

ప్రోత్సహించినంత మాత్రాన వ్యవసాయాభివృద్ధికాదు వ్యవసాయం చేసేది రైతు, వ్యవసాయ కూలీ వారిద్దరు ఆనందంగా వున్నప్పుడే వ్యవసాయోత్పత్తి పెరుగుతుంది రైతు పండించే దినుసుకు కనీస ధరలు ప్రభుత్వం నిర్ణయిస్తేకాని రైతుకు ప్రోత్సాహం ఉండదు రైతు పంట పండించగానే ధరలు తగ్గుముఖంలో వుంటే రైతు అవసరాలకోసం, పెట్టుబడులకోసం తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోతున్నాడు పెద్ద రైతులు మాత్రమే పండించిన దినుసు ఉంచుకొని ధరలు పెరిగినప్పుడు అమ్ముకొని లాభాలు పొందుతున్నారు మధ్యతరగతి, పేద తరగతి రైతులు అవసరాలకు తట్టుకోలేక, పెట్టుబడులకు లేక బాధలుపడుతున్నారు అందువల్ల కనీస ధరలు నిర్ణయించడం చాల అవసరం అప్పుడే రైతుకు ప్రోత్సాహం వుంటుంది పండిన పంటమీద యింత ఆదాయం వస్తుంది కాబట్టి పెట్టుబడి పెట్టవచ్చు, దగ్గర లేకపోయినా అప్పుచేసి అయినా పెట్టవచ్చుననే త్సాహం ఉంటుంది ఇందుకు ప్రభుత్వం తగు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను బెల్లం పంట వుంది ఇది ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి ఎగుమతి కావడానికి వీలులేదని కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఆంక్షలు పెట్టారు పెర్మిట్స్ యిస్తున్నామంటారు ఏ జిల్లాలో పండిన పంట ఆ జిల్లానుంచి ఎగుమతి చేయాలనే నిబంధనలేకుండా పెర్మిట్స్ యిస్తున్నందు వల్ల షావుకార్లు చౌకగా ఉన్న చోటకొని వ్యాపారం చేయడంవల్ల సరుకు సరిగా వెళ్ళడంలేదు బెల్లం నిల్వలుండిపోయి బ్యాంకులు అప్పులివ్వడంలేదు. బ్యాంకులు అప్పులు యివ్వక బెల్లం మార్కెటు పూర్తిగా స్థంభించిపోయింది బెల్లం పండించే రైతుకు యీ సీజనులో డబ్బు చాలా అవసరం పన్నులు కట్టడానికి, వ్యవసాయ పెట్టుబడులకు అవసరం చౌక ధరలకు అమ్ముదామన్నా ఏషావుకారు కూడ ధైర్యంగా వచ్చి కొనడంలేదు. బెల్లం నిలవ వల్ల బ్యాంకులు అప్పులివ్వక పోవడం న్యాయమైన పద్ధతి కాదు ఇది రైతులను నిరుత్సాహపరచాలనే ఉద్దేశంతోనే చేస్తున్నదా అనే అనుమానం కూడ కలుగుతోంది ఇదివరకు యిచ్చినట్లుగా బ్యాంకులు లోన్సు యివ్వాలని ఆదేశించాలని కోరుతున్నాను కలెక్టరులు యిచ్చిన ఆర్డరులుపోయి, బ్యాంక్సు లోన్సు యివ్వక జిల్లాలలో జాగరీ మార్కెటు స్థంభించిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను రైతు చక్కగా, తెలివిగా పండించి దేశానికి సప్లయి చేస్తున్నాడు రైతుకు తగు ప్రోత్సాహం ప్రభుత్వం ద్వారా లభించడం లేదు ఉదాహరణకు నీటి వనర్లున్నాయి ఆయా ప్రాంతాలలో ఎప్పుడు ఏ రైతుకు ఏవిధంగా, నీరివ్వాలో కూడ--వాటర్ రెగ్యులేషన్ కూడ

లేకుండా---పి డబ్ల్యు డి ఆదీనంలో ఉన్న చెరువుల విషయంలో కూడ ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తుండటంవల్ల ప్రోత్సాహం దొరకడంలేదు వ్యవసాయాన్నభివృద్ధిచేసి అధికోత్పత్తి చేయాలంటే రైతు, వ్యవసాయ కూలీలు - ఉభయులు కారకులు కనుక వ్యవసాయ కూలీలకుకూడ ప్రభుత్వ ప్రోత్సాహం యివ్వాలి వ్యవసాయ కూలీలకు కూడ చౌక డిపోలు పెట్టాలని శాసన సభలో కోరాము గ్రామాలలో ధరలు బాగా పెరిగిపోయి వ్యవసాయ కూలీలు బాధలు పడుతున్నారు రెవిన్యూ ఆఫీసర్సు ఇండస్ట్రియల్ లేబర్ ఉన్నచోట పెడతాము కాని వ్యవసాయ కూలీలున్న చోట్లలో పెట్టాలని రూల్సు లేవు. అయినప్పటికి ప్రత్యేకంగా రికమెండ్ చేయాలి అంటున్నారు వ్యవసాయ కూలీలు మనుషులుకారా అని అడుగుతున్నాను ధరలు పెరిగి పోయి వారు నానాటికి క్షీణించి పోతుంటే దేశంలో వ్యవసాయోత్పత్తి పెరుగుతుంది ? ఎప్పుడుకూడ ఒక వర్గాన్ని పూర్తిగ మరచిపోయి వ్యవసాయం అభివృద్ధి చేయాలంటే ఎన్ని కోట్ల రూపాయలు బడ్జెటులో యించినప్పటికీ కూడ వ్యవసాయోత్పత్తి అధికం కాదు

రైతులు తమ పట్టా భూములలోని కలపను అమ్ముకుంటే ఏ వర్తకుడైనా వచ్చి కొనుక్కొని ఇతరచోట్లకు తీసుకువెళ్ళాలంటే పర్మిట్లు కావాలని ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసర్లు అడ్డుపెడుతున్నారు ఇది ఏమిటి అని జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారిని కన్సర్వేటరుగారిని కలిసి తెలుసుకొనగా వారు చెప్పింది ఏమిటంటే— రైతు పట్టా బూములలోని పుల్లనైనా పట్టుకు వెళ్ళడానికి వీలులేదు, బండికికాని, లారీ పుల్లకు కాని నయాపైన చొప్పున పర్మిట్ రేటు ఉంది, దరఖాస్తులు పెట్టు కుంటే పర్మిట్లు ఇప్పిస్తాము అన్నారు దరఖాస్తులుకోసం తాపత్రయపడితె ఒకం తట రావు కొన్న ఆసామి, అమ్మేరైతు ఇద్దరు కలిసి గ్రామాధికారులకు దరఖాస్తుపెడితే. వారు సిఫార్సుచేస్తే. రెవెన్యూ ఇనస్పెక్టరు certify చేస్తే, Deputy Tahsildar దానిని అమోదిస్తే తరువాత రేంజి ఆఫీసరు వచ్చి చూస్తారుట రేంజీ ఆఫీసరు వచ్చి చూచి ఇన్నిబళ్ళ పుల్లఅవుతుంది అంటే జిల్లాఫారెస్టు ఆఫీసరు పర్మిట్ ఇస్తారట అంటే పర్మిట్ కావాలని దరఖాస్తు ఏ ఆరు మాసాల సమయమో పడుతుంది కొన్ని ప్రాంతాలలో పంటలు లేక రైతులు తమ పట్టా భూములలోని పుల్లలనైనా అమ్ముకొని జీవించాలంటే దానికికూడా ఆటంకం కలిగిస్తున్నారు రైతులు తమ పట్టా భూములలోని పుల్లఅమ్ముకోవడానికి పర్మిట్లు ఇవ్వడానికి వెంటనే action తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి రామదేవ్ (హైకోర్ట్) అధ్యక్షా, అగ్రికల్చరు మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ ఒక విషయం తమదృష్టికి తీసుకురాదలచుకున్నాను ఆహారధాన్యాల ధరలు twin cities లో పెరగడంవల్ల ఇక్కడ ప్రజలకు చాలాబాధ కలుగుతున్నది చాలా యిబ్బందులు పడుతున్నారు రెండు మాసాలలో బస్తాకు రూ 15 లు చొప్పున పెరిగాయి Pulses 40 to 50 per cent పెరిగాయి దానిని తగ్గించి— ధరల raise ను అరికట్టడానికి strict-measures adopt చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ situation ను base చేయడానికి ఎన్నో measures ఉన్నాయి ప్రభుత్వం Consumers' Co-operative Societies ను ఏర్పాటుచేసి Fair Price Shops ను స్థాపించి ఈ situation ను ease చేయడానికి ప్రయత్నం చేస్తారని, నాలుగైదు సంవత్సరాలుగా మునిసిపల్ కార్పరేషన్‌వారు కొన్ని fair price shops నడుపుతున్నారు, వాటిలో కొన్ని లోపాలు ఉండిఉండవచ్చును మినిస్టరుగారు ఒక ఆర్డరు వేసారు సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు నుంచి కార్పరేషనుకు ఒక లెటర్ పోయింది అందులో—

It has been ordered by the Minister for Agriculture today that 41 fair price shops in Hyderabad City and 14 in Secunderabad city may be run by the Municipal Corporation of Hyderabad for sometime and if they are running satisfactorily, their continuance may be considered and recommended to the Board sufficiently in advance of the last day, i.e , 21-12-1963

ఈవిధంగా ఆదేశించారు కార్పరేషన్‌వారు హైదరాబాదులో 64, సికిందరాబాదులో 14 డిపోలు నడుపుతుండిరి వాటిని హైదరాబాదులో 41, సికిందరాబాదులో 14— మొత్తం 55 నడుపవలసిందని ప్రభుత్వం ఆదేశించింది లోపాలుండవచ్చును హైదరాబాదు సిటీ శాసనసభ్యులు మంత్రిగారిని కలిసినపుడు కొన్నిలోపాలు point out చేశారు వాటిని సరిదిద్దుకోవాలని కార్పరేషన్ వారు decide చేసారుకూడా కార్పరేషన్ fair price shops licensing and marketing committee ఒకటి ఉంది కొంతమంది మెంబర్లు మేయరుతోసహా మంత్రిగారిని కలిసారు మేయరుగారి నోటితో కమిటీ చెప్పింది ఏమిటంటే—

"The Corporation should provide its own funds for purchase of food grains The corporation should over-

haul the entire existing machinery which proved insufficient and corrupt, immediate and proper steps should be taken to rectify these defects whenever found."

ఈరకంగా నిర్ణయంచేసుకుని ప్రభుత్వానికి తెలిపారు. వారుకూడా తయారుగా ఉన్నారు వారు చెప్పింది ఏమిటంటే—

'In this connection I may state that all the fair price shop keepers are required to pay security of deposit of Rs 200 for each shop and to execute agreements with the Civil Supplies It has further been decided that a consolidated deposit may be taken at Rs 500 for all these fair price shops run by Municipal Corporation I am to request you to arrange for deposit of the above sum in the shape of National Savings" etc

Satisfactory గా నడపడానికి కావలసిన ప్రొవిజన్సు సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారు సప్లై చేయాలని కోరుతున్నాను వాటివల్ల ప్రజలలోని low, middle income groups కు relief దొరుకుతుంది ఇప్పుడు కలుగుతున్న యిబ్బందులు కొంతవరకు తగ్గుతాయని నా అభిప్రాయం ఏమైనా conditions ప్రభుత్వం చెబితే కార్పొరేషన్‌వారు fulfil చేయడానికి సిద్ధంగా ఉన్నారు 10-2-64న పోయిన లెటర్‌లో 31-3-64 నుంచి అన్ని shops ఆపివేయాలని decision intimate చేసారు వారు చెప్పింది ఏమిటంటే—

"I may also state that arrangements will be made for the supply of rice to feed fair price shops on indents from you after remittance of the cost of the rice I am however to invite your attention in this connection to the Board's references wherein you are requested for the remittance of the requisite deposit and execute agreement with the Civil Supplies Department

నిన్ననే వారితో నేను మాట్లాడాను వారు తయారుగా ఉన్నారు

It is not mandatory on the part of the Corporation to run these fair price shops. Out of good intentions to relieve the suffering people from the rise in prices .

వారికి తోడ్పడాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులైన వ్యవసాయశాఖామంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండ్సును నేను బలపరచలేక పోయినందుకు విచారిస్తున్నాను. అగ్రికల్చరు డిపార్టుమెంటులోను, Animal Husbandry Department లోను నిపుణులైనవారు డైరెక్టర్లు, డిప్యూటీ డైరక్టర్లు అనేకమంది ఉన్నప్పటికీ పల్లెటూళ్ళలో వ్యవసాయం చాలా దెబ్బతింటోందనే విషయం గ్రహించక పోవడం శోచనీయం. మన రాష్ట్రంలో వ్యవసాయ శాఖ చాలా రోజులుగా పని చేయలేదు, ఇతర దేశాలలో వ్యవసాయానికిఉన్న ప్రాముఖ్యత మనకు తెలియనిది కాదు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తెలంగాణాలో వ్యవసాయం చాలా వెనుక బడిఉందనే విషయం స్పష్టం వ్యవసాయం పెంపొందించాలని ప్రయత్నం చేస్తున్నాము

కాని ఈ ప్రయత్నాలలో మంత్రిగారు వారికి కావలసిన డబ్బు కేటాయించి బడ్జెట్టు ద్వారా కానీయండి సెంట్రలు గవర్నమెంటుద్వారా కానీయండి ప్రయత్నంచేసి తీసుకురావటంలో ధైర్య సాహసాలను చూపినట్టు కనపడడంలేదు ఒకవిషయం మనవిచేస్తున్నాను మనకి వ్యవసాయంలో ఫీల్డు ఉంది Poultryలో field ఉంది కాని రైతులను educate చేసే సాధనాలు మనదగ్గర చాలాతక్కువ ఎన్ని ప్రయత్నాలు చేయండి అందరికీ ట్రాక్టర్సు సప్లై చేయలేము అందరికీ ఆధునిక వ్యవసాయ పనిముట్లను మనం అందించలేని పరిస్థితిలో మనం ఉన్నాం కాని ఏనాటికైనా ఉన్నవారికి education యిప్పించడం మాత్రం చాలా అవసరం దానికొరకు Animal Husbandry Department, వ్యవసాయశాఖల ద్వారా ఎగ్జిబిషను ప్రదర్శనలు గ్రామస్థాయిలో జరగాలి ఎంతవరకు జరిపించరో అంతవరకు వ్యవసాయం వృద్ధికాదని మనవిచేస్తున్నాను చాల బాధాకరమైన విచారకరమైన విషయం మరొకటి చెబుతున్నాను గ్రామ గ్రామాన compost pits త్రవ్వి పెట్టినారు కావలసినంత భూమి దానికొరకు కేటాయించి pits త్రవ్వించినాము, కాని ఒక రైతుకూడా సక్రమ పద్ధతిలో కంపోస్టు ఎరువును తయారుచేసిన పాపాన పోలేదు చాల విచారకరం శాసన సభ్యులకు డిపార్టు మెంటువారికి సిగ్గుచేటయిన విషయమని మనవిచేస్తున్నాను దానికి కారణం ప్రదర్శనలు ఎక్కువ చూపించకపోవడం ఆవిధముగా రైతులను educate చేయక పోవడంతప్ప మరేమీకాదు Poultry విషయమా? ఇంటింటా ఒకటుంది. Poultry జబ్బులులేవని అన్ని జబ్బులను అరికట్టజాలుతున్నామని ఎగ్జిబిషను గ్రవుండ్సులో బహుమతులు పంచిపెడుతూ మంత్రిగారు చెప్పారు Poultry farms ఉన్నచోటనేగాని ఇతరచోట్ల vaccination ఉండాలని అనుకుంటున్నాను

ఏమాత్రం లేదు గత సంవత్సరంకూడా సూచనలు చేసినాను Poultry పెద్ద ఇండస్ట్రీగా న్యూట్రిషన్ ప్రోగ్రాంగా తీసుకున్నప్పుడు దానికి అన్ని విధాలైన సదుపాయాలు చేయాలి అని మనవిచేశాను వ్యవసాయ శాఖామాత్యులు చిత్తగించాలి అది చేయకపోతే Poultry Advisory Boards యిక్కడ ఎన్ని విషయాలు చెప్పినా చక్కపడదు Poultry అభివృద్ధి కావాలంటే రాష్ట్రంలో గ్రామస్థాయిలో 20 మైళ్ళకు ఒక Compounderను తప్పని సరిగా ఏర్పాటు చేయాలి Compounder disease ని control చేసే ఆలోచనలో ఉంటాడు ప్రజలను educate చేస్తూంటాడు, Vaccinate చేస్తూంటాడు బ్లాకులెవెలులో వెటరినరీ ఇనస్పెక్టరు, వెటర్నరి ఆఫీసరు ఉంటే ప్రజల అందుబాటులో ఉంటారు అది కానంతవరకు యిది ఉపయోగపడదని మనవిచేస్తున్నాను. వ్యవసాయ శాఖామాత్యులు అధికాహారోత్పత్తి గురించి తమ స్టేటుమెంటులో చెప్పారు మిర్చి పంట విషయం చెప్పకపోవడం విచారకరంగా ఉంది ఆంధ్రప్రదేశ్‌లో మెట్టసాగు భూములను విడిచిపెట్టి మిగతా చోట్ల ఆహార ధాన్యాలతోపాటు మిర్చిపంట అధికోత్పత్తిగా మనం సాధించే అవకాశాలు ఉండికూడా దానిగురించి మంత్రిగారు చిన్నచూపు చూచారు కారణం తెలియలేదు స్టేటుమెంటులో మిర్చిగురించి ప్రత్యేక శ్రద్ధ చూపలేదు Dry farm ద్వారాగాని wet farm ద్వారాగాని మిర్చిపంటను వాణిజ్యపంటగా రూపొందించే అవకాశం ఉంది రైతుకు కేవలం ఆహారధాన్యాలతో సరిపడదు వారికి డబ్బు కావాలంటే మిర్చి అభివృద్ధి కావాలని మనవిచేస్తున్నాను Animal husbandry విషయంలో పశువుల వ్యాధులు, పశువుల అభివృద్ధి, కృత్రిమ పద్ధతులద్వారా breeding గురించి ప్రదర్శనలు చేయనంతవరకు educate చేయజాలము రైతులకు అందుబాటులో ఉండవు త్వరలో నిర్ణయాలు తీసుకొని films తీసి గ్రామగ్రామాన ప్రచారం చేయాలని మనవి చేస్తున్నాను ఫిషరీస్ డిపార్టుమెంటులో సక్రమంగా పని జరగకపోవడం విచారకరం నూతులు ఉన్నాయి చెరువులున్నాయి మంచి విత్తనాలు లేవు మంచి విత్తనం ఏదో కోగెలద్వారా లేక కృత్రిమ పద్ధతులద్వారా పెంపొందించాలంటే చాలా కష్టమైన విషయం కదా ఇవ్వాళ ఒకచోట ఉత్పత్తిలో లక్షల కొలది గ్రుడ్లు ఒకేసారి పెడతాయి రాష్ట్రంఅంతటికీ వెంటనేపంపించే అవకాశం ఉంది అటువంటి కార్యక్రమం సక్రమంగా జరగకపోవడం విచారకరం అడవులు క్షీణించిపోతున్నవనే సంశయం కలుగుతోంది లంచగొండితనం అరికట్టడానికి ఇతరచోట్ల విజయవంతం అవుతుందేమో గాని అటవీశాఖలో విఫలం అవుతుందనే సంశయం కలుగుతోంది ఆది అటవీశాఖ తప్పుకాదు రైతులతప్పు అనిపిస్తోంది

రైతులకు కట్టె అవసరం, అడవికి పోవడం అవసరం, గొర్రెలను మేపడం అవసరం కాబట్టి తప్పనిసరిగా ఆఫీసర్లను కరప్టు చేస్తూంటారు చిన్న ఆఫీసర్లు వాచ్ మన్, గార్డులకు ఎక్కువ వేతనం యిచ్చి కరప్షన్ కాకుండా చేస్తే అటవీసంపద అభివృద్ధి చేయడానికి అవకాశం వుంది అది ఒక క్షేమమార్గం కనిపిస్తోంది గార్డులు చాల తక్కువగా ఉన్నారు రైతులు ఎక్కువ, కట్టెల అవసరం ఎక్కువ, దొంగతనాలు చేసేవారు ఎక్కువ, కాని గార్డులు తక్కువ కాబట్టి గార్డులను ఎక్కువ చేయవలసి ఉంటుంది రూరల్ యూనివర్సిటీ బిల్లు సందర్భంలో మంత్రిగారితో మనవిచేశాను కేవలం బిల్లుతీరుగా ఉండకూడదు గ్రామస్థాయిలో వ్యవసాయాన్ని పెంపొందించి సహాయపడాలి, యూనివర్సిటీ డిగ్రీలు తీసుకోవడంతో సరిపోదు ఏ spirit తో రూరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారో ఆ spirit పూర్తిగా పల్లెటూర్లకు సహాయపడేటట్లు లాభపడేటట్లు personnelను తయారు చేయాలని మనవిచేస్తున్నాను Green manures గురించి దాని టెక్నిక్ గురించి చాల విషయాలు విన్నాము రసాయనిక ఎరువులు వాడిన తరువాత organic matter లేకపోతే భూములు చెడిపోతాయని తమకుతెలుసును, నాకు తెలుసును కాని రైతులకు తెలుసునా ? కేవలం రసాయనిక ఎరువులు వాడుతూ organic matter లేకుండా ఉంచే భూముల స్థితిగతులు ఏమవుతాయి ? అందుకు మనం ప్రజలను educate చేయాలి Educate చేయడంకోసం ప్రభుత్వం ఎంతడబ్బు కేటాయించినా ప్రజలలో మనం ఎంత personnel పంపించినా అంత తక్కువని అనుకుంటాను అధ్యక్షా మహాశయా, ఇతర దేశాలలో వ్యవసాయంలో అభివృద్ధి జరిగిన అనేకమైన సాధనాలను మనదేశంలో ప్రజల అందుబాటులో ఉండేటట్లు exhibit చేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను

(The bell was rung for quorum)

శ్రీ వి రామారావు అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన నాలుగు డిమాండ్లను నేను బలపరుస్తున్నాను పశుసంపత్తి కొంత విచారిస్తే మన రాష్ట్రంలో పశుసంపత్తి దేశంలో నాలుగవ స్థానం వహించియున్నది ఏ దేశంలో పశుసంపద, అటవీసంపద ఎక్కువగా ఉంటుందో అక్కడ వ్యవసాయ సంపద ఎక్కువగా ఉంటుంది, మన రాష్ట్రంలో అన్నీ ఉన్నాయి ఖనిజ సంపద, వృక్ష సంపద, పశుసంపద, man power ఉన్నాయి. మన రాష్ట్ర సౌభాగ్యానికి కావలసిన resources అన్నీ ఉన్నాయి అయితే ఈనాడు మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు చాలా ఆర్థికమైన బడ్జెటు అని నేను సగర్వంగా చెబుతున్నాను

ఈనాడు పశుజాతి ఇతరదేశాల పశువులవలె బలంగా లేవు. అయినా మనరాష్ట్రం నుండికూడా ఎంతోమంది experts foreign countries కి పోయి పశుజాతిని చూసివస్తున్నారు అటువంటి పశుజాతిని ఇక్కడకూడా తీసుకొని రావడానికి ఎందుకు ప్రయత్నం చేయడంలేదు ? Foreign Countriesలో ఒకఆవు రోజుకు 20-25 శేర్ల పాలుయిస్తే మనదేశంలోని ఆవు 4-5 శేర్ల పాలు యీ ప్రకారంగా యిస్తున్నది

మన రాష్ట్రములో పశుజాతికి వున్నంత భూమి హరిజనజాతికి కూడలేదు టెక్నో ఎకనామిక్ సర్వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే గ్రంథములో పశువు ఒక్కింటికి 3/4 th ఎకరాకు భూమి వున్నట్లు వ్రాయబడింది ఇన్ని ఎకరాల భూమి పశువులకు కేటాయించినప్పటికి ఎందుకు అభివృద్ధి కావడము లేదో అర్థము కావడము లేదు మానవుడు బ్రతికి వున్నప్పుడే విలువ పశువు బ్రతికినా చచ్చినా విలువ వుంటుంది పశువుయొక్క గోరు మొదలు వెంట్రుకవరకు సంఘానికి ఉపయోగపడుతుంది పశు చర్మమువల్ల సంవత్సరానికి 6 కోట్లు రూపాయలు లాభము వుంటున్నది అందువల్ల పశువులను అభివృద్ధి చేయడము అవసరము ఇక పశువు మోసినంత బరువు ఏ మెషీను మోయడము లేదు ఈనాడు ఎగుమతులు, దిగుమతులు స్టీమర్సు, రైళ్ళు, బస్సులద్వారా జరుగుతున్నవి కాని పశువు మోసినంత బరువు ఏ మెషీను మోయడము లేదు ఇక పాలు జంటనగరాలలో సప్లై అవుతున్నవి కంటోన్మెంటు ఏరియాలో ఒకలక్ష జనాభా వుంది అక్కడకు ఈ పాలసప్లై extend కాలేదు వారు చాల బాధపడుతున్నారు అందుచేత ఆ ఏరియాకుకూడ ఈ పాల సప్లైని extend చేయాలని కోరుతున్నాను ఇక హరిజనులకు, పేదవారికి లక్షల ఎకరాలు పంచిపెట్టాము అని రికార్డులలో వుంటుంది పంచిపెట్టడం మాత్రము నిజము కాని ఈ భూములు సాగుకు వీలుగా రాలేదని చెబుతున్నాను వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే దానికి కారణము లక్షల ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలముగా తయారయితే వారిఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది, Subsidy wells బాగుపడినవారికే దొరుకుతున్నవి కాని పేదవారికి దొరుకడము లేదు పంచాయితీ సమితిలు, జిల్లా పరిషత్తుల ద్వారా ఇచ్చే అగ్రికల్చర్ లోన్సుగాని గ్రాంట్సుగాని అగ్రికల్చర్ డిపార్టుమెంటు కేటాయించి అమలు చేయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను Animal Husbandry Department hide flaying Centres ని కృష్ణాజిల్లాలో start చేయబోతున్నట్లు రిపోర్టులో వుంది ఈ flaying centres కి 1963-64 బడ్జెటులో కేటాయించినట్లుగా వుంది, అది ఇంకా అమలులోకి రాలేదు ఈ

సంవత్సరము పెడతామని అంటున్నారు ఆ స్కీముయొక్క వివరాలు మంత్రి గారు వారి సమాధానములో చెప్పగలరని ఆశిస్తున్నాను సైంటిఫిక్ బేసిస్‌పైన మన రాష్ట్రములో చర్మము తీయడము లేదు Leather experts కావలసి వుంటుంది Technical and scientific methods పైన పశువులనుంచి చర్మము తీసినట్లయితే చాల లాభము వుంటుంది ఈ విషయాలన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని తగు సహాయము చేయగలరని ఆశిస్తూన్నాను

శ్రీ సి బాలిరెడ్డి (పులివెందల) అధ్యక్షా, వ్యవసాయ అభివృద్ధికి మన దేశములో ప్రణాళిక ఖర్చులోని నాల్గవ భాగము ఖర్చుపెడుతున్నట్లు తోస్తున్నది అన్నింటికన్న వ్యవసాయము ముఖ్యమైనది వ్యవసాయ పోర్టుఫోలియోను ముఖ్య మంత్రిగారు తీసుకొంటే బాగుంటుందేమో అని ఆమధ్య నేను ఒక ప్రశ్న వేశాను అయితే నేను బలరామరెడ్డిగారికి వ్యతిరేకిననికాదు ఆయన సరిగా చేయలేదని కాదు ప్రధానమంత్రి ఒకసారి చెప్పారు ఇది ముఖ్యమైన పోర్టిఫోలియో కాబట్టి ముఖ్యమంత్రి తీసుకొంటే కొంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధిచేసేదానికి వీలుం టుందని ప్రధానిచేసిన సూచననే నేను సూచించివుంటే అది administrative matter అని కొట్టివేశారు చాల సంతోషము వేరేమంత్రి వుండకూడదని నా అభిప్రాయము కాదు తప్పకుండా వుండవలసినదే మొదటి ప్రణాళిక కాల ములో ఆంధ్రదేశములో పండిన పంట చాలతక్కువ అని లెక్కలు చూపించారు రెండవ ప్రణాళిక కాలములో ఇంకా తగ్గిపోయినది 3వ ప్రణాళిక కాలములో వ్యవసాయములో ముందుకు వస్తాము అని అంకెలనుబట్టి తెలుస్తున్నది ఆంధ్ర దేశము అన్నపూర్ణ అని పేరుపొందినది ఆంధ్రదేశములో మంచి సారవంతమైన భూములున్నవి 1960-61 income of Andhra Pradesh was 59% as against 48% to the national income of India దీనిలో కొద్దిగా ముందుగా కన్పిస్తున్నాము

"Economy of Andhra Pradesh being comparatively more dependent on agriculture than that of India it is depressing to note that the rise in income from the agriculture sector during the plan period 50-51 has been 24% as against the rise of 36% in all-India which by itself affords a telling commentary on agricultural policies" అని వ్రాశారు

మనము వేసిన ప్రణాళికలన్నీ సరిగా లేవని అనుకొంటాము మన పల్లెలలో కరణాలు, రెడ్లు వున్నారు వారికి ఎన్నోపనులు ఒకప్రక్క వారికి జీతాలు

తక్కువ అని ఆందోళన చేస్తున్నారు వారికి ఎన్నో పనులుండుటచేత సకాలములో సక్రమముగా ఏపని చేయలేకపోతున్నారు ఉదాహరణకు ఓటర్సు లిస్టులో కొత్తగా ఓటర్సుగా అర్హులైన వారిని నమోదు చేయడము జరుగలేదు

మా బ్లాకులో విత్తనాలు ఇచ్చామంటూరు సౌకర్యాలను కలుగ చేశామంటారు ఆ లెక్కలు తయారు చేయటంలో పొరపాటు పడుతున్నారని మనవి చేస్తున్నాను మనం ఇప్పుడు మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉన్నాము. ప్రతి దానిలోనూ తరుగు కన్పిస్తున్నట్లే భూములు సత్తువలో కూడ తరుగు వస్తున్నది. ఆలిండియా లెవెల్‌లో మనం రాష్ట్రంలోనే ఎక్కువ సత్తువ పోతున్నట్లు కనిపిస్తున్నది మన రాష్ట్రంలో 188.23 ఉంటే ఆలిండియా 187 21 వుంది. ఒక్క పర్సెంటు ఎక్కువగా ఉండటం సంతోషం ఎగ్రికల్చర్‌లో మనం పెట్టిన ఖర్చు అంతా వృధా అయింది. ఏమీ అభివృద్ధి లేదు కనుక కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను మనం ఎక్కువగా ఉత్పత్తి చేయాలనుకొన్నప్పుడు ఎక్కువ భూమి వుండాలి. ఎక్కువ ఎరువులు కావాలి రైతులు ఉత్సాహము కల్గించడానికి వారు పండించే పంటకు సరైన ధర ఉండాలి ఇండస్ట్రీస్‌కు, ట్రాన్స్‌పోర్టుకు మాదిరి ఎగ్రికల్చర్‌కు కూడ ఒక కార్పొరేషన్ పెట్టి ఈ కార్పొరేషన్ ద్వారా రైతులకు కావలసిన సదుపాయాలు చేస్తామని, ఫలానా ధరకు కొంటామని వారికి హామీ ఇచ్చి, తను పండించే పంటను తాము తీసుకొంటామని చెప్పి ఆ విధంగా ఒక కార్పొరేషన్ వ్యవసాయానికి సంబంధించి ఒకటి ఏర్పాటు చేయటం మంచిదని మనవిచేస్తున్నాను వారికి క్రెడిట్ ఫెసిలిటీస్, క్రాప్ ఇన్‌ష్యూరెన్స్ మొదలైన సౌకర్యాలు కల్పించాలి రెండు వేల రూపాయలు పెట్టి పశువులు కొంటే అవి ఏ తెగుళ్ళ వల్ల కాని చనిపోతే వాడి జీవితమే పోయినట్లవుతుంది అతని ఆస్తి అంతా పోయినట్లే కనుక పశువుల ఇన్‌ష్యూరెన్స్ కూడా ఏర్పాటు చేసి రైతులకు ఆ భయం కూడా లేకుండా చేయాలి రైతుకు కావలసిన వస్తువులన్నీ చౌక ధరలకు లభ్యమయ్యేటట్లు చూడాలి

"Establishment of agricultural workshop at the taluk level, the strengthening of credit cooperatives by the inclusion of all farm families and the introduction of crop loan system as a measure of adequate financial backing to the intensive agricultural production programme, evolution of a broad crop plan for each zone, reorganisation of animal husbandry service to improve the breed of the cattle for the

dairy and drought purposes - promotion of subsidiary occupation such as poultry farming—ఇవన్నీ చేస్తున్నారు కాని చాలటం లేదు కష్ట కాలంలో దేశాన్ని ఆదుకొనే వాడు రైతు కాబట్టి అతనికి కావలసిన సదుపాయాలన్నీ కలుగచేస్తేనే ఎగ్రికల్చర్‌కు కేటాయించిన డబ్బు వృథా కాకుండా ఉంటుంది కనుక అతనికి కావలసిన అన్ని సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎస్ శింగయ్య (అమ్మనబ్రోలు) అధ్యక్షా, ఆంధ్ర దేశంలోని మెట్ట ప్రాంతాలలో పొగాకు పంట ప్రధానమయినదనేది అందరికీ గుర్తెరిగిన విషయమే ఇది రైతులకు, కూలీలకు మధ్య తరగతి వ్యాపారులకు పని కల్పించటం, ఆర్థిక స్థోమత కల్పించటమే గాక ఈ పంట ద్వారా కోట్ల కొలదీ రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకం ద్వారా పెడుతున్నది మన ప్రాజెక్టులకు, పరిశ్రమలకు కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని పొగాకు పంట చేకూర్చి పెడుతున్నదనేది నిర్వివాదాంశం, పొగాకు పంట గురించి మన ఆర్థిక మంత్రిగారు ప్రశ్నోత్తరాల సమయంలో క్రెడిట్ లేదు, పరపతి సౌకర్యాలు కల్గించలేకపోతున్నాము అని చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో నాట్ల సమయం లో క్యూరింగ్ సమయంలో రైతు కొనుక్కొనే బొగ్గు కట్టె మొదలైన వస్తువుల ధరలు కొనబోతే కొరివి అన్నట్లుగా తయారవుతున్నాయి మంత్రిగారు తమ డిమాండులో జింకు రేకులు వగైరా అందించలేకపోతున్నాము, 7 330 లక్షల టన్నులను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే వారు 2 31 టన్నులు మాత్రమే సప్లయి చేశారని చెప్పారు గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి పోల్చి చూస్తే కొత్త బ్యారేజ్ కట్టుకోవాలన్నా, పాత వాటిని రిపేరు చేసుకోవాలన్నా గత సంవత్సరం రూపాయి పావలాకు అడుగు జింకు రేకు దొరికితే ఈసంవత్సరం అడుగు రెండున్నర రూపాయల వరకూ ఉంది మణుగు 15 రూపాయలున్న వస్తువు ఈ సంవత్సరం 28 రూపాయల వరకూ పెరిగింది గత సంవత్సరం రైతు ఉత్పత్తి చేసిన పొగాకు పుట్టి 800, 880 రూపాయలకు అమ్మితే ఈ సంవత్సరం గుత్త వ్యాపారస్థులందరూ సమావేశం జరిపి రైతులు ఇబ్బంది పడే విధంగా కారుచౌక ధరకు పొగాకు కాజేయాలని నిర్ణయించి పుట్టి 500, 600 రూపాయలకు కొనేటట్లున్నారు లో గ్రేడ్ పుట్టి 25 రూపాయలకు కొనటం జరుగుతున్నది పొగాకు పండించే రైతులకు సరైన సౌకర్యాలు కలుగజేయలేకపోతున్నాము. వారికి కావలసిన జింకు రేకులు సప్లయి చేయలేకపోతు

న్నాము, అందువల్ల వడ్డీ వ్యాపారులు వారిని దోపిడి చేస్తున్నారు క్యూరింగ్ చేయటానికి బొగ్గు ఎక్కువ ధరకు కొనుక్కోవలసి వస్తున్నది అన్ని ఖర్చులు కలుపుకొని క్యూరింగ్‌కు 170 రూపాయిలు అవుతున్నది

ఇదంతామనం చూచినపుడు యీవాళ దాదాపు పొగాకు పండించే రైతులలో ముప్పాతికవంతులు డెల్ క్రెస్ట్, హెక్స్ వగైరా రకాల పొగాకులే పండిస్తున్నారు అవి మేలు రకములైనవని ప్రభుత్వ పరిశోధనలవల్ల కూడ తేలింది నేను చెప్పినదేకాదు నిజముగాకూడ పత్రికలలో చెప్పబడినది అటువంటప్పుడు అక్కడికి వెళ్ళేటప్పటికి గుత్త వ్యాపారులు ఏమి చెబుతున్నారు మీరు సరైన పొగాకును పండించడంలేదు, గ్రేడ్ చేయడంలేదు, అందువల్ల మేము సరైన ధరలు యివ్వలేకపోతున్నామని అక్కడ చెబుతున్నారు మన వ్యవసాయశాఖ, ఇచ్చే రిపోర్టులో ఈవిధంగా చెబుతున్నారు అయితే ఎవరిమాట నిజం వ్యవసాయశాఖ చెబుతున్నది correct రైతాంగంకూడ మంచి పొగాకు, నాణ్యమైన పొగాకు ఎక్కువ పండించి ఎక్కువ ప్రతిఫలాన్ని పొందాలనే చూస్తున్నది . ఈనాడు పెరుగుతున్న ధరవరలతో తమ ఆర్థిక స్తోమత తన కుటుంబ అవసరాలు తన బిడ్డల చదువుసంధ్యలు మళ్ళీ తను వ్యవసాయం సాగించాలంటే ఆయనకు ఎక్కువ రావాలి, ఎక్కువ దిగుబడి రావాలి, నాణ్యం రావాలి, అదేవిధంగా రైతాంగం ఆలోచిస్తున్నది అది వాస్తవంగా పండిస్తున్నది కూడ కాని యీ పొగాకు మార్కెటును కంట్రోలు చేస్తున్నది మాత్రం మనకు స్వరాజ్యం వచ్చినా మనకు స్వతంత్ర ప్రభుత్వం ఏర్పడ్డా మాత్రం ఇది గుత్త వ్యాపారులు control చేస్తున్నారు ILTD National వగైరా కంపెనీలన్నమాట మాకళ్ళఎదుటనే రైతాంగం కళ్ళ ఎదుటనే, ఇది కాంగ్రెస్ శాసన సభ్యులనుగాని, పొగాకు రైతులనుగాని, వారి బంధువులను గాని, వారితో సంబంధం ఉన్నవారిని గాని, విచారించిన ఇది స్పష్టంగా చెబుతారన్నమాట ఇప్పుడు non-area అని, area అని రెండు రకాలుగా విభజించి కొంత రైతాంగానికి తక్కువ ఇస్తున్నారు సరే area ప్రాంతములు తీసుకుందాము ఒంగోలు తాలూకాలో టంగుటూరు ఏరియాలో కారుమంచి, నిడమానూరు అనే గ్రామాలున్నాయి అక్కడ రైతాంగాన్నికూడ నేను విచారించాను కారుమంచి రైతాంగానికి ఒక్కనికి క్వింటాల్‌కు వచ్చి 340, 320 వస్తే, అదేగ్రామంలో వచ్చిన పొగాకును ఇది యీ ఊరిదికానట్లుంటే, ఇది పచ్చగా లేనట్లున్నదే, ఇది ఇంకో విత్తనానిదైనట్లున్నదే అని చెప్పి రు 250, 240 క్వింటాల్ రేట్ యిచ్చి కాతేయడం ఇదంతా రైతాంగం చూచి నవ్వుడు మొట్టమొదట అనుకున్నారు ఏదో సరైన ఆకు రాలేదు, సరైన దిగుబడి

లేదు అందువల్ల ఇట్లా చేస్తున్నారని చెప్పి, అందువల్ల మొత్తం area లో, non-area లో అన్ని చోట్ల ఇదేవిధంగా తక్కువ రేట్లను, తక్కువ ధరలకు కారుచౌకకు ఇదిపదో కన్నంవేసి కేటాయించడంకాకు కళ్ళతో చూస్తున్నప్పటికిని జేబులు కొట్టి కాజేసి, రైల్వేలో ఇంకోచోటను, ఇంకోచోటను కాజేసే పద్ధతులలో మాత్రం యీ పొగాకు రైతాంగం యీవిధంగా దోపిడి చేయబడుతున్నారు అటువంటిస్థితిలో ఇది విదేశమారకాన్ని ఇస్తున్నది మన రాష్ట్రానికి, కేంద్ర ప్రభుత్వానికి excise సుంకాలను ఇస్తున్నది అటువంటిదానికి మనం చాల శ్రద్ధపుచ్చుకొని, ఆలోచించి సరైన పద్ధతిలోనే వీటికికూడ కనీసధరలు ఏర్పాటు చేయకపోతేమాత్రం ఇది చాల నష్టం, కష్టములతో కూడుకున్నదనేది నేను ప్రభుత్వానికి మీద్వారా మనవిచేస్తున్నాను ఇదిఅచ్చంగా రైతాంగానికి సంబంధించినదే కాదు, ఇది 6 మాసముల season అన్నమాట నారు మళ్లు, నారు మొక్కలు దగ్గర నుంచి కూలీలకు, అక్కడనుంచి రైతాంగం, నాట్లు కలుపులు, తరువాత grading వగైరా పనులలో అశేష ప్రజానీకానికివి ఆంధ్రలో పనిచెబుతున్నది నిరుద్యోగ నివారణ చేస్తున్నది కనుక దానివిగురించి కూడాను కనీసరేట్ నిర్ణయించాలి మన ప్రభుత్వం ఈనాళ అనేక దేశాలనుంచి అనేక రకాల వస్తువులు దిగుమతి చేసుకుంటున్నాము ఈ దేశాలతో సంబంధం పెట్టుకొని ప్రభుత్వం State Trading Corporation ద్వారాను ఇంకో పద్ధతులలోను ఇటువంటి సందర్భములలో పొగాకు కొనే ఆ దేశాలకు వస్తుమార్పిడి పద్ధతులలో ఎగుమతి చేసే విధంగా ఆలోచించకపోతే మాత్రం ఇది మన ఆంధ్ర రైతాంగాన్ని, పొగాకు రైతాంగాన్ని గాలికి వదలివేసినట్లుగా అవుతుందని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ దామోదరరెడ్డి (షాద్‌నగర్) అధ్యక్షా నేను వ్యవసాయమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్సును హృదయపూర్వకంగా బలపరుస్తూ వ్యవసాయమునుగూర్చి కొద్దిగా చెప్పదలచుకొన్నాను వారి డిమాండులో సాంద్ర వ్యవసాయవిషయం సెలవిచ్చారు పశ్చిమ గోదావరి జిల్లాలో సాంద్ర వ్యవసాయం ప్రారంభించి దాని results మంచిగా వచ్చినాయని మిగతా పది జిల్లాలలో 150 బ్లాకులలో దీనిని ఖారిఫ్ పైరు 1963లో ఆరంభించారు ఆ స్కీములో సకాలంలో వ్యవసాయదారులకు మేలురకమైన విత్తనాలు రసాయనిక ఎరువులు, తెగుళ్ళ మందులు, ఋణ సౌకర్యాలు సాంకేతిక సలహాలు వగైరాలు ఇస్తామని చెప్పికూడ మనవిచేస్తున్నారు కాని practical గా ప్రతి కుటుంబానికి ఒక

plan తయారుచేశారు ఆ plan ఏవిధంగా ఉన్నదంటే కుటుంబానికి ఎన్ని విత్తనాలు అవసరం, ఎంత ఎరువు అవసరం, ఎంత పెట్టుబడి అవసరం, జబ్బులకు మందులు ఎంత అవసరం అనేది ఒక plan తయారైంది కాని ఆ ప్రకారంగా రైతులకు అందించడం లేదు అయితే దానిని అందజేసేదానికి agency Co-operative Department కు వప్పజెప్పినారు Co-operative Department, ఆ Central Bank లు over due అవడంవల్ల Reserve Bank of India వాళ్ళకు అయితే ఈ scheme ఇంత పెద్దఎత్తున ఏదైతే మనం ప్రారంభించినామో అది నష్టపడుతూన్నది మొదటి సంవత్సరం 40% అభివృద్ధిచేయాలని, 2వ సంవత్సరం 70% చేయాలని, 3వ సంవత్సరంలో ఈ స్కీమ్ జయప్రదంగాచేసి మనకు ఆహారకొరత దూరం చేయాలనే ఉద్దేశంతో ఈ స్కీమ్ ప్రవేశపెట్టినాము గానిఇది ఆచరణరూపంలో రైతుకు ఏదైతే ఈయవలసిఉన్నదో అవి సకాలంలో లభించకపోవడంవల్ల యీ స్కీము నష్టపడుతున్నదని నేను సవినయంగా మనవిచేసుకుంటున్నాను అందువల్ల రైతుకు యీ వస్తువులు దొరికేట్లుగా త్వరగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను అటుతరువాత యీ soil conservation విషయంకూడ వారి డిమాండులో సెలవిచ్చారు Soil Conservation మనదేశానికి ముఖ్యమైన విషయం కాని దానిని second plan లో 73 వేల ఎకరాలకే మనం చేయగలిగాము 3rd plan లో దాదాపు 250 వేల ఎకరాలు చేయదలచుకొన్నాము కాని ఆఅవసరం తీరదు అందుగురించి loan రూపంగా ఏదైతే ఇస్తున్నదో— free contour bunding ఎంతవరకు మన దేశంలో కాదో మన ఆహారోత్పత్తి జరగదని సూచిస్తున్నాను అందుగురించి ఇక ఒక national problem కనుక ఈ free contour bunding ను అమలు తెస్తే మన వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని మనవిచేస్తున్నాను ఆటుతర్వాత seed farms తెరిచారు ఈ seed farms అధమ పరిస్థితులలో ఉన్నాయి ఇంతకుపూర్వం ప్రతి బ్లాకులో ఒక seed farm తెరిచినారు కాని అందులో రైతుకు ఏ మేలురకమైన విత్తనాలు రావలసిఉండినా అవి supply చేయలేక పోతున్నాము అందుగురించి ప్రతిబ్లాకులో ఏదైతే seed farms ను ఆరంభించినారో వాటన్నింటిని తొలగించి గవర్నమెంటు కొన్ని seed farmలు మాత్రమే నడుపుతున్నారు. అవికూడా అంతమంచి పరిస్థితులలో లేవు కనుక progressive cultivator కు మంచి సీడ్ ఇచ్చి వారికి కొంచం subsidise చేసినట్లైతే ఆ progressive cultivators యీ seeds రైతులకు సరిపోయేంత ఇస్తారని చెప్పి నేను ఆలోచిస్తున్నాను. ఇంకొక విషయం అధ్యక్షా ఈ Animal

Husbandry విషయంలో యీ milk pilot scheme కూడ ఒకటి ప్రారంభించారు అందులో నా నియోజకవర్గం షాద్‌నగరంలోకూడ ఒక chilling centre కడుతున్నారు అక్కడ అది 10,000 ల లీటర్ల Capacity Centre కాని ఆ Centre ను clean చేయడానికి అక్కడ నీటి సౌకర్యంకొరకు ఒకబావి త్రవ్వుతున్నారు ఆ బావి ఇప్పటివరకు 60 feet లోతు అయినది నీరు రాలేదు అందుచేత అది యింకాలోతు చేస్తూపోతే అంత ఉపయోగకరంగా ఉండదు అందుగురించి దానికి బోరింగ్ చేయిస్తే బహుశః ఆ plant కు సరిపోయినంత నీరు రావచ్చు కనుక ఆ డిపార్టుమెంటువారు ఆ నూతిలో బోరింగ్ చేయించి ఆ plant కు సరిపోయేనీరు చేకూర్చాలని సూచిస్తున్నాను అధ్యక్షా, యీ milk pilot scheme యిప్పుడు city నుండి 30 మైళ్ళ వయామీటర్‌లోనే function చేస్తున్నది ఎప్పుడైతే షాద్‌నగర్‌కు chilling centre ఏర్పాటు చేస్తున్నారో అది జడ్‌చర్లవరకు పొడిగించి ప్రతి 4 మైళ్ళకు ఒక milk collection booth ఏర్పాటుచేసి యీ scheme ను పొడిగించినట్లైతే యీ జంటనగరాలకు పాలు లభిస్తాయి రైతులకుకూడ మేలుచేసినవాళ్ళం అవుతాము

రామచంద్రారెడ్డిగారు రైతులు ఉత్పత్తిచేసే ధాన్యంయొక్క ధరలు విపరీతంగా పెరిగిపోయినాయని చెప్పి వారు చాల బాధపడుతూ సెలవిచ్చినారు కాని రైతుఏదైతే purchase చేస్తున్నాడో దానిధర విపరీతంగా పెరుగుతున్నది కాని ఆ రైతు ఏదైతే వస్తువులు వాడుతున్నాడో వాటి ధరలుకూడ విపరీతంగా పెరుగుతున్నాయని మనం ఒకసారి ఆలోచన చేయవలసి ఉంటుంది రైతుకు అవసరం ఉన్న వస్తువులు—ఇనుము, డీసెల్ ఆయిల్, కెమికల్ ఫెర్టిలైజర్స్, ఇవన్నీ విపరీతంగా ధరలు పెరుగుటచేత ఆ రైతు produce చేసినదానికి ప్రతిఫలం, అధర రాకపోతే అయొక్క వ్యవసాయం కుంటుపడుతుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను నేడు రైతు పరిస్థితి చాల హీన పరిస్థితిలో ఉన్నది పెద్ద వ్యవసాయదారులుకూడ తమయొక్క జీవిత ప్రమాణం పెరిగిపోయినందువల్ల అతడు ఏదైతే ఉత్పత్తిచేస్తున్నాడో అతడు అయొక్క ఖర్చులకు లొంగిపోతున్నాడు అందుగురించి రైతును ప్రోత్సాహం చేయాలంటే, అతడు ఉత్పత్తి చేసే సరుకులకు మంచిధరలు ఉండాలి ఒకవేళ ధరలు అరికట్టాలంటే ఆ రైతు ఏవైతే వాడుతున్నాడో అతడు ఏవైతే consume చేసేటటువంటి goods ఉన్నాయో వాటిధరలుకూడ ప్రభుత్వం అరికట్టే ప్రయత్నం చేయాలని చెబుతూ నేను ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ ఎ. వ. వ్వేశ్వరరావు: అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైనటువంటి subject Agriculture అనడంతోటే ఒక్క వ్యవసాయమేనని అనడానికి వీలు లేదు. అడవి, చేపలు, Animal Husbandry ఇవన్నీ ఆహారానికి సంబంధించి నటువంటివే. ఇతరచోట్ల ఎట్లా ఉన్నా, మన ఆంధ్రదేశంలో మాత్రం అఖండఖ్యాతి గడించినవారికే యీ subject లంగుతుంది. ఇదిచాలా మంచి subject అన్న మాట. ఆంధ్రదేశము పాడిపంటలతోటి గొప్పగా ఉంటుందన్న ప్రతిష్ట కలిగినటువంటిదని మనము వింటూ ఉన్నాము. కాని, యీనాడు ఆంధ్రదేశంలో యీ అన్నపూర్ణ విచ్చలవిడిగా తిరిగే స్థానంలోనే అన్నానికి కరువు అయిపోతున్నది. యీ అన్నపూర్ణ ప్రభావం తగ్గిపోతున్నది. శివ తాండవం ఎక్కువ అయిపోతున్నదని అర్థం అవుతున్నది. ఇందాక శీతయ్యగుప్తగారు, ఉత్పత్తిదారుడు సంతృప్తి పడడం లేదు. వ్యాపారి సంతృప్తి పడడంలేదు, ఎవరు సంతృప్తిపడడంలేదు, న్యాయం జరగడంలేదు అని చెప్పారు. కాని consumer సంగతి వచ్చేటప్పటికి మాట్లాడకుండా గప్‌చిప్పున కూర్చొన్నారు. వారు చెప్తున్నదల్లా, ఉత్పత్తిదారునకు ఎంతవరకు గిట్టుబాటు అవుతున్నది, లేకపోతే వ్యాపారికి ఎంతవరకు లాభము వస్తున్నది అంటున్నారు తప్ప సామాన్యుడికి లాభముప్రశ్న కాదు. ఇది సామాన్యుడికి బ్రతుకు ప్రశ్న అన్నమాట. ముందు బ్రతకడానికి, దేశాన్ని నిలబెట్టడానికి యీ దేశంయొక్క ఔన్నత్యం కోసం కావలసిన minimum calleries of food వస్తుందాలేదా అనేది మొదటిప్రశ్న. తక్కినవన్నీ minor ప్రశ్నలు అన్నమాట. అది మనం దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఆంధ్ర దేశంలో ఆహారానికి కొరత అనేది స్పష్టంగా కనిపిస్తున్నది. అందుకోసం తగినటువంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ధరలు పెరిగినట్లయితే, ఏవిధంగా వ్యవసాయదారునికి ఉపయోగపడుతుంది, producer ఎట్లా సంతృప్తి పడుతున్నాడు, consumer ఎట్లా ఉంటున్నాడు అనే విషయాలు ఇందాకనుంచి వాదములో వస్తున్నాయి. ఒకప్రక్కన opposition వారు ధరలు తగ్గాలని అంటున్నారు, మరొకప్రక్కన ధరలు పెరగాలి రైతులకు ఇచ్చేటటువంటిది అని అంటున్నారని చెప్పుతున్నాము. ఇక్కడ రైతులు అంటె సీతయ్యగుప్తగారిల్లాంటి వారు అని అర్థంకాదు. ఒక ప్రక్కన వ్యాపారం చేసుకొంటూ, రెండవప్రక్కన 40, 50 ఎకరాలు వ్యవసాయం చేసుకొంటూ, మూడవప్రక్కన యీవిధంగా శాసనసభ్యులుగా ఉంటూ, ఇతరవిధాలా remuneration పొందుతూ ఉన్నట్లయితే, అటువంటి రైతులవిషయంగురించి మాట్లాడడం కాదు. వ్యవసాయదారుడు అంటె, కేవలం భూమిని దున్నుకొని దానిమీద వచ్చేదానితో జీవించేటటువంటి వారు

అనేది దృష్టిలో పెట్టుకొన్నట్లయితే, ప్రతి ఒక్కరూ రైతుకాదు చాలామంది రైతు cum business man, cum some other man అన్నమాట అవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, అందరిని వ్యవసాయదారులని అనుకొంటె అర్థంలేదు Entire గా తన జీవితాన్ని అంతా వ్యవసాయంమీద పెట్టి జీవించేటటువంటి అతనికి యీనాడు ఎంత వస్తుంది ఈనాడు అతని స్థితి ఏమిటి అని ఆలోచించవలసి యున్నది, యీనాడు వ్యవసాయదారునికి ఉన్నభూమి ఏ పరిస్థితిలో ఉన్నది, అతని ఆర్థిక స్తోమత ఏమిటి అతని స్థితిగతులు ఏమిటి, అని ఆలోచించినపుడు యీ విషయాలన్నీ దృష్టిలో పెటుకొనే సత్యాగ్రహమని చెప్పుతున్నారన్న మాట ఈ సత్యాగ్రహం అనేది అసలు ఆహారోత్పత్తికోసమే నని మనం అర్థం చేసుకోవలసి యుంటుంది, ఆహారసమస్య పరిష్కారం కావాలంటే, రైతుకు ప్రతిబంధకంగా, ఏమి ఉన్నాయని మనము చూచినట్లయితే, మొట్టమొదటిది శిస్తు బరువుఅని చెప్పవలసి యుంటుంది అది తగ్గితె ఆహారోత్పత్తి ఎక్కువ అవుతుంది రెండవది భూమిమీద అతనికి స్థిరత్వం ఉండాలి స్థిరత్వం లేకపోతే రేపు తనను వెళ్ళగొడతారనే భయము ఉంటుంది కనుక యీరెండు ప్రధానమైన సమస్యలను పరిష్కరించినట్లయితే యీ ఆహారసమస్య పరిష్కారం కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది అందుచేత యీ సత్యాగ్రహాన్ని గాని మరొకదాన్ని గాని కించపరచవలసిన అవసరం లేదు యీ సమస్యను పరిష్కరించడానికి చక్కని మార్గాలు రెండే ఉన్నాయి ఈ subject ను మంత్రిగారు అద్భుతంగా deal చేసి మనదేశాన్ని అన్నపూర్ణగా తయారుచేయడానికి మార్గాలు ఏవి అని ఆలోచించవలసియున్నది అయితే యీ subject successful గా ఉండాలన్నట్లయితే, కొన్ని pre-requisites ఉన్నాయి ఇప్పుడు మంత్రిగారి లెక్కలలో ఆంధ్రదేశంలో 78 లక్షల ఎకరాలు wet ఉన్నదని, మెట్ట ప్రాంతాలు 2 కోట్ల ఎకరాలు ఉన్నాయని అన్నారు వారి లెక్కలు అంగీకరించినా, అంగీకరించకపోయినా, వారి లెక్కప్రకారమే చెప్పుతున్నాను ఎకరాకు 170 రూ లు wet కు కావాలంటే, మెట్టకు 50 రూ లు కావాలని చెపుతున్నారు వారు వ్యవసాయాభివృద్ధిని చేసుకొని పంటను పుష్కలంగా చేసుకోవాలంటే వారికి అప్పులు పుట్టాలి ఎట్లు అవుతుంది దీనికి మార్గంఏమిటి అన్నారు దీనికి ప్రభుత్వ లెక్కల ప్రకారం 80 కోట్ల రూపాయలు కావాలని చెప్పుతున్నారు అయితే యీనాడు అంత అప్పు ఇవ్వగలుగుతామా, ఎంత సహాయం చేస్తున్నామని చూచినట్లయితే, 20, 22 కోట్లు మనకు ఉంటుంది ఇంతమాత్రం మనం ఇచ్చినప్పుడు, పంట బాగా పండలేదని, వ్యవసాయదారుడు బాగా పండించలేదని అడగడంలో

It is gratifying to note that the results are very encouraging In the first Rabi Season itself, increased results of 38% under paddy and 22% under chillies were recorded over the average of the preceeding three years These increases were maintained in the subsequent years During the current year though the main crop of paddy was subjected to heavy rains at crop maturity period, an average yield of 2,296 lb per acre of paddy was recorded as against 1,769 of paddy being the 3 year average yield of paddy prior to the package programme The additional production of rice for the years 1960–61, to 62–63 put togethei over the production of 1957–58 to 1959–60 (after deducting the additional production due to the increase in area during 1960–61 to 1962–63) was recorded at 1,37,107 metric tonnes

In the year 1962-63 observation plots were laid in 40 holdings of farmers scattered all over the dalwa paddy area with the object of the advancing planting rice from February (the local practice) to the first fortnight of January with a view to tide over water scarcity usually experienced towards the end of April and also to increase the area under Second Crop Paddy Balanced fertilizers were applied and pest control measures were adopted at the required period of crop growth in the nursery and main-field The results are encouragidg and showed that an average of 3,540 lb per acre could be obtained and the crop could be harvested in first fortnight of May In the ensuing dalwa paddy season the observation plots in planting dalwa paddy are extended to 125 holdings in the district

With the experience gained on package programme in West Godavari district it is recognised, that it is possi-[illegible] up acre yields of all principal crops consider-

ably within a short period if all the requisities of farmers are provided in time and in easy reach and scientific farming methods are adopted

Package Programme on a Modified Basis in the 10 districts:

With the encouraging results obtained in the Intensive Agricultural District Programme of West Godavari district for the past 3 years and with a view to build up a sizeable reserve of rice and maximise production in other crops as jowar, ragi, maize, sugarcane, groundnut, cotton, bananas and vegetables, a modified package scheme was implemented in the districts of East Godavari, Krishna, Guntur. Nellore, Chittoor, Kurnool, Nizamabad. Warangal, Karimnagar and Mahbubnagar from the khariff season 1963. The quickest way of achieving increased food production is to concentrate way of supply of all agricultural requisities to the cultivators in areas covered by assused irrigation and adequate rainfall

During 1963, the scheme was under implementation in 150 blocks with 40% coverage and during 1964-65 it is proposed to extend the coverage to 70% in these 150 blocks The entire area of the blocks will be covered by the end of the Third Plan.

The scheme aims at the supply of requisites for crop production like improved seed, fertilizers; pesticides credit and technical guidance to individual farmers right in season An amount of Rs lakhs was made available for the cultivators towards subsidy for paddy seed, pesticides, plant production equipment and improved Agricultural implements A sum of Rs 37 25 lakhs was provided towards credit to the cultivators under Intensive Manuring Scheme and taccavi Besides loans were also sanctioned by the Co-operative Central Banks under normal credit limit The question of provision of more liberal credit through the Government of India is under consideration of Government Composite demonstration plots were

raised in all the villages under the programme with package of improved agricultural practices which are very well appreciated by the cultivators The scheme is just gaining momentum and is expected to yield good results

Intensive Dry Farming Scheme in Anantapur and Adilabad districts.

In addition to the implementation of the modified package scheme in the 10 districts of the State with irrigation facilities, it is also programmed to tap the potentialities for additional production in areas of uncertain rainfall in the State duly adopting the improved dry farming practices The intensive dry farming scheme was started in 20 blocks of Anantapur and Adilabad districts during Rabi 1963–64 with Jowar Crop

The following dry farming practices have been evolved for different areas on the basis of results obtained by experimentation which will increase production by 10 to 20 percent in low rainfall areas.

(a) Field bunding
(b) Leveling
(c) Contour cultivation
(d) Strip cropping and mixed cropping.
(e) Deep ploughing once in three years
(f) Application of farmyard manure if possible annually (5 cart-loads per acre)
(g) Line sowing
(h) Wider spacing by dibbling and lower seed rate
(i) Interculture and weeding.

Under the scheme, the following incentives are available to the cultivators.

(i) 50% subsidy on pesticides at Rs. 1,000 per block.

(ii) 50% subsidy on plant protection equipment at Rs 500 per block

(iii) Free distribution of green manure seeds at 540 lb for each block

(iv) Supply of dry farming implements costing

Development Programme of Commercial Crops

Cotton — Cotton is an important commercial crop in the State giving raw material for textile industry To achieve the targetted additional production of 0 85 lakh bales by the end of Third Plan, a co-ordinated cotton development scheme and a package programme in Rice follows of Krishna and Guntur districts are being implemented. The additional production will be achieved by supply of improved seed, fertilizers, pesticides and irrigation facilities under package programme Special quota of 2,000 tonnes of ammonium sulphate is allotted for 1963—64 A quantity of 100 tonnes of sevin, a new insecticide, which controls bollworm is also supplied. It is gratifying to note that the farmers of Krishna and Guntur who are always progressive in farming practices have raised P 216 F, the long staple irrigated cotton over 21,700 acres during this year This achievement has won the appreciation of the Additional Agricultural Commissioner of Government of India, and Secretary, Indian Central Cotton Committee. The cotton now being produced, will feed spinning mills at Tanuku and Chirala It is proposed to increase the area under P 216 F to 50,000 acres by the end of the Third Plan. Sea Island cotton, an extra long stapple cotton variety was introduced under package scheme on a limited scale in 70 acres in Yemmiganur in T B. P area. The results obtained are highly encouraging Yields were recorded up to 2,500 lb. of red cotton valued at Rs 2,500 per acre. A subsidy of Rs.50 per acre towards pest control and Rs 3 per quintal of seed were given under the package programme It is proposed to

extend the area under Sea Island cotton to 500 acres under package programme in 1964–65 As a result of special facilities given to farmers, an additional quantity of 17,000 bales of cotton were produced in 1962–63

Oilseeds —Andhra Pradesh is an important source for production of oilseeds in the country. It ranks first in production of castor and third in groundnut With a view to achieve substantial increase in production of oilseeds, an integrated oilseeds development scheme is functioning The object of this scheme is to achieve a substantial increase in the production of oilseeds by production of nucleus and foundation seeds, intensive propaganda for use of improved seeds, proper inter-cropping, double cropping wherever feasible, adequate manuring, and timely plant protection measures Under this scheme it is proposed to achieve an additional production target of 4 lakh tons, during Third Plan period The target for 1963–64 is 2,26,672 tons and for 1964–65 3,13,011 tons A package programme with the units at Yemmiganur, Kalahasthi and Alampur is being implemented for irrigated groundnut One more package unit for groundnut is proposed to be taken up in 1964–65 in Krishna District An area of 5,000 acres will be covered each year under each unit Incentives such as subsidy of Rs 3 per Maund of Groundnut seed, and Rs 5 towards pesticides per acre given to the farmers An estimated additional production of 7,500 tons will be achieved in 1963–64 and 10,000 tons in 1964–65 due to this scheme It is programmed to implement a package scheme on castor in Nalgonda and Mahbubnagar in 1964–65 Incentives provided are 50 percent subsidy on cost of pesticides and sprayers and 25% subsidy towards cost of bund formers It is programmed to cover 20,000 acres in 1964–65 and it is estimated that an additional production of 2,000 tons of castor will be achieved.

Sugarcane In the year 1963-64 four new development centres have been opened for propagating intensive cultivation of sugarcane at Narsannapet in Srikakulam district, Yellamanchili in Visakhapatnam district, Palacole in West Godavari district and a second centre at Bodhan in Nizamabad district. A scheme to eradicate red rot disease in Tanuku sugar factory area by giving disease free material at subsidised rate was continued at a cost of about Rs 55,000 during the year

During 1964-65, five additional development centres are proposed to be started at Amadalavalasa (Srikakulam district) Narasapatnam (Visakhapatnam district) Pithapuram (East Godavari district), Kovvur (West Godavari district) Zaheerabad (Medak district) In the year 1964-65 it is also proposed to give some material aids to cane cultivators These will be in the form of subsidies for sinking wells, purchasing sprayers and improved agricultural implements like ridge ploughs low lift water pumps, etc, and for laying down all improvements in demonstration plots Middle buster, an equipment for tractor is found useful in opening trenches for planting cane directly in the fields at a low cost of about Rs. 15 to 30 against Rs 100 per acre by manual labour for opening trenches. Demonstration in Krishna district have been very popular with this implement

As a result of intensive sugarcane development in the State, the per acre cane yields could be increased to a phenominal extent The maximum cane yields recorded in the state was 150 5, tons per acre for a thirteenth month (Eksali) crop and is the highest in the world for that duration

Tobacco To raise per acre yields of tobacco, the tobacco Extension Scheme is in operation with the Assistant Tobacco Extension Officers and requisite staff with Headquarters at Guntur and Eluru Under the scheme,

the farmers are educated on use of improved seed, improved cultivation practices, controlling pest and diseases, use of fertilizers, soil analysis and selecting proper soils, control of orbanche, correct methods of curing, crop rotation, etc These improvements are ocularly demonstrated on holdings of farmers With the development of cigarette tobacco in new areas of Warangal, Khammam and Kurnool districts, it is proposed to extend the scheme to these areas also with the existing staff

Khariff and Rabi Campaign :

A sum of Rs 30 lakhs has been provided towards credit for giving spot loans to farmers under Khariff and Rabi campaigns During 1963-64 these seasonal compaigns were limited to the districts of Srikakulam, Visakhapatnam Anantapur, Cuddapah, Hyderabad, Khammam and Nalgonda as the remaining districts were covered by modified package programme or I A D P in West Godavari The scheme is implemented on the lines of package programme and covers twenty villages in a block.

Crop Competitions :

Crop yield competitions on paddy, Jowar, Groundnut, and Sugarcane are being conducted in the State to create healthy rivalry among farmers and thus step up crop production In the year 1962063, the highest acre yields recorded in the State were 4,236 kg in paddy (Yemmiganur, Kurnool district), 1,261 kg in Jowar (Mamidlapalli, Kurnool district), 1,955 kg in groundnut (Kalachetla, Kurnool district) and 129 tonnes, 545 kg in Sugarcane (Bobbili, Srikakulam district) The Chintalapati Bapiraju Memorial Rolling trophy was awarded to Yemmiganur which was adjudged as the best paddy growing village during 1962-63 in the State, since the State prize winner [illegible] hails from this place. During 1964 these com- [illegible] be extended to sweet orange and mango

and State level prizes will be given to the growers who will be participating in the All-India Competitions for these two fruit crops in 1965.

Community Awards:

Awards of Government of India worth Rs 10,000 in the shape of Agricultural implements were given to each district which registered 15 per cent increased production over the average of the preceding three years In Khariff 1960 the districts Adilabad, Cuddapah, West Godavari, Krishna, Srikakulam Chittoor, East Godavari, Nizamabad have won the awards In Rabi in 1960-61 the districts Adilabad, Medak, Mahbubnagar, Guntur, Kurnool, Nalgonda and Nizamabad have won the awards Adilabad district secured 'Rajyakalash' trophy successively in Khariff and Rabi compaigns of 1960-61 for recording highest percentage of increased yield in the State

Fruits and Vegetables:

Fruits and vegetables come under the category of protective foods as they contain vitamins, minerals, and other health promoting substances. There are fourteen research stations and nurseries in the State dealing with fruits, vegetables and betel leaves. In the twin-cities of the capital, there are developmental schemes for vegetables and grape production in home gardens Kitchen garden scheme is being implemented in the twin-cities. Seeds and seedlings worth Re 1, chemical manures for Re 1 and pesticides for Rs 2 are given free of cost along with free technical advice for each garden and 2,500 such kitchen gardens were benefited. Under the grapewine development scheme a subsidy of Rs. 10 per vine not exceeding Rs 100 per individual is given Hyderabad occupied a high place in the grape map of India. It may not be out of place to mention here that Dr G Ram

Koteswar Rao of Hyderabad has been awarded 'Padmasri' during 1964 Republic Day Honours for his pioneering efforts in grape cultivation Farmers and officers of Maharashtra, Rajasthan, Gujarat and Punjab have visited Hyderabad to study the cultivation practices of Anab-e-Shahi It is under consideration of Government to extend the kitchen garden scheme to Kurnool and Visakhapatnam towns at an estimated cost of Rs 3 00 lakhs during 1964-65

Fruit Export Corporation

In order to earn foriegn exchange and also to provide export market for Indian fruits such as bananas, the Government of India have agreed to the setting up of a Fruit Export Corporation and have suggested to the State Governments to subscribe to its share capital This State will subscribe 2½ lakhs cf which 1 lakh will be provided by the State Government and the balance by the Co operative Institutions

Expanded Nutrition Programme :

The expanded Nutrition Programme sponsored under the joint auspices of Government of India, FAO & UNICEF & WHO is being implemented with the objective of the expansion of the production and consumption of the nutritionary valuable foods such as vegetables, fruits, eggs and fish.

The scheme in so far as it relates to Agricultural Department consists of the establishment of school gardens in the selected villages The objectives of school garden programme are

(1) Production and supply of vegetables, and fruits to school children

(2) Educating the school children in growing, vegetables and fruits by 'Learning by doing' technique.

(3) School gardens to serve as demonstration units for the spread of the idea of improved methods of cultivation of fruits and vegetables to Home Gardens

The scheme contemplates establishment of 200 school gardens at the rate of 10 gardens per block in the 20 selected blocks in the State So far 166 school gardens have been established and 173 school teachers and 20 Agricultural Extension Officers were trained in the horticultural aspect of the programme UNICEF proposed to supply 100 oil engines and 200 garden tools under the programme A quantity of 162 tonnes of vegetables and fruits produced from the school gardens were made available for the mid-day meals of the school children under this Scheme. In these school gardens children have been allotted convenient plots for the practical experience and they were attending from preparation of land to harvest of the produce In most of the villages, where these school gardens are established the villagers have evinced keen interest and are attempting to adopt the same pattern of development in establishing their home gardens

Applied Nutrition Programme

The Government of Andhra Pradesh have sanctioned the scheme of Integrated Training Programme in Applied Nutrition for rural areas in the State in Collaboration with the UNICEF, WHO & FAO and in consultation with the Government of India This project will extend over a 3-year operational period in the 20 selected blocks (i e ,) (a) 8 blocks around the training institutions, (b) 2 blocks around Veterinary Colleges, (c) 2 blocks around Agricultural Colleges; and (d) 8 blocks in the drought affected areas, with the same objectives of Expanded Nutrition Programme. In addition, the blocks selected around the institutios, will be utilised both for field training of trainees and as demonstration blocks.

Agricultural Engineering:

The activities of the Agricultural Engineering branch include land development, soil conservation, Well Boring and supplying oil engines and electric motors pumpsets on hire purchase under minor irrigation.

Land Development.

The department of Agriculture assists farmers in reclamation of cultivable waste lands and deep ploughing by departmental tractors on hire basis Loans are given under HPS to needy cultivators for purchase of tractors and implements. There are 120 bulldozers, 5 motor graders and 40 crawler tractors with the department and 13,600 acres were developed during the current year A sum of Rs 5 00 lakhs is provided for operation of 33 new machines in 1964-65 A provision of Rs 6 00 lakhs is earmarked for issue of 30 tractors under HPS in 1964-65 An amount of Rs 1 00 lakh is allotted for 1964-65 to sanction loans to landless agricultural labourers towards cost of reclamation of waste lands which are allotted to them

Soil Conservation.

In areas of scanty rainfall, soil conservation is very important for crop production Contour bunding and suitable follow up practices along with adoption of improved dry farming practices are the important aspects of the Soil Conservation Scheme. During the Second Five-Year Plan period, 73,343 acres were covered under Soil Conservation measures at a cost of Rs 46.88 lakhs In the Third Five-Year Plan period, it is programmed to cover an area 2 55 lakhs acres. In the first two years of the Plan period 58,520 acres were covered at a total cost of Rs. 36.79 lakhs. It is proposed to cover 40,000 acres during the current year at a cost of Rs. 22.05 lakhs During 1964-65 it is proposed to lay greater emphasis on Soil Conserva-

tion programme An amount of Rs 50 lakhs is provided for Soil Conservation under Agriculture Sector and it is programmed to cover 90,000 acres Arrangements are made to train adequate number of persons for implementing the scheme. The block staff and the extension staff of this department are also being trained, so that they can educate the farmers in the adoption of Soil Conservation measures for increased production

It is also necessary to find better ways to protect and improve land resources for which research is essential There is no soil conservation research station in the State at present. It is therefore proposed to start one Research Station in the low rainfall area of Rayalaseema for evolving efficient and cheaper methods of soil conservation measures for the uncertain rainfall region during 1964-65

Minor Irrigation Programmes :

The importance of Minor Irrigation for achieving quick results as well as carrying out development to remote villages which otherwise may have to remain undeveloped for some decades to come, has been fully realised and Centre has been enhancing assistance to these schemes year by year

The Agriculture Department is operating schemes relating to utilisation of underground water Besides giving loans for the purchase of oil engine and electric motor pumpsets, which are the efficient and economic means of lifting water compared to water lift by country mhote, loans are also given for the installation of tube wells in the Artesion zones. The feasibility of extending the loan facility of tube wells sunk in other zones of assured supply of water is under consideration. Apart from giving loans, 92 hand boring sets and 28 power drills are hired out to the cultivators for the installation of tube wells and boring of surface wells. There is many

heavy demand for the power drills for utilisation of tube wells, but due to non availability of foreign exchange from the hard currency areas, we have not been able to sufficiently strengthen the fleet However the Centre has considered to issue us an import licence for the purchase of 3 power drilling rigs from the rupee payment countries and we except to procure these drills soon The existing machines have sunk 4 22 bores during 1963-64 up to end of December 1963 During 1963-64 a provision of Rs. 32 15 lakhs is made including outside plan allotment to sanction loans for 785 oil engines and 785 electric motors and to sink 75 artesian wells A provision of Rs 7 00 lakhs is also made for the purchase of balance equipment for the rock-blasting units for the deepening of wells in chronic drought affecred areas On receipt of full equipment and and accessories it is proposed to deepen 200 wells during the coming year Provision is made for Rs. 21.95 lakhs for minor irrigation programmes during 1964-65 for the distribution of 485 oil engines and 485 electric motors and for sinking 85 tube wells in artesian zone under the loan scheme , A provision of Rs 5,25 lakhs has been made for issuing loans to cultivators individually who would form into lift irrigation co-operative societies for purchase and installation of pumping equipment in the areas which may not be served by medium and minor irrigation projects in the near future

Publicity :

Publicity is an essential organ for dessimination of information of various results of research and improved techniques of increasing Agricultural Production for the benefit of the cultivating community On implementation of modified package programme in 10 districts, and the intensive dry farming scheme in 2 districts, a special publicity campaign has been organised in all these districts, by the publicity section of the Agricultural Directorate. It includes a preliminary inservice training

to all the Agricultural Extension Officers on production and effective use of audio-visual aids, conducting group discussions, field trips, and mass meetings with film shows Experiences of enthusiastic progressive farmers from these districts have been tape-recorded, edited and passed on to AllrIndia Radio, which broadcasts them in daily Rural Programmes This is a typical integrated programme ever conducted by the Agricultural Department in pursuance of the much needed field publicity on modified package activities in close liaison with the State Department of Information and Public Relations and Panchayat Samithis and with All-India Radio

Intensive information and publicity programmes have also been undertaken in respect of Deccan Hybrid Makka Development of Commercial crops as oilseeds, cotton, Sugarcane and grapevine

From the foregoing it will be obvious that every effort is being made to intensify research to solve the various problems facing the State In addition the educational pattern is also proposed to be changed to suit the rapidly changing conditions On the extension side, emphasis has been laid on the improvement of supply and distribution of all agricultural requisites and also widespread adoption of the package approach to Agricultural Programmes with a view to achieve maximum results in the shortest time possible

The Honourable Members are aware that in a predominantly Agricultural State like Andhra Pradesh, development of agriculture will be our principal concern The need for stepping up agricultural production and intensifying our efforts in that direction, is all the more greater now especially when the enemy is still threatening our frontiers

The Honourable Members will please appreciate that keeping the above objective in view and consistent

with our resources, increased provisions have been made for various development programmes for 1964-65 The additional Plan Provision for Agricultural Programmes for 1964-65 over that of last year stands at Rs 127 lakhs

In this connection, I wish to assure the Honourable Members, that all necessary and possible steps are being taken on the agricultural front and I now seek the co-operation of the Honourable Members, Zilla Parishads, Panchayat Samithis and our enterprising farmers in successfully implementing the various programmes during 1964-65

వ్యవసాయ డిమాండు

1964 - 65

1964-65 బడ్జెటు అంచనాలలో రెవిన్యూ ఖాతాక్రింద వ్యవసాయానికి మొత్తం రు 5,24,36,100 ల డిమాండుకు అవకాశం వుంది అందులో రు 3,23,57,000 లు ప్రణాళికకూ, రు 27,66,000 ప్రణాళిక క్రింద రెవిన్యూ ఖాతాకు వెలుపల 45 పెట్టుబడి వ్యయానికి చెందుతాయి మార్కెటింగుకువున్న కేటాయింపు రు 12 75,800 అందులో రు 7,92,000 ప్రణాళికకు చెందినట్టిది

మనమిప్పుడు మూడవ పంచవర్ష ప్రణాళిక నాలుగవ సంవత్సరంలో ప్రవేశిస్తున్నాం శీఘ్రగతిని వ్యవసాయాభివృద్ధి సాధించడానికి గాను ఈ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి ఎక్కువ మొత్తాలను కేటాయించడం జరిగింది (1) జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడం, (2) ద్రవ్యోల్బణ శక్తులను అరికట్టడం, (3) వృద్ధి చెందుతున్న పరిశ్రమల అవసరాలను తీర్చడం, (4) మన ఆర్థికాభివృద్ధి పథకాలకు అవసరమయ్యే విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించుకోవడానికి లేదా మిగుల్చుకోవడానికి గాను వ్యవసాయ వస్తువుల ఎగుమతిని అధికంచేయడం—ఇవే మూడవ ప్రణాళిక యొక్క ప్రధాన లక్ష్యాలు

కాబట్టి జాతీయ ఆర్థికవ్యవస్థను అభివృద్ధి చేయడంలో, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ వంటి వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో, వ్యవసాయం ప్రముఖ స్థానం వహిస్తుంది మన రాష్ట్రంలో జాతీయ ఆదాయంలో గణనీయమైన భాగం వ్యవసాయం మూలంగా లభిస్తుంది కనుక నే యావద్దేశాన్ని దృష్టిలో వుంచుకొని ఆహారోత్పత్తిని అధికం చేయడానికి వీలుగా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడం జరిగింది ఆహారోత్పత్తి దెబ్బతినకుండా సమతుల్యమైన ఆర్థిక వ్యవస్థను పెంపొందించే నిమిత్తం వ్యవసాయ ప్రధమమైన పరిశ్రమలకు కావలసిన ముడి సరుకును ఉత్పత్తి చేసేందుకై వాణిజ్యపంటల అభివృద్ధికికూడ ప్రాధాన్యం యివ్వబడింది

మూడవ ప్రణాళికాంతానికి మన రాష్ట్ర జనాభా 38 3 మిలియన్లు కాగలదని అంచనా మూడవ ప్రణాళికాంతాన రోజుకు ఒక్కొక్కరికి 18 ఔన్సుల ఆహారధాన్యాలు, పప్పుదినుసులు ఉండాలన్న ప్రమాణాన్నిబట్టి చూసి

సట్లయితే మన రాష్ట్రానికి సుమారు 72 లక్షల టన్నుల ఆహారధాన్యాలు కావలసి వుంటాయి కాబట్టి మూడవ ప్రణాళికాంతానికి 90 97 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిని సమకూర్చుకోవడానికి కార్యక్రమం రూపొందించ బడింది ఈ విధంగా మూడవ ప్రణాళికాంతానికి దేశంలోని తరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేయడం కోసం మన రాష్ట్ర మిగులు ధాన్యాలు కలిగి వుంటుంది

1961-62 లోను, 1962-63 లోను వాస్తవ ఉత్పత్తి, సమకూర్చుకున్న మొత్తం ఉత్పత్తిశక్తి ఈ క్రింది విధంగా ఉన్నాయి–

పంట	యూనిటు	1960-61 ప్రాతిపదిక అంకెలు	1961-62 మొత్తం ఉత్పత్తిశక్తి	1961-62 ఉత్పత్తి (పాక్షికంగా సవరించిన అంచనాలు)	1962-63 మొత్తం ఉత్పత్తి	1962-63 ఆశించిన ఉత్పత్తి
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1 ఆహార ధాన్యాలు	లక్షటన్నులు	63 19	66 66	67 34	70 87	66 52
2 నూనెగింజలు	,,	10 00	11 23	6 85	12 33	8 30
3. చెరకు(బెల్లం)	,,	6 23	6 68	7 09	6 93	8 37
4 ప్రత్తి (దూది)	లక్షబేళ్ళు	1 15	1 37	1 33	1 54	1 43

1961-62 లో ఆహారధాన్యాలు, చెరకు, ప్రత్తి ఉత్పత్తి 1960-61లో కంటె బాగా అధికమైంది స్థూలంగా ఉత్పత్తి శక్తి, అంచనాకు అనుగుణంగానే వుంది కానీ నూనెగింజల ఉత్పత్తిమాత్రం ఉత్పత్తిశక్తికంటె చాలా తక్కువగా ఉంది. 1957-58 నుంచి 1960-61 వరకు నూనెగింజల విషయంలో ఋతు పరిస్థితులు, పంట పరిస్థితులు పూర్తిగా ప్రతికూలంగా వున్నాయి అందువల్ల 1960-61 వరకు నూనెగింజలు పండించే ప్రాంతమూ, ఉత్పత్తికూడ క్రమేణా తగ్గుతూ వచ్చాయి అయితే ఈ తగ్గుదలను అరికట్టడం జరిగింది రానున్న రెండుమూడు సంవత్సరాలలో నూనెగింజల ఉత్పత్తి, ఉత్పాదకశక్తి అంచనాకు చేరువ కాగలదు.

1962-63 లో నూనెగింజలు, చెరకు, ప్రత్తి ఉత్పత్తి 1961-62 లోని స్థాయికంటె కూడ అధికమైంది 1963-64 లో ఆహార ధాన్యాల మొత్తం ఉత్పత్తి సుమారు 76 లక్షల టన్నులు ఉండగలదని ఆశించబడుతున్నది

మూడవ ప్రణాళికా కాలంలో, వ్యవసాయోత్పత్తి కార్యక్రమము క్రింది, ఆహారధాన్యాలకు తోడు, 1 18 లక్షల టన్నుల చెరకు (బెల్లం), 4 లక్షల టన్నుల నూనెగింజలు, 0 85 లక్ష బేళ్ళప్రత్తి అవకాశం కల్పించేందుకు కూడ పథకాలు రూపొందించబడ్డాయి

మూడవ ప్రణాళికాకాలంలో ఇంతవరకు సాధించిన ప్రగతి :

1961-62 లో 4 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 0 86 లక్ష టన్నుల నూనెగింజలు, 0 24 లక్ష టన్నుల చెరకు (బెల్లం), 0 12 లక్ష బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి చేసే శక్తిని అదనంగా సమకూర్చుకోవాలన్నది లక్ష్యంకాగా క్రమంగా 3 47 లక్షల టన్నులు, 1 22 లక్షల టన్నులు, 0 45 లక్ష టన్నులు, 0 22 లక్ష బేళ్ళ ఉత్పత్తి శక్తిని సాధించడం జరిగింది 1962-63 వ సంవత్సరానికి, 4 67 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 0 80 లక్ష టన్నుల నూనెగింజలు, 0 24 లక్ష టన్నుల చెరకు (బెల్లం), 0 185 లక్ష బేళ్ళ ప్రత్తి లక్ష్యాలుగా నిర్ణయించగా వివిధ సాంద్ర అభివృద్ధి పథకాలను అమలుజరపడంద్వారా 4 21 లక్షలటన్నుల ఆహారధాన్యాలు, 1 11 లక్షల టన్నుల నూనెగింజలు, 0 25 లక్షల టన్నుల చెరకు (బెల్లం), 0 17 లక్ష బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి శక్తిని సాధించడం జరిగింది ఒక్క ఆహారధాన్యాల విషయంలో మినహా, ముఖ్యమైన పంటలన్నిటిలోను, లక్ష్యాలను మించిన ఉత్పత్తి శక్తి సాధించబడినట్లు పై అంకెలవల్ల వెల్లడవుతుంది ఆహారధాన్యాల ఉత్పత్తి కొద్దిగా తగ్గడానికి కారణం మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో రసాయనిక ఎరువులు తగినన్ని సరఫరా కాకపోవడమే 1963-64 లో 5.12 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 0 80 లక్ష టన్నుల నూనెగింజలు, 0 24 లక్ష టన్నుల చెరకు (బెల్లం), 0 15 లక్ష బేళ్ళ ప్రత్తి ఉత్పత్తిశక్తి అదనంగా సాధించబడగలదని ఆశించబడుతున్నది 1964-65 లో సాధించదలచిన లక్ష్యాలు- ఆహారధాన్యాలు 6 63 లక్షల టన్నులు, నూనెగింజలు 0 80 లక్ష టన్నులు, చెరకు (బెల్లం) 0 24 లక్ష టన్నులు, ప్రత్తి 0 185 లక్ష బేళ్ళు

పెట్టుబడులు వ్యవసాయోత్పత్తిని అధికం చేయడంకోసం వ్యవసాయ శాఖ చేపట్టిన వివిధఅభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యతదృష్ట్యా భారతప్రభుత్వం కేటాయించిన అదనపు నిధులతో ఈ శాఖకు మూడవ ప్రణాళిక కేటాయింపును రు 14 33 కోట్లకు పెంచడం జరిగింది మూడవ ప్రణాళికలో మొదటి సంవత్సర

వ్యయం రు 130 72 లక్షలు రెండవ సంవత్సర వ్యయం 138 48 లక్షలు కాగా 1963-64 లో రు 246 85 లక్షల వ్యయం కాగలదు

ప్రణాళికలో 1964-65 కు వివిధ అభివృద్ధి పద్దుల క్రింద కేటాయించిన మొత్తం రు 377 00 లక్షలు

ప్రణాళికా పథకాలకు చేసిన ఈ కేటాయింపుకు తోడు మరికొన్ని ప్రణాళికేతర పథకాలకు కూడా కేటాయింపు వున్నది సభవారికి ఇప్పుడు సమర్పించిన డిమాండులో పై రెండు మొత్తాలు చేరిఉన్నాయి

ఈ శాఖ కార్యకలాపాలు ఈ క్రింద తెలిపిన నాలుగు పద్దులక్రింద వర్గీకరించబడినాయి—

1 పరిశోధన

2 విద్య

3 విస్తరణ

4 ఇంజనీరింగు

వీటికి సంబంధించిన ప్రధానాంశాలు దిగువ వివరించబడినాయి--

I పరిశోధన

రాష్ట్రంలోని పరిస్థితులు, సమస్యలు ఆయా ప్రాంతాలను బట్టి భిన్నంగా ఉంటాయి గనక ఆయా స్థానిక సమస్యలను పరిశీలించేనిమిత్తం వేరువేరు నేలలకు, పంటలకు, శీతోష్ణ స్థితిగతులకు వేరు వేరు పరిశోధన కేంద్రాలను స్థాపించడం అవసరమైంది ప్రస్తుతం రాష్ట్రంలో 66 పరిశోధనకేంద్రాలు, ప్రదర్శనక్షేత్రాలు నర్సరీలు పనిచేస్తున్నాయి 1963-64 లో జాతీయ అవాంతర పరిస్థితి దృష్ట్యా నిధుల కొరత ఏర్పడటం మూలంగా విరమించబడిన కొన్ని పరిశోధన పథకాలు 1964-65 లో పరిశోధన కార్యక్రమాన్ని శీఘ్రతరం చేసే నిమిత్తం తిరిగి ప్రారంభించబడుతున్నాయి

వివిధ పంటలకు సంబంధించిన పరిశోధనా ప్రగతి యీ దిగువ రీతిగా ఉన్నది—

1 వరి రాష్ట్రంలో 15 పరిశోధన కేంద్రాలు వున్నాయి ఇప్పటివరకు వరిలో ఎనభై కిపైగా మేలురకాల విత్తనాలను కనిపెట్టడం జరిగింది అవి వాడకంలో వున్నాయి వరి పండుతున్న ప్రాంతంలో సుమారు 85 శాతం

భూమిలో ఈ రకాలు వేయబడుతున్నాయి ఈసంవత్సరం కృష్ణ కాటుకలనుంచి రూపొందించిన 3778 నెంబరు రకం ఆశాజనకంగా కనిపించింది. అక్కళ్ళనుంచి రూపొందించిన 1781 నెంబరు రకం చాలాకాలంనుంచి వాడుకలోవున్న ఎం టి యు 1 కంటె 7 శాతం ఎక్కువ దిగుబడి నిచ్చింది మచిలీపట్నంలోని చవుడు నేలల పరిశోధన కేంద్రంలో స్థానికమైన బుడ్డ మొలకలనుంచి రూపొందించిన చవుడు ఎట్టని సి 1327 (సిఓ 18 × కుధిర్), సి 1032 రకాలు కృష్ణా, గుంటూరు జిల్లాలోని చవుడు ప్రదేశాలలోని ఎం టి యు 9 కంటె శ్రేష్ఠమైనవిగా కనుగొనబడినవి ఈ రకాలన్ని జిల్లాలలో ఇంకా ప్రయోగంలోనే ఉన్నాయి వీటిని అధికారికంగా ఇంకా విడుదల చేయలేదు అయినప్పటికి ఇవి సహజవ్యాప్తిలో ఉండడం ముదావహమైన విషయం

మన రాష్ట్రంలో వరి ముఖ్యమైన ఆహారపంట 72 లక్షల ఎకరాలకుపైగా వరి పండించబడుతూంది

ప్రాథమిక పరిశోధనలతోసహా వరి పరిశోధనను తీవ్రతరం చేసే నిమిత్తం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కేంద్ర, ప్రాంతీయ, ఉపకేంద్రాలను స్థాపించేందుకు భారత ప్రభుత్వం ఒక పథకాన్ని ఏర్పాటు చేసింది ఈ పథకాన్ననుసరించి ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ క్రింది కేంద్రాలు స్థాపించడానికి సంకల్పించబడింది—

(ఎ) కేంద్ర వరి పరిశోధన కేంద్రం, రాజేంద్రనగర్

(బి) నెల్లూరు, సామర్లకోట, రుద్రూరు, రాజోలులలో ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రాలు

(సి) పూళ్ళ, మచిలీపట్నంలలో వరి పరిశోధన ఉపకేంద్రాలు

వాటికిగాను రాజేంద్రనగర్‌లో ప్రధాన కేంద్రం, నెల్లూరులో ప్రాంతీయ కేంద్రం, పూళ్ళ, మచిలీపట్నాలలో ఉపకేంద్రాలు 1-9-1963 వ తేదీన స్థాపించబడ్డాయి మిగతా కేంద్రాలను 1964-65 లో ఏర్పాటు చేయాలని సంకల్పించబడింది కాండాన్ని తొలిచే పురుగుకు తట్టుకోగల రకాలను రూపొందించేనిమిత్తం కృష్ణా డెల్టాలోని స్థానిక సమస్యలను పరిశోధించే నిమిత్తం 1964-65 లో తెనాలిలో ఒక పరిశోధన కేంద్రాన్ని స్థాపించటానికి ఉద్దేశింపబడింది. గొట్టాల పురుగుకు తట్టుకునే రకాలను రూపొందించే నిమిత్తం వరంగల్లులో పరిశోధన సాగుతున్నది మేలు రకాలను రూపొందించేందుకై రాయలసీమకు కడపజిల్లా ఊటుకూరులోను ఖమ్మంజిల్లా వైరాలోను, నల్లగొండ జిల్లా దిండిలోను పథకాలు కొనసాగుతున్నాయి.

జపాను వరిరకాలను మనదేశపు మేలురకపు వంగడాలతో సంకర పరచి ఎక్కువ పంటనిచ్చే వరి రకాలను రూపొందించడం.

సారవంతమైన డెల్టా భూములలో ఇప్పుడున్న ఆర్ డి ఆర్ 4 (అక్కుళ్ళు) హెచ్ ఆర్ 35 మొదలైన మేలురకపు వడ్లు, ఎరువులు కొంచెం అధికంగా వేసినా వాలిపోయి తక్కువ దిగుబడిని ఇస్తున్నాయి ఎరువులు అధికంగా వేసినా వాలిపోకుండా ఎక్కువ దిగుబడినివ్వడానికి జపాను రకాలు పేరు పొందాయి కనుక హెచ్ ఆర్ 19, ఆర్ డి ఆర్ 4, జి ఇ బి 24, ఎస్ ఎల్ ఓ 13, ఎస్ ఎల్ ఓ 15, ఎస్ ఎల్ ఒ 16 వంటి ప్రసిద్ధిచెందిన మేలు రకాలను పది జపాన్ రకాలతో మిశ్రమం చేయడం జరిగింది ఇందుకు సంబంధించిన పని సామర్లకోట, మారుటేరు, రాజేంద్రనగర్, రుద్రూరు, దిండిలలో సాగుతున్నది ఇప్పటికి ఎనిమిది సంకరరకాల విషయంలో దిగుబడి ప్రయోగాలు చాలావరకు వచ్చాయి

అక్కుళ్ళ అభివృద్ధి పథకం :

(ఎ) అక్కుళ్ళ అభివృద్ధి ఎస్ ఎల్ ఓ 13, ఎం టి యు 1 (అక్కుళ్ళు) రకాలు గోదావరి డెల్టాలో అంతకంత ప్రధానమైనవి అవి బహుళ ప్రచారంలో ఉండి విస్తారంగా పండించబడుతున్నాయి ఇవి ఎకరాకు 3,500 పౌన్ల దిగుబడి నిస్తున్నాయి ఈ రకాలు అన్ని వర్గాలవారికి అనువైనవి కాని పూతకుముందే వాలిపోవటంవల్ల దిగుబడి తగ్గిపోతుంది

కాండము గట్టిగా ఉండేట్లు చేయడంకోసం ఈ రెండు రకాలను ఎం టి యు 19 జి ఇ బి 24, ఎం టి యు 3 వంటి గట్టిరకాలతోను, ఇండోనేషియాకు చెందిన బూలూ రకాలను 21 రకాల మిశ్రమాలలోను కలపడం జరిగింది వీటిలో కొన్ని గట్టికాండము కలిగియుండి ఆశాజనకంగా కవిపిస్తున్నాయి వాటి దిగుబడిని పరీక్షించడం జరుగుతుంది

(బి) రెండవ పంటకు తక్కువకాలంలో పండేరకాలను రూపొందించడం ప్రస్తుతం ఉన్న ఎం టి యు 9, ఎం టి యు 15 వంటి తక్కువ కాలపు రకాలు పంటకు రావడానికి 120 రోజులకు పైగా పడుతున్నది కనుక పంటకొచ్చే సమయానికి వాటికి నీరు కొరత ఏర్పడుతోంది కాబట్టి రెండవ పంట ఋతువులో ఇంకా తక్కువ కాలంలో పండే రకాలను రూపొందించడం అవసరం

మారుటేరులో పరిశీలన జరిపిన 86 రకాలకు గాను 4698, 3848, 3818 ఈ మూడు రకాలు ఎం టి యు. 15 కంటే ఎక్కువ దిగుబడి నిచ్చాయి. ఎస్.

ఎల్ ఓ 16 తదితర రకాలతో ఎం టి యు 15, ఎం టి యు 3, ఎం టి యు 20 ఈ మూడు మిశ్రమ జాతులకు గాను ఎం టి యు 20 × ఎస్ ఎల్ ఓ 16 కు చెందిన ఎనిమిది సంకర రకాలు ప్రాథమిక దిగుబడి పరీక్షకు తీసుకోబడ్డాయి

గోదావరి డెల్టాలో దాళ్వా ఋతువులో ముందుగా వాటటానికి అనువైన రకాలను నిర్ణయించి కొత్త వాటిని రూపొందించటంకోసం ముఖ్యమైన పథకం ఒకటి ఐ ఎ డి పి లో భాగంగా మారుటేరు, సామర్లకోటలలో ప్రారంభించబడింది పంటకువచ్చిన సమయంలో నీటికొరత లేకుండా చేయడం, కాండపు పురుగును నిర్మూలించడం, ఎక్కువ దిగుబడి నివ్వగలిగి ముందుగా వాటడానికి వీలైన రకాలను రూపొందించడం ద్వారా రెండు లక్షల ఎకరాలకుపైగా దాళ్వా (రెండవ పంట) క్రిందికి తేవడం ఈ పథకం ఉద్దేశాలు

చిరుధాన్యాలు, మొక్కజొన్న రాష్ట్రంలో చిరుధాన్యాలకు పది పరిశోధనా కేంద్రాలు ఉన్నాయి 1964-65 లో చిరుధాన్యాలు పండించే ప్రాంతం ఎక్కువగా ఉన్న నెల్లూరు జిల్లాలో మరొక కేంద్రాన్ని స్థాపించాలని సంకల్పించబడింది

రాష్ట్రంలో చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధన తీవ్రతరం చేయబడింది ఇప్పటికి విడుదలచేసిన 25 రకాలు బాగా ప్రచారంలోకి వచ్చాయి చిరుధాన్యాలు పండే ప్రదేశంలో సుమారు, 27½ శాతం ప్రాంతంలో ఈ 25 రకాలు వాడుకలో ఉన్నాయి సంకరజాతి జొన్న రకాలు స్థానిక రకాల కంటె 20 శాతందాక ఎక్కువ దిగుబడి నిస్తున్నాయి అంతే కాకుండా అవి స్థానిక రకాల మాదిరిగా అదే ఋతువుకు, ప్రాంతానికి పరిమితమైనవి కావు సజ్జ విషయంలో ప్రవేశపెట్టిన క్రొత్త రకాలలో "ఘనా బజ్రా" అనేది స్థానిక రకాల కంటె 32 శాతం ఎక్కువ దిగుబడిని ఇస్తున్నది ఈ రకపు విత్తనాలను సాగుకోసం భారీఎత్తున పంపిణీ చేయడానికి ముందు జిల్లాలలో వ్యవసాయదార్ల కమతాలలో వాటిని విస్తృతంగా పరీక్షించడం జరుగుతుంది ఐ. పి ఏ ఆర్, రాక్ ఫెల్లర్ ఫౌండేషనుల సహాయంతో సమన్విత మొక్కజొన్న పెంపకపు పథక మొకటి అంబర్ పేటలోగల మొక్కజొన్నల ఉత్పత్తి కేంద్రంలో అమలు జరపబడుతున్నది అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన ఫ్లింటు, డెంటు మొక్కజొన్నలతో ప్రయోగాలు జరుపబడ్డాయి 1961-62 లో "దక్కన్ హైబ్రిడ్ మక్కా" రూపొందించబడింది మన రాష్ట్రపరిస్థితులకు కది బాగా అనువుగా ఉంటుంది ఈరకపు విత్తనాలను అధికం చేయడానికి జాతీయ విత్తనాల

కార్పొరేషను పూనుకొన్నది వ్యవసాయశాఖ, పంచాయతీ సమితుల సహకారంతో హైబ్రిడ్ జొన్న రైతులకు పంపిణీ చేయబడుతున్నది ఇప్పటికి 30,000 ఎకరాలకు ఇవి సరఫరా చేయబడ్డాయి మూడో ప్రణాళికాంతానికి సుమారు లక్ష ఎకరాలకు ఇది వర్తింపచేయబడుతుంది సంకర మొక్కజొన్న నాణ్యాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు పరిశోధన జరుగుతున్నది

చెరకు అనకాపల్లిలోని చెరకు పరిశోధనా కేంద్రంలో చెరకుకు సంబంధించిన పరిశోధన సాగుతున్నది దీని ఉపకేంద్రాలు చిత్తూరు జిల్లా పెరుమాళ్ళపల్లిలోను, రుద్రూరులోను ఉన్నాయి అభివృద్ధి చెందిన రకాలలో సి ఓ 419 ఇప్పటికి ప్రముఖస్థానం వహిస్తున్నప్పటికీ సి ఓ 997 రకంకూడా త్వరగా వ్యాప్తిలోకి వస్తున్నది ఈ క్రొత్తరకం మూలంగా ఎకరానికి 1 25 టన్నుల చక్కెర అధికంగా లభిస్తుంది అది అక్టోబరు, నవంబరునాటికే పంటకు వస్తుంది అప్పుడు బెల్లం ధరలు బాగా ఉంటాయి ఇంతేకాకుండా దీనివల్ల శ్రేష్ఠమైన బెల్లం లభిస్తుంది ఇప్పుడిది 13,000 ఎకరాలలో పండించబడుతున్నది సి ఓ 419 స్థానే ఈ క్రొత్త రకాన్ని పండించడంవల్ల 16,000 టన్నుల చక్కెరఉత్పత్తిని అదనంగా సాధించడం జరిగింది సి ఓ 449 రకం ఇతర రకాలకంటే అనావృష్టికి బాగా తట్టుకోగలుగుతుంది ప్రాంతీయ పరిశోధనకు గాను అనకాపల్లి తగిన కేంద్రంగా గుర్తించబడింది చెరకుకు సంబంధించిన పసుపు మచ్చల తెగులునుగూర్చి పరిశీలన జరిపి దానిని గట్టిగా అదుపులోపెట్టే చర్యలను రూపొందించే నిమిత్తం భారత చెరకు సంఘం ఒక పథకాన్ని మంజూరుచేసింది చెరకుపంట పోషక పదార్థాలను తెలుసుకోవేందుకు చెరకు టిష్యూల సూచిక నొకదానిని తయారుచేసే పథకం కూడా మంజూరు చేయబడింది అనకాపల్లి, రుద్రూరులలోని చెరకు పరిశోధన పథకాలకు భారత కేంద్ర చెరకు సంఘంవారి ఆర్థిక సహాయం 1963-64 నుంచి నిలిచిపోయింది పెరుమాళ్ళపల్లిలోని చెరకు ఉపకేంద్రానికి 3వ ప్రణాళికాంతం దాకా పై సంఘం నుంచి సహాయం లభిస్తుంది

ప్రత్తి వివిధ వ్యవసాయ వాతావరణ వాణిజ్య మండలాలకు అనువైన మేలురకపు ప్రత్తి విత్తనాలను రూపొందించే నిమిత్తం రాష్ట్రంలో నంద్యాల, నరసరావుపేట, నెల్లూరు, అమరావతి, మధోలులలో 5 పరిశోధన కేంద్రాలు స్థాపించబడ్డాయి ఎక్కువ దిగుబడిని నాణ్యమైన దూదిని ఇవ్వగలిగి చీడలకు, తెగుళ్ళకు తట్టుకోగలిగిన రకాలను రూపొందించే నిమిత్తం మన రాష్ట్రంలో పద్నాలుగు పథకాలకు భారత కేంద్ర ప్రత్తిసంఘం ద్రవ్యసహాయం చేస్తున్నది నాగార్జునసాగరు ప్రాజెక్టు ప్రాంతంలో సాగుకు లాయకయ్యే 1 1/16 అంతకు మించిన పొడుగు పింజెగల అమెరికన్ ప్రత్తిని పరడించే పథకంఒకటి అమరావతి,

దర్శిలలో రాబీ, ఖారీఫ్ ఋతువులకోసం పనిచేస్తున్నది ఈ రెండు ఋతువుల లోను ఎం సి యు 2 రకం ఆశాజనకంగా కనిపించింది ముంగారి ప్రత్తి అభివృద్ధి పథకం ఆదోనిలో అమలుజరుప బడుతున్నది రాయలసీమ జిల్లాలో ముంగారి ఋతువులో పండించే హెచ్ 420 కంటెనూ స్థానిక ముంగారీ రకం కంటెనూ మేలైన 'ఆదోనిరకం' అన్న క్రొత్తరకం ఒకటి రూపొందించబడింది స్థానిక ముంగారీ రకంకంటే ఈక్రొత్త ఆదోనిరకం దూది దిగుబడిలో 19 శాతం పింజె పొడుగులో 3 శాతం మేలైంది అంతేకాక స్థానిక ముంగారీ రకం ప్రత్తి నుంచి 16వ నెంబరు నూలు మాత్రమే లభిస్తుంది కాగా ఈ క్రొత్తరకం ప్రత్తి నుంచి 30వ నెంబరు నూలు లభిస్తుంది ఈ రకాన్ని పండించడంవల్ల రైతుకు ఎకరా ఒక్కింటికి 72 రూపాయల అదనపు రాబడి లభించగలదని అంచనా * సమన్విత ప్రత్తి అభివృద్ధి పథకంక్రింద ఈ రకం ప్రత్తిగింజల్ని అధికంచేసే కార్యక్రమం చేపట్టబడింది

నూనెగింజలు నూనెగింజల అభివృద్ధికోసం 8 పరిశోధన పథకాలు అమలులో ఉన్నాయి వరి బీళ్లలో వేరుశెనగకు అనువైన ఉత్తమసాగు విధానాలను, ఎరువు వేసే విధానాలను నిర్ణయించే నిమిత్తం రుద్రూరు మచిలీపట్నంలో పని ప్రారంభించబడుతుంది రసాయనిక ఎరువుల మూలంగా ఆముదాల పంట ఎంతమేరకు పెరుగుతుందో పరీక్షించేందుకు, ఒక పథకం నిర్వహించబడింది విత్తనపు చాళ్లనుంచి 4 అంగుళాల దూరంలో విత్తనాలుజల్లే సమయాన 20 10 10 మిశ్రమం ప్రకారం నత్రజని, ఫాస్ఫేటు, పొటాసియం ఎరువులను వాడినట్లైతే ఎకరానికి రూ 21 ల అదనపు రాబడి లభిస్తుందని ధానివల్ల తేలింది రాజేంద్రనగరులో వేరుశనగను గూర్చి జరిపిన కృషి ఫలితంగా 7 గుత్తి రకాలు, 6 అల్లు రకాలు ఆశాజనకంగా ఉన్నట్లు తేలింది స్థానిక రకాలకంటే అవి 10 శాతం అధిక దిగుబడి నిస్తున్నాయి దిగుబడిని గూర్చి ప్రాథమిక పరీక్షలు జరుగుతున్నాయి, ఆముదాలను సంకరం చేయటం ఫలితంగా 4560 నెంబరు రకం 54 శాతం నూనెను 4570 రకం 56 శాతం నూనెను యివ్వగలవని తేలింది అవి విడుదలకు సిద్ధంగా ఉన్నాయి ఆముదాల పంటకు తగిలే సెమీలూపర్ అద్దెపురుగుని, వేరుశనగకుతగిలే (పచ్చవేలు) అఫిడ్స్‌ని బయాలాజికల్ పద్ధతులద్వారా అరికట్టడానికి ఒక కార్యక్రమం రాజేంద్రనగరులో కొనసాగుతున్నది ప్రయోగ నిమిత్త ఎక్సాటిక్ ప్యారసైట్లను, ప్రిడేటర్లను పొందేందుకు బెంగుళూరులోని కామన్‌వెల్తు ఇన్‌స్టిట్యూటు ఆఫ్ బయాలాజికల్ కంట్రోలు వారితో ఏర్పాట్లు చేసుకోబడ్డాయి,

అంబాజీపేటలోని కొబ్బరి పరిశోధన కేంద్రంలో కొబ్బరి చెట్లను పెంచాల్సిన పద్ధతులను గురించి, వాటికి వేయవలసిన ఎరువులను గురించి పరిశోధన సాగుతున్నది సేకరించిన రకాల్లో స్థానిక రకం మంచి శక్తివంతమైనదిగా కనుగొనబడింది కొబ్బరి చెట్లకు సంబంధించి నాలుగు రకాల ఎడ సేద్యం పద్ధతులు కొబ్బరికాయల పంట దిగుబడిని ఎక్కువ చేస్తాయని కనుగొనబడింది కొబ్బరి తోటలలో అరటి పెంచినందువలన ఎక్కువ లాభాలను ఇస్తుందని కనుగొనబడింది

పొగాకు పొగాకుకు సంబంధించి ఖమ్మం జిల్లాలోని జీలుగుమిల్లి భూర్గంపాడులో ఒక పథకం రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణక్రింద అమలులో ఉన్నది భారతప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలసి ఇందుకయ్యే ఖర్చునంతా ఉమ్మడిగా భరిస్తున్నవి భారత ప్రభుత్వ నియంత్రణ క్రింద కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ రాజమండ్రిలో నెలకొల్పబడింది తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన సమస్యలను గురించి భూర్గంపాడులో పరిశీలన జరుపబడుతున్నది తగిన రకాలను కనుగొనడం, ఏయే ఎరువులను ఎంతెంత వేయాలన్న సంగతిని నిర్ణయించడం, సాగుపద్ధతులు, క్యూరింగు పద్ధతులు కనుగొనడం— ఇవి ఈ పరిశోధన లక్ష్యాలు "డెల్‌క్రెస్టు", "హిక్స్" రకాలు యెక్కువ శాతం మేలురకం పొగాకును యిచ్చాయి సిగరెట్టు పొగాకు క్రిందవున్న ప్రాంతంలో ముప్పాతిక భాగంలో ఈరకాల పొగాకునే వేస్తున్నారు మిరప, పొగాకు పంటలను రెండేళ్ల కొకసారి మార్చి వేయడంవల్ల ఇతర సస్య పరివర్తన పద్ధతులకంటే ఎక్కువగా ఫలసాయం లభించింది

వ్యవసాయ పనిముట్ల విషయంలో పరిశోధన :

మేలురకం వ్యవసాయ పరికరాలకు సంబంధించి పరిశోధన, శిక్షణకేంద్రం ఒకటి స్థాపించేటందుకు రాజేంద్రనగరములో ఒకపథకం అమలుపరచబడుతున్నది సాధారణ వ్యవసాయదారునకు బాగా ఉపయోగపడతా యనుకొన్న ఈ క్రింది మేలురకం పరికరాలు ప్రయోగపూర్వకంగా పరిశీలించబడుతున్నాయి

(1) కలుపుతీసే యంత్రం మెట్ట భూములలో వరుసలు వరుసలుగా నాటబడే వేరుశనగ, జొన్నవంటి పంటల విషయంలోను కలుపుతీయడానికి ఇది పనికొస్తుంది పశువుల సహాయంలేకుండా ఒకేమనిషి ఈయంత్రాన్ని పనిచేయించవచ్చు ఒక్కొక్క మనిషి రోజుకు 1/2 ఎకరాలో ఈ యంత్ర సహాయంతో కలుపు తీయగలడు ఈ యంత్రంవల్ల రోజుకు 62 పనిగంటలు ఆదా అవుతాయి మనుష్యుల కాయకష్టంతో పోల్చిచూస్తే ఈ యంత్ర సామర్థ్యం నాలుగింతలు ఎక్కువగా ఉంటుంది,

(2) వేరుశనగ కాయలనుతీసే యంత్రం వేరుశనగ పంట కోతల తరువాత వేరుశనగ మొక్కలనుండి కాయలను వేరుచేయాల్సి ఉంటుంది ఒకఎకరం పంటకు సంబంధించి కాయలను వేరుచేయాలంటే 8 నుండి 10 మందివరకు స్త్రీలు ఒకరోజంతా పనిచేయాలి నలుగురు స్త్రీలు కలిసి ఒకేతడవ ఈ యంత్రాన్ని ఉపయోగించి పైపని పూర్తిచేయ గలుగుతారు ఈ యంత్రంవల్ల నూటికి 50 వంతుల శ్రమ తగ్గుతుంది

(3) ఆముదంపొట్టు తీసే యంత్రం ఈ యంత్రాన్ని ఇద్దరు కూలీలు ఉపయోగించి 1 1/2 క్వింటాల్సు ఆముదాలను పొట్టు తీయగలదు, ఇదే పనిని మామూలుగా అయితే 6 గురు కూలీలు చేయాల్సి ఉంటుంది ఇందువల్ల రోజుకు 62 పని గంటలు ఆదా అవుతాయి పొట్టు విడదీసే శాతం 90 నుండి 95 దాకా ఉంటుంది

(4) ఏడడుగుల పొడవుండే మేలురకం ఎరువుత్రొక్కే యంత్రం పచ్చి ఎరువుత్రొక్కే యంత్రం సాధారణంగా 3 నుండి 3 1/2 అడుగుల పొడవుంటుంది రాజేంద్రనగరులోని క్షేత్రంవంటి పరిస్థితిలో ఈ యంత్రంవల్ల రోజుకు ఒక ఎకరంలో పని జరుగుతుంది, పశువులు మామూలుగా లాగుతున్నప్పుడుకూడ రోజుకు రెట్టింపు ప్రదేశంలో పచ్చి ఎరువును త్రొక్కగల ఏడడుగుల పొడవుండే యంత్రాన్ని ఈ పరిశోధన కేంద్రంలో రూపొందించడం జరిగింది అన్ని రకాల భూముల్లోను ఈ పనిముట్టు ఉపయోగపడుతుంది

II వ్యవసాయ విద్య, శిక్షణ :

రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడమన్నది వ్యవసాయ విద్యారంగంలో ఒక ప్రధాన అంశం దీని ఫలితంగా రాష్ట్రంలో ఉన్న మూడు వ్యవసాయ కళాశాలలు, రెండు పశువైద్య కళాశాలలు, ఒక గృహ విజ్ఞానశాస్త్ర కళాశాల ఈ క్రొత్త విశ్వవిద్యాలయం క్రిందకు వస్తాయి వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన బిల్లు ఆమోదించబడి శాసనం చేయబడింది ఇది త్వరలోనే అమలులోకి వస్తుంది ప్రభుత్వ ఉపకార్యదర్శి హోదాలో ఒకస్పెషలు ఆఫీసరును ఈ పనినిమిత్తం నియమించడం జరిగింది ఈ విశ్వవిద్యాలయానికి సంబంధించిన నిబంధనావళిని తయారుచేయడంవంటి ప్రాథమిక చర్యలను ఈయన తీసుకొంటున్నారు

వ్యవసాయ పాఠశాలల స్థాపన వ్యవసాయ విద్యారంగంలో మరో అంశం. ఎమ్మిగనూరులో యిప్పుడొక వ్యవసాయ పాఠశాల నిర్వహించబడుతున్నది.

మరో వ్యవసాయ పాఠశాల కృష్ణాజిల్లాలోని ఘంటసాలలో ప్రారంభించబడుతుంది నల్లగొండ జిల్లాలోని సూర్యాపేటలో మరో వ్యవసాయ పాఠశాలను స్థాపించే విషయం తీవ్రంగా ఆలోచించబడుతున్నది

ఇంతేకాకుండా వ్యవసాయశాఖలో సిబ్బంది అవసరాలను తీర్చడం కోసం ఫీల్డుమెన్లకు, మేస్త్రీలకు శిక్షణ ఇవ్వడానికి, భారతదేశంలోని ఇతర ప్రాంతాల్లోను, విదేశాల్లోను శిక్షణపొందే నిమిత్తం ఆఫీసర్లను పంపడానికిగాను యథాప్రకారం కేటాయింపు చేయబడింది

III వ్యవసాయ విస్తరణ

వ్యవసాయదారులకు పరిశోధనా ఫలితాలను తెలియజేయడానికి గాను వ్యవసాయశాఖ పంచాయతీ సమితుల సహకారంతో రాష్ట్రంలో విస్తరణ విభాగాన్ని ఏర్పరచింది మంచి విత్తనాలు, రసాయనిక ఎరువులు, పనిముట్లు, ఋణ సహాయం పొందడంలోను, పంటలకు తగిలే చీడలు, తెగుళ్ళను నివారించడంలోను విస్తరణ సిబ్బంది వ్యవసాయదారులకు సహాయపడుతుంది ఇంతేకాకుండా వీరు మేలురకం వ్యవసాయ పద్ధతులను గురించి ప్రదర్శన పూర్వకంగా తెలియజేస్తారు

విత్తనాల క్షేత్రాలు, విత్తనాల పంపిణీ

మంచి విత్తనాలు వాడినట్లయితే సాగుకు సంబంధించిన ప్రాథమికఖర్చులు ఏమాత్రం ఎక్కువకాకుండా వ్యవసాయోత్పత్తి అధికమవడానికి అవకాశమున్నది. ఇందువల్ల వ్యవసాయశాఖ వరి, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ప్రత్తి, నూనెగింజలవంటి ప్రధాన పంటల విషయంలో ఎక్కువ దిగుబడినిచ్చే విత్తనాల రకాలను రూపొందించడంలోను, ఆవిధంగా రూపొందించిన విత్తనాల మేలిమి తగ్గిపోకుండ చూడడంలోను అత్యంతశ్రద్ధ కనపరుస్తున్నది పంటదిగుబడి ఎక్కువకావడమన్నది విత్తనాల నాణ్యతపైన, జీవశక్తిపైన ఆధారపడి ఉంటుంది మేలురకం విత్తనాల ఉత్పత్తి మూడు దశలలో సాగుతుంది అవేవంటే మూల విత్తనాలు, ప్రాథమిక విత్తనాలు, రిజిష్టర్డు విత్తనాలు మొదటి రెండు దశలలో విత్తనాల ఉత్పత్తిబాధ్యతను ప్రభుత్వంవారు స్వీకరించారు దీనిననుసరించి మూల విత్తనాలు ప్రభుత్వం పరిశోధన కేంద్రాలలోను, ప్రాథమిక విత్తనాలు ప్రభుత్వ విత్తనాల క్షేత్రాలలోను ఉత్పత్తి అవుతాయి విత్తనాల ఉత్పత్తి విషయంలో ఆఖరి దశ పంచాయతి సమితులద్వారా రిజిష్టరయిన వ్యవసాయదార్లకు అప్పగించబడింది రెండవ ప్రణాళిక ఆఖరుకు వరిపంట క్రింద ఉన్న భూమిలో 70 శాతం చిత్తు

ధాన్యాల క్రింద వున్న భూమిలో 27½ శాతం మేలురకం విత్తనాల వాడకం క్రిందకు వచ్చాయి 1962-63 సంవత్సరానికి ఈ విస్తీర్ణం వరి విషయంలో 85 శాతానికి, చిరుధాన్యాల విషయంలో 27½ శాతానికి పెరిగింది మూడవ ప్రణాళిక ఆఖరయ్యే సరికి 95 శాతం వరి భూములను, 35 శాతం చిరు ధాన్యాల భూములను, 25 శాతం పప్పు ధాన్యాల భూములను మేలురకం విత్తనాల క్రిందకు తీసుకురావాలని ఉద్దేశించబడింది ఖర్చును పొదుపుచేసే ఉద్దేశంతోను, అజమాయిషీ ఛార్జీలను తగ్గించే ఉద్దేశంతోను రాష్ట్ర విత్తనాల క్షేత్రాల సంఖ్యను తగ్గించడం జరిగింది 1962-63 లో ఈ క్షేత్రాలు 116 ఉన్నాయి 1963-64 లో వీటిని 67 కు తగ్గించడం జరిగింది వీటి క్రింద ఉన్న విస్తీర్ణం 6,000 ఎకరాలు ఈ 67 క్షేత్రాలలోను 29 పెద్ద తరహా క్షేత్రాలుగా ఉన్నాయి ఈ 29 క్షేత్రాలలో ఒక్కొక్కదాని క్రింద 50 ఎకరాల భూమి ఉన్నది ఇవి శాశ్వత ప్రాతిపదికపై నెలకొల్పబడ్డాయి క్రమేణా పెద్ద తరహా క్షేత్రాలను నెలకొల్పి మిగిలిన చిన్నతరహా క్షేత్రాలన్నింటినీ మూసి వేయడం జరుగుతుంది

1963-64 లో వ్యవసాయశాఖ వరికి సంబంధించి ఒక పైలటు ప్రాజెక్టు పథకాన్ని ప్రారంభించింది పశ్చిమ గోదావరి జిల్లా మినహా ప్రతి జిల్లాలోను ఒక్కొక్క బ్లాకులో ఈ పైలటు ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి విత్తనాల ఎంపిణీ బాధ్యతను రిజిష్టరయిన వ్యవసాయదారులకే అప్పగించడానికి ఈ ప్రాజెక్టులు ఉద్దేశించబడ్డాయి వ్యవసాయశాఖ సలహా ననుసరించి సాంకేతిక పర్యవేక్షణ క్రింద ఉత్పత్తిచేసి అవసరమున్న రైతులకు పంపిణీచేసిన ప్రతి ఇంపిరియలు మణుగు మేలురకం విత్తనాలకూ రు 2 ల చొప్పున రిజిష్టరయిన వ్యవసాయదార్లకు చెల్లించబడుతుంది ఈ ప్రయోగం ఫలితాలు వచ్చే ఋతువులో తెలుస్తాయి ఈ పథకం విజయవంతమయినట్లయితే దీనిని ఇతర బ్లాకులకు, పంటలకు కూడా విస్తరింపచేయడం జరుగుతుంది ఇదే విధమైన మరో కార్యక్రమాన్ని ఇదే విధమైన లక్ష్యంతో 1964-65 లో అమలుపరచడానికి ప్రతిపాదింపబడింది ఇందునిమిత్తం ప్రభుత్వానికయ్యే ఖర్చు ఏమీ ఉండదు రాష్ట్ర విత్తనాల క్షేత్రాల్లో ఉత్పత్తి అయ్యే ప్రాథమిక విత్తనాలను అర ఎకరం మొదలుకొని ఒక ఎకరందాకా ఉపయోగించడానికి వీలుగా చిన్న చిన్న పరిమాణాల్లో పంపిణీచేసి తద్వారా ప్రతి రైతు కూడా తన కమతాని కంతటికీ కావలసిన విత్తనాలను తానే ఉత్పత్తిచేసుకోగలిగేటట్లు చేయాలని ఒక సూచన చేయబడింది. ఇందువల్ల 'ఎ' తరగతి విత్తనాలను రిజిష్టరయిన వ్యవసాయదార్ల నుండి సేకరించే బాధ్యత వ్యవసాయశాఖకు తగ్గిపోవడమే కాకుండా రైతు

తనకు కావలసిన విత్తనాలను తానే ఉత్పత్తి చేసికొని, తన పొలంలోనే ఉత్పత్తి అయిన మేలురకం విత్తనాలతోనే తన పొలమంతటినీ సాగుచేయడానికి అవసరమైన ప్రోత్సాహం కూడ లభిస్తుందని భావించబడింది రాబోయే ఋతువులో ఈ పనిని ప్రతి రెవిన్యూ డివిజనులోను ఒక్కొక్క బ్లాకులో ప్రారంభించాలని కూడ ప్రతిపాదింపబడింది

రైతులకు పంపిణీ చేసే విత్తనాల నాణ్యత బాగా ఉండేటట్లు చూచే నిమిత్తం విత్తనాల విషయంలో నాణ్యతా ప్రమాణాలను నిర్ణయించే అవసరం చాలా కాలంగా ఉన్నది ఇందుకోసం రాష్ట్రంలో వరి, ప్రత్తి విత్తనాలకు సంబంధించిన నాణ్యతా ధృవీకరణ విషయంలో చర్య మొదలుపెట్టింది వాటి విషయంలో ప్రమాణాలు నిర్ణయించబడినాయి రాజేంద్రనగరులో విత్తనాల పరీక్షకు సంబంధించిన ప్రయోగశాలలో విత్తనాలు పరీక్షించబడతాయి ఈ విషయంలో ఫీల్డు సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వబడింది విత్తనాలను పరీక్షించే సమయంలో కనుగొనబడినట్టి మొలకెత్తే సామర్థ్య శాతం, విత్తనాల స్వచ్ఛత, అన్యపదార్థం చేరిక మొదలైన విషయాలు సూచించే చీట్లు ప్రతి సంచిమీదా అతికించబడతాయి

విత్తనాల స్టోర్లు మేలురకం విత్తనాలు త్వరితంగా వ్యాప్తి చెందడాన్ని సుకరం చేసే నిమిత్తం 433 విత్తనాల స్టోర్లు నిర్మించబడినాయి బ్లాకు కొకటి చొప్పున ఇవి నిర్మించబడినాయి మిగిలిన 12 విత్తనాల స్టోర్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నది విత్తనాలే కాకుండా క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు, రసాయనిక ఎరువులు వంటి ఇతర వ్యవసాయ వస్తువులు కూడ ఈ స్టోర్ల ద్వారా లభ్యమవుతాయి

విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ సంబంధమైన ఇతర వస్తువుల కోసం 50 ఎకరాలు అంతకుమించి విస్తీర్ణం గల పెద్ద తరహా విత్తనాల క్షేత్రాల కన్నిటికి విత్తనాల స్టోర్లను నిర్మించడానికి కూడ వ్యవసాయశాఖ, కార్యక్రమం రూపొందించింది

రసాయనిక ఎరువులు :

వ్యవసాయోత్పత్తిని అధికం చేయాలంటే రైతులకు కావలసిన ప్రమాణాలలో రసాయనిక ఎరువులను సత్వరంగా సరఫరా చేయడం ముఖ్యమని అన్ని స్థాయిలలోను గుర్తించబడింది. ఆంధ్రప్రదేశ్ లోని వ్యవసాయదార్లు రసాయనిక ఎరువుల పట్ల అత్యంతానురక్తి కలిగియున్నారు. వ్యవసాయదారులకు రసాయనిక

ఎరువులు 800 వ్యవసాయశాఖ డిపోల ద్వారాను, 3,200 సహకార డిపోల ద్వారాను సరఫరా అవుతున్నాయి

1963–64 సంవత్సరంలో రాష్ట్రంలో 4,75 000 టన్నుల అమ్మోనియం సల్ఫేటును– 1,58,000 టన్నుల అమ్మోనియం సల్ఫేటు, 73,000 టన్నుల యూరియా, 68 000 టన్నుల అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు, 67 500 టన్నుల కాల్షియం అమ్మోనియం నైట్రేటు – పంపిణీ చేయడానికి ఉద్దేశించ బడింది కాగా, 3,24,900 టన్నుల అమ్మోనియం సల్ఫేటును భారత ప్రభుత్వం కేటాయించింది ఇదికాక ప్రత్యేకించి ప్యాకేజి జిల్లా అయిన పశ్చిమ గోదావరికి, (ఫ్లూక్యూర్డు వర్జీనియా) పొగాకు, ప్రత్తి పంటలకు గాను 25,500 టన్నుల అమ్మోనియంసల్ఫేటును ప్రత్యేకంగా కేటాయించబడింది దీనితో ఈ రాష్ట్రానికి కేటాయించిన అమ్మోనియంసల్ఫేటు రూపంలోని నత్రజని రసాయనిక ఎరువుల మొత్తం పరిమాణం 3 50 400 టన్నులు అయింది పంపిణీ చేయాలని తలపెట్టబడిన పరిమాణంలో ఇది 73 8 శాతం పైఎరువులు కాక ఈ సంవత్సరం రాష్ట్రంలో మరో 35,000 టన్నుల అమ్మోనియం ఫాస్ఫేటు (20 ఎన్, 20 పి) ను కూడా పంపిణీ చేయడానికి ప్రతిపాదింపబడింది ప్రస్తుతం ఉన్న నత్రజని రసాయనిక ఎరువుల నిల్వ 1 50 లక్షల టన్నులు సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నది రాష్ట్రానికి అవసరమైన రసాయనిక ఎరువుల్లో ప్రధానభాగం దిగుమతుల ద్వారా లభ్యమవుతున్నది కొత్తగూడెం విశాఖపట్టణాలలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించడానికి ప్రతిపాదింపబడింది ఈ ఫ్యాక్టరీల వల్ల ఈ రాష్ట్రపు రసాయనిక ఎరువుల అవసరాలు చాలవరకు తీరుతాయి

1964-65 సంవత్సరానికి దశలవారీ కార్యక్రమం :

1964–65 లో అమోనియం సల్ఫేటు రూపంలో 5,50,000 టన్నుల నత్రజని రసాయనిక ఎరువులను పంపిణీచేయడానికి తలపెట్టబడింది ప్యాకేజి పథకానికి, ఎఫ్ సి వి పొగాకుకు సంబంధించి ప్రత్యేకమైన కేటాయింపులను చేయమని భారత ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది 1964–65 లో కూడ వ్యవసాయదార్ల అవసరాలను తీర్చడంలో ఎలాంటి చిక్కు ఉండబోదని భావించబడుతున్నది

పంపిణీ ఏర్పాట్లు .

నత్రజని రసాయనిక ఎరువుల కేటాయింపు అధికమయింది అవసరమయిన మేరకు ఈ ఎరువులు లభ్యమవుతున్నాయి ఇందువల్ల వ్యవసాయదారులు అధికోత్పత్తిని సాధించడానికిగాను తమకు అవసరమయిన మేరకు ఈ ఎరువులను

పూర్తిగా పొందే నిమిత్తం నత్రజని రసాయనిక ఎరువులన్నిటి పంపిణీ పైన విధించిన నిర్బంధాలన్నిటినీ తీసి వేయడం జరిగింది రసాయనిక ఎరువులు ఇప్పుడు సులభంగా దొరుకుతున్న కారణంగా జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితుల (ఈ ఎరువుల పంపిణీ బాధ్యత లేకుండా చేయబడింది రసాయనిక ఎరువుల పంపిణీ బాధ్యత ఇప్పుడు జిల్లా కలెక్టర్లకు అప్పగించబడింది

కేంద్ర రసాయనిక ఎరువుల మొత్తం నిలువనుండి సరఫరాఅయ్యే నత్రజని రసాయనిక ఎరువుల పంపిణీ బాధ్యత ఈ రాష్ట్రంలో గుత్త ప్రాతిపదికపై సహకార సంఘాలకు అప్పగించబడింది తెలంగాణా ప్రాంతంలో కొన్ని తావుల్లో సహకార సంఘాలు ఈ విషయంలో ముందుకు రాలేదు ఇట్టి సందర్భాలలో వ్యవసాయశాఖ ఈ పనిని కూడా నిర్వహిస్తున్నది వ్యవసాయ దారులు తమకు కావలసిన ఎరువులను గరిష్ట పరిమితి మేరకు సహకారసంఘాల నుండి గాని వ్యవసాయశాఖ డిపోలనుండి గాని కొనవచ్చును వారు కొనే ఎరువుల పరిమాణం విషయంలో ఎలాంటి నిర్బంధం ఉండదు

రాష్ట్రానికి రసాయనిక ఎరువుల సరఫరా క్రమేణా అధికమవుతున్న ఫలితంగా, వీటి పంపిణీ విషయంలో గుత్తాధికారం ఇవ్వబడిన సహకార సంఘాలు తాము ఈ ఎరువుల ఖరీదును వ్యవసాయ శాఖకు పూర్తిగా చెల్లించి స్టాకులను విడిపించుకోవడానికి తగిన డబ్బును సమకూర్చుకొనే విషయంలో ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వానికి విన్నవించుకొన్నాయి ఇందువల్ల ప్రభుత్వమువారు ఈ సహకార సంఘాలకు కన్‌సైన్‌మెంటు క్రెడిట్ ప్రాతిపదికపై ఈ ఎరువులను సరఫరా చేయడానికి ఉదారంగా అనుమతించారు ఈ పద్ధతి ననుసరించి -టోకు సంఘాలకు రసాయనిక ఎరువులు విషయంలో పరపతి సౌకర్యం కల్పించబడుతుంది, ఆర్నెల్లలోగా అప్పు మొత్తాన్ని చెల్లించాలి ఈ కాలవ్యవధికిగాను 3 1/2 శాతం వడ్డీ కూడ చెల్లించాలి అమ్మకాలు జరిగిన తరువాత ఏడు రోజులలోగా ఆ మొత్తాన్ని సంఘాలు చెల్లించాలి అలా చేయని పక్షంలో 7 1/2 శాతం ప్రకారం వడ్డీ వసూలుచేయబడుతుంది పరపతి సౌకర్యాలను అధికంచేసి రసాయనిక ఎరువులను కొనే నిమిత్తం ఆ సౌకర్యాలను రైతులకు ఇప్పటికంటే ఎక్కువగా కలిగించడానికి ప్రతిపాదింపబడింది

ఈ రాష్ట్రంలో సూపర్ ఫాస్ఫేట్ల సరఫరా పరిస్థితి చాలా సంతృప్తి కరంగా ఉంటున్నది మౌలాలి, తాడేపల్లి, కొవ్వూరులలో ప్రస్తుతమున్న ఫ్యాక్టరీలు పటా లక్ష టన్నులకు పైగా సూపరుఫాస్ఫేటును ఉత్పత్తి చేస్తున్నాయి ఇంతే కాకుండా పెద్ద పరిమాణంలో స్టూఫర్ ఫాస్ఫేటు ఎరువు దక్షిణమండలపు

లోని ఇతర రాష్ట్రాలలో వున్న ఫ్యాక్టరీలనుండి లభ్యమవుతున్నది ఆంధ్రప్రదేశ్ లోని రైతులు తమకు కావలసిన సూపర్ ఫాస్ఫేటు నంతా సబబైన ధరలకు పొందగలుగుతున్నారు

స్థానిక ఎరువు వనర్లు :

అధికంగా పంట దిగుబడులను పొందాలంటే భూసారాన్ని అభివృద్ధి చేసి నిర్వహించడం అత్యంత అవసరం కంపోస్టు, పచ్చి ఎరువు— ఇవి ముఖ్యమైన సేంద్రియపు ఎరువులు "స్థానిక ఎరువు వనర్లను ఇంకా ఎక్కువగాను ఉత్తమంగాను" ఉపయోగించుకొనే నిమిత్తం ఒక ప్రత్యే పథకం రాష్ట్రంలో అమలులో వున్నది పశువుల ఎరువును కంపోస్టులను, సక్రమంగా చేసే పద్ధతులను రైతులకు ప్రదర్శనపూర్వకంగా తెలియచేయబడు తున్నది ఈ పథకం క్రింద ఇంతవరకు 12 765 మంది వ్యవసాయదార్లు శిక్షణ పొందారు పట్టణాల్లోని చెత్త చెదారాన్ని ప్రోగుచేయడానికి గాను ట్రక్కులను కొనడానికి దానిని మలమూత్రాదులతో కలిపి కంపోస్టు చేయడానికిగాను మునిసిపాలిటీలకు ఋణాలు ఇవ్వబడుతున్నాయి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో కంపోస్టు ఎరువు తయారీకి సంబంధించిన సరియైన పద్ధతులను వాడుకలోకి తెచ్చే నిమిత్తం రాష్ట్రస్థాయిలో కంపోస్టు అభివృద్ధి పథకాల నన్నిటిని ఏకీకృతం చేయడానికి ప్రతిపాదింపబడింది

పచ్చి ఎరువు :

పచ్చి ఎరువు చాలా చౌకగా లభించే సేంద్రియపు ఎరువు తెలంగాణాలో పచ్చి ఎరువు వాడకాన్ని ప్రచారంలోకి తెచ్చే నిమిత్తం వ్యవసాయదారులను ప్రోత్సహించడానికిగాను ప్రతి ఇంపీరియలు మణుగు విత్తనాలకు ఒక్కొక్క రూపాయ చొప్పున ఏటా 300 మెట్రిక్ టన్నుల మేరకు సబ్సిడీ ఇవ్వడానికి సంబంధించిన పథకమొకటి మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలు నందున్నది విత్తనాల సేకరణ నిమిత్తం పొలాల గట్లమీద పచ్చి ఎరువు మొక్కలను పెంచడానికి గాను వ్యవసాయదారులకు జీలుగు జనుము విత్తనాలు నాలుగు ఔన్సుల ప్యాకెట్లలో పంపిణీ చేయబడుతున్నాయి పచ్చి ఆకులను ఇచ్చే మొక్కలను పెంచేటందుకు రైతులను ప్రోత్సహించడానికిగాను బహుమతి పథక మొకటి అమలులో ఉన్నది దీని ప్రకారం సంవత్సర కాలంలో తాలూకాలో అత్యధిక సంఖ్యలో యీ మొక్కలను పెంచిన రైతుకు పది రూపాయల విలువచేసే వ్యవసాయ పనిముట్టు బహూకరించబడుతుంది గ్రామంలో

అత్యధిక సంఖ్యలో చెట్లు పెంచటానికి కారణభూతులైన గ్రామాధికారికి రోలింగు వెండికప్పు బహూకరించబడుతుంది ఈ బహూకరణ నిమిత్తం తాలూకా స్థాయిలో గ్రామాధికారి ఎంపిక జరుగుతుంది పచ్చి ఎరువుల కొనుగోలుకోసం సరసమైన వడ్డీకి ఋణాలు రైతులకు లభ్యమవుతున్నాయి నామ మాత్రపు ధరలను చెల్లించి అడవులనుండి ఆకులను పొందగోరే రైతులకు అటవీశాఖ సదుపాయం కలిగిస్తున్నది.

సస్యరక్షణ :

ఇతర మేలురకం వ్యవసాయ పద్ధతులను అనుసరించడంతో పాటు తగిన సస్యరక్షణ చర్యలనుకూడ తీసికొన్నప్పుడే ఉన్నత స్థాయిలో ఉత్పత్తిని సాధించడం వీలవుతుంది అనేక పంటలకు సంబంధించి అనేకజిల్లాలలో ప్యాకేజి కార్యక్రమం అమలుపరచబడుతున్నది. నీటి పారుదల నమ్మకంగా జరిగే ప్రాంతాల విస్తీర్ణంకూడ అధికమవుతున్నది. వీటన్నిటిదృష్ట్యా సస్యరక్షణ చర్యలను మరింత తీవ్రంగా తీసికోవలసిన అవసరం ఏర్పడింది రైతులుకూడ సస్యరక్షణ చర్యలను అవలంభించాల్సిన అవసరాన్ని క్రమేణా గ్రహిస్తున్నారు ఇది ఎంతో సంతృప్తికరమైన విషయం

గ్రామీణ ప్రాంతాలకు క్రిమిసంహారక మందులను తగినంతగా సరఫరాచేసే నిమిత్తం ఒక కోటి రూపాయలతో రివాల్వింగు నిధిని ఒకదాన్ని ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వంవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు ఈ నిధివల్ల మేలురకం విత్తనాలు, పనిముట్లు, క్రిమిసంహారకమందులు రైతులకు లభ్యంచేయబడుతాయి ఈ సౌకర్యాన్ని కలిగించడంవల్ల ఏటా రు 50 లక్షలకు తక్కువకాకుండా క్రిమిసంహారక మందుల పంపిణీ జరుగుతుంది ఈ విషయంలో ఒక నిర్ణయం తీసికొనే వరకు, తాత్కాలిక చర్యగా వ్యవసాయశాఖ ఏజెన్సీల ద్వారా క్రిమిసంహారక మందులను కొనుగోలుచేసి పంపిణీ చేయడంకోసం రు 25 లక్షల స్వల్పకాలిక ఋణాన్ని మంజూరు చేయవలసిందిగా భారతప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది క్రిమిసంహారక మందులకు సంబంధించి రైతుల అవసరాలను తీర్చేవిషయంలో ఈ సదుపాయాలు ఎంతో ఉపకరిస్తాయి

సంచార సస్యరక్షణ దళాలు ఏర్పాటు చేయడమన్నది రాష్ట్రంలో మరో విశేషాంశం ప్రస్తుతం 8 సంచారవ్యాయామాలు పనిచేస్తున్నాయి పంటలకు తెగుళ్లు తగిలినప్పుడు యీ వ్యాయములు తెగుళ్లు ప్రబలిన ప్రాంతాలకు సహాయాన్ని అతి త్వరగా అందజేస్తాయి ఈ వ్యాయములు అవసరమైన క్రిమిసంహారక మందులు,

సాంకేతిక సిబ్బంది, సస్యరక్షణ పరికరాలకు యీ ప్రాంతాలకు అతి శీఘ్రంగా తరలిస్తాయి ఇటీవలి సంవత్సరాలలో వరికి తగిలే కాండందొలుచు పురుగు కోస్తా జిల్లాలలో ఒక పెద్ద సమస్యగా పరిణమించింది రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ యీ సమస్యపట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నది మామూలు పరికరాలలో పెద్ద ఎత్తున నివారణ చర్యలను అమలుజరపడమే కాకుండా వరిపొలాలు ఒకదానికొకటి అనుకుని విస్తృతంగా వ్యాపించివున్నతావులలో విమానాలద్వారాకూడ నివారణ చర్యలు తీసికోబడుతున్నాయి ఇప్పుడు గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో యీ తెగులును అరికట్టడంకోసం వైమానిక చర్యలు తీసికోబడుతున్నాయి 50,000 ఎకరాలకుపైగా వరిభూముల్లో యీ చర్యలు ఇప్పుడు తీసికోబడుతున్నాయి క్రిమిసంహారక మందులను వాడటమేకాకుండా ఈపురుగు బాధకు తట్టుకొనగలిగే వరిరకాలను అభివృద్ధిచేసే ఉద్దేశంతో తెనాలిలో పరిశోధనా కేంద్రాన్నొకదానిని స్థాపించడానికి ప్రతిపాదింపబడింది ఈ కార్యక్రమం నిమిత్తం రు 0 98 లక్షలు యీబడ్జెటులో కేటాయించబడింది ఇందువల్ల ముందు ముందు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది వైమానిక చర్యల విషయంలో రైతులు క్రమేణా విశేషాదరాన్ని ప్రదర్శిస్తున్నారు గనుక పంటలకుతెగుళ్లు తగిలినప్పుడు బయటినుండి సహాయంకోసం ఎదురుచూడకుండా వెంటనే తెగుళ్లనరికట్టే చర్యలను తీసికోవడానికి వీలుగా రు 5 40 లక్షల వ్యయంతో హెలికాప్టరు నొకదాన్ని కొనడానికి ప్రభుత్వంవారు ప్రతిపాదిస్తున్నార

సస్యరక్షణ పరికరాల ఖరుదు చాల ఎక్కువ సాధారణ రైతుయొక్క కొనుగోలుశక్తి వీటిని కొనడానికి చాలినంతగా లేదు ఇందువల్ల రైతులు సస్యరక్షణ పరికరాలను కొనుగోలు చేసేటందుకు వీలుగా ప్రభుత్వంవారు 50 శాతం సబ్సిడీని యిస్తున్నారు ఇంతవరకు యీ సహాయం చేతితో నడుపబడే యంత్రాల కొనుగోలు విషయంలో మాత్రమే ఇవ్వబడేది విద్యుచ్ఛక్తి సహాయంతో పనిచేసే యంత్రాలు విస్తృత ప్రాంతాలలో సస్యరక్షణ చర్యలు తీసికోవడానికి బాగా ఉపయోగపడతాయి గనుకను, పంచాయితీలు, అభివృద్ధి భావాలుగల వ్యవసాయదారులు వీటి కొనుగోలు చేయగోరుతున్నందువల్లను 1964-65లో యంత్రశక్తితో పనిచేసే పరికరాల కొనుగోలు విషయంలోకూడ యీ సహాయపద్ధతిని ప్రవేశపెట్టడానికి ప్రతిపాదింపబడింది

పనిముట్లకోసం ఇనుము, ఉక్కు :

రేకులు తప్ప వ్యవసాయావసరాలకు కావలసిన బాపతు అన్నిరకాల ఇనుమును, ఉక్కును పంపిణీచేయడంలో ఉండే కంట్రోలును భారతప్రభుత్వం సడలిం

చింది ప్రస్తుత కార్యవిధానాన్నిబట్టి బండీ పట్టాలు, ఇరుసులు మొదలగువాటికి స్క్వేర్లువంటి ఇనుము, ఉక్కు రకాలను ఎవ్వరైనాసరే పర్మిటు లేకుండానే పొందవచ్చును జి సి రేకులు, తదితర రేకుల సరఫరాస్థితి ఏమీ బాగుపడలేదు ఈ విషయంలో సరఫరాలు ఎక్కువ చేయమని భారతప్రభుత్వాన్ని కోరడమైంది 7,730 టన్నుల ఇండెంటుకుగాను 1963-64లో ఇంతవరకు 2,031 టన్నుల ఇనుము, ఉక్కు అందింది అందులో 928 టన్నుల షీట్లుకూడా ఉన్నాయి దీనితోపాటు 310 టన్నుల రద్దీ ఇనుము, ఉక్కుకూడా అందింది అది వ్యవసాయ పనిముట్లను తయారు చేయడానికై కమ్మరిపనివాళ్ళకు పంపిణీచేయడం జరిగింది ఆ విధంగా తయారు చేయబడిన పనిముట్లు సబబైన రేట్లలో రైతులకు అమ్మబడుతూ వున్నాయి

మేలురకం వ్యవసాయపనిముట్లను ప్రజలలో ఎక్కువగా ప్రచారం చేయడం కోసం 1964-65లో మేలురకం వ్యవసాయ పనిముట్లను తగ్గింపు ధరలతో పంపిణీ చేసే పథకం ఏర్పాటుచేయబడింది ఈ పథకంక్రింద ఎంపిక చేయబడిన మేలురకం పనిముట్లను వ్యవసాయదారులకు 25 శాతం సబ్సిడీపై అమ్మడానికికూడా తలపెట్ట బడింది 1964-65 సంవత్సరానికి ఈ పథకంకోసం రూ. 5 00 లక్షలు కేటా యించబడ్డాయి

సాంద్ర వ్యవసాయ పథకం:

"ప్యాకేజి కార్యక్రమం" అని వాడుకలోవున్న సాంద్రవ్యవసాయ పథకం 1960-61 రాబీ పంటకాలంలో పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రారంభించబడింది. వ్యవసాయదార్లకు కావలసిన సదుపాయాలనన్నిటిని సమకూర్చడంద్వారా సాధ్యమైనంత తక్కువకాలంలో వ్యవసాయోత్పత్తిని అధికం చేయడమే ఈ కార్యక్రమంయొక్క ఆశయం ఈ పథకానికి ఫోర్డుఫౌండేషను, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంచేసుకొన్న దామాషాలో సమిష్టిగా ఆర్థిక సహాయం చేస్తున్నాయి దీనిక్రింద 5 సంవత్సరాల కాలానికిగాను రూ 100 లక్షలు కేటాయించబడ్డాయి ఈ కార్యక్రమం ముఖ్యాంశాలు ఏమంటే—

(1) ప్రతి వ్యవసాయదారుడికి సంబంధించి వ్యవసాయోత్పత్తి ప్లానులను తయారుచేయడం,

(2) వ్యవసాయోత్పత్తి ప్లానునుబట్టి మేలురకపు విత్తనాలు, క్రిమి సంహారక మందులు, రసాయనిక ఎరువులు మొదలైన అవసరాలను తెలుసుకోవడం;

(3) వ్యవసాయదారులకు యీ అవసరాలను సంపూర్ణంగాను, సకాలం లోను అందజేయడం,

(4) వ్యవసాయ అవసరాలను తీర్చడానికి తగిన పరపతి కల్పించడం,

(5) శాస్త్రీయ విధానంలో వ్యవసాయదార్లకు శిక్షణ ఇవ్వడానికి రైతుల పొలాలలో అనేక ప్రదర్శనలు ఏర్పాటుచేయడం

వరి, చెరకు, మిర్చి, అరటి పంటలతో 20 బ్లాకులలో ప్రారంభించిన యీ పథకం 1963 ఖరీఫ్ పంటకాలంనుండి జిల్లాలోని మొత్తం 25 బ్లాకులలో వరి తర్వాత చెరుశెనగకు, పళ్లతోటలు, కూరగాయలు, కొబ్బరి, పొగాకు పంటలకు పూర్తిగా విస్తరింపచేయబడింది

వీటి ఫలితాలు చాలా ప్రోత్సాహకరంగా ఉండటం సంతోషించదగ్గ విషయం మొదటి రాబీ ఎంటకాలంలోనే గత మూడు సంవత్సరాల సగటు పంటకంటె వరిపంటలో 38 శాతం, మిర్చిపంటలో 22 శాతం అధికంగా ఫలితాలు వచ్చినట్లు రికార్డు చేయబడింది, ఈ అధిక ఫలితాలు ముందు సంవత్సరాలలోకూడా ఉండేట్లు ఏర్పాట్లు చేయబడ్డాయి వర్తమాన సంవత్సరంలో ముఖ్యమైన వరిపంట, కోతకువచ్చిన సమయంలో అధిక వర్షాలకు గురైనప్పటికి, అది సగటున ఎకరం ఒక్కంటికి 2296 పౌన్ల పంట పండింది ప్యాకేజి కార్యక్రమానికి ముందు మూడు సంవత్సరాలలో వరి సగటున 1769 పౌన్ల పంట పండింది 1957-58 1959-60 వరకు జరిగిన ఉత్పత్తికంటె 1960-61 నుండి 1962-63 వరకు (1960-61, 1962-63లో పంటప్రాంతం ఎక్కువైనందువల్ల లభించిన అదనపు ఉత్పత్తిని మినహాయించిన తరువాత) జరిగిన ఉత్పత్తి 1,37,107 మెట్రికు టన్నులు అధికం సాధారణంగా ఫిబ్రవరిలో వరినాట్లు వేయడం జరుగుతోంది కాని ఏప్రిల్ మాసాంతానికి మామూలుగా వుండే నీటి ఎద్దడిని తొలగించడానికి, రెండవ వరిఎంట క్రింద భూమిని ఎక్కువచేయడానికి గాను నాట్ల కాలాన్ని ఫిబ్రవరికి బదులు జనవరి మొదటి పక్షానికి మార్చే ఉద్దేశంతో 1962-63లో దాళ్వా వరిప్రాంత మంతటా కర్షకులకు చెందిన 40 కమతాలలో ప్రయోగాత్మకమైన ప్లాట్లు ఏర్పాటు చేయబడినాయి నారుమళ్ళలోను, పొలాలలోను ఎంట పెరుగుతున్నప్పుడు అవసరమైన కాలంలో సమపాళ్ళలో ఎరువులు వేయబడి, తెగుళ్ళ నివారణ చర్యలు తీసుకోబడినాయి వీటి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి వీటివల్ల ఎకరా ఒక్కంటికి సగటున 3,540 పౌన్ల పంట పండించవచ్చునీ, పంటను మే మొదటిపక్షానికి బదులు ఏప్రిలు మొదటిపక్షంలోనే కోయవచ్చని తెలిసింది. రానున్న దాళ్వా వరి పంటకాలంలో దాళ్వా వరిని

పండించే ప్రయోగాత్మకమైన ప్లాట్లను జిల్లాలో 125 కమతాలకు విస్తరింపచేయడం జరిగింది

పశ్చిమగోదావరి జిల్లాలో ప్యాకేజి కార్యక్రమంద్వారా లభించిన అనుభవం దృష్ట్యా వ్యవసాయదార్లకు కావలసిన అన్ని అవసరాలను సకాలంలో లభ్యమయ్యేటట్లు, సులభంగా అందుబాటులో ఉండేట్లు చేసి, శాస్త్రీయ సాగుపద్ధతులను అవలంబించిన యెడల, అచిరకాలంలోనే అన్ని ముఖ్యమైన పంటల దిగుబడిని అధికంచేయడం సాధ్యమని కనుగొనబడింది

పదిజిల్లాలలో సవరించిన ప్రాతిపదికపై ప్యాకేజి కార్యక్రమం.

గత మూడు సంవత్సరాలలో పశ్చిమగోదావరి జిల్లాలో సాంద్రవ్యవసాయ జిల్లా కార్యక్రమంవల్ల లభించిన ప్రోత్సాహకరమైన ఫలితాలదృష్ట్యాను, తగినంత ఎక్కువగా బియ్యపు నిల్వలను సమకూర్చుకొనే ఉద్దేశంతోను, జొన్న, రాగి, మొక్కజొన్న, చెరకు, వేరుశెనగ, ప్రత్తి, అరటి కూరగాయలవంటి ఇతరపంటల ఉత్పత్తిని సాధ్యమైనంత అధికంచేసే ఉద్దేశంతోను 1963 ఖరీఫ్ పంట కాలంనుండి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, నిజామాబాదు, వరంగల్లు, కరీంనగరు, మహబూబ్‌నగరు జిల్లాలలో సవరించబడిన ప్యాకేజి పథకం అములుపరచబడింది అధిక ఆహారోత్పత్తిని త్వరితంగా సాధించడానికి నమ్మకమైన నీటిపారుదల వసతి చాలినంత వర్షపాతమూ ఉన్న ప్రాంతాలలోని వ్యవసాయదార్లకు కావలసిన వ్యావసాయిక అవసరాలన్నింటిని సరఫరా చేయడంపై కేంద్రీకరించడమే మార్గం,

1963లో 150 బ్లాకులలో ఈ పథకాన్ని అములుపరచడం జరిగింది ఈ పథకం 40 శాతం భూమికి వర్తిస్తుండేది 1964-65 లో ఈ వర్తింపును పై 150 బ్లాకులలోను 70 శాతానికి పెంచడానికి తలపెట్టబడింది మూడవ ప్రణాళిక ఆఖరుకు మొత్తం బ్లాకులు ఈ పథకం క్రిందికి వస్తాయి

సకాలంలో వ్యవసాయదార్లకు, మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, తెగుళ్ల మందులు, ఋణ సౌకర్యాలు, సాంకేతిక సలహాలు మొదలైన ఉత్పత్తి అవసరాలన్నింటిని తీర్చడమే ఈపథకంయొక్క ఉద్దేశం వరి విత్తనాలు, తెగుళ్ల మందులు, సస్యరక్షణ పరికరాలు, మేలురకం వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీగా వ్యవసాయదారులకు రూ 9 00 లక్షలమొత్తం లభ్యమయ్యేట్లు చేయడం జరిగింది సాంద్ర ఎరువు పథకం, తక్కావీలక్రింద వ్యవసాయదార్లకు ఇచ్చే ఋణ సౌకర్యాలకుగాను రూ 37 25 లక్షల మొత్తం కేటాయించడం జరిగింది. ఇంతేకాకుండా, మామూలు పరపతి పరిమితిక్రింద కేంద్ర సహకార బ్యాంకులు ఋణాలనుకూడా మంజూరు చేశాయి భారత ప్రభుత్వంనుండి యింకా ఎక్కువ

ధరవతి సౌకర్యాలను పొందేవిషయం పరిశీలనలో ఉంది ఉమ్మడి ప్రదర్శన క్షేత్రాలను ఆధునిక వ్యవసాయ పద్ధతులతో కూడివున్న కార్యక్రమం క్రింద గ్రామాలన్నింటిలోను పెంచడం జరిగింది ఈ పద్ధతులను వ్యవసాయదార్లు ఎంత గానో మెచ్చుకొంటున్నారు ఈపథకం ఇటీవలనే చురుకుగాసాగడం మొదలైంది ఇది సత్ఫలితాలను ఇవ్వగలదని ఆశింపబడుతున్నది

అనంతపురం, ఆదిలాబాదుజిల్లా మెట్టప్రాంతాలకు సాంద్ర సేద్య పథకం.

నీటిపారుదల సౌకర్యాలున్న రాష్ట్రంలోని 10 జిల్లాలలో సవరింపబడ్డ సాంద్ర పథకం అమలుపరచడానికి తోడుగా రాష్ట్రంలోని అనిశ్చిత వర్షపాతం గల ప్రాంతాలలో మేలురకపు మెట్ట సాగు పద్ధతులను అనుసరిస్తూ అదనపు ఉత్పత్తికి గల అవకాశాలను వినియోగించుకోవడానికి కూడా కార్యక్రమం రూపొందించ బడింది ఈ సాంద్రపథకం అనంతపురం, ఆదిలాబాదు జిల్లాలలోని 20 బ్లాకులలో 19'3-64 రాబీ పంటకాలంలో జొన్నపంట వేసి ప్రారంభించడం జరిగింది

ప్రయోగాలవల్ల పొందిన ఫలితాలు ఆధారంగా యీ క్రింది మెట్ట సాగు విధానాలు వివిధ ప్రాంతాలలో రూపొందించబడ్డాయి [illegible] వర్షపాతం లభ్యం అయ్యే ప్రాంతాలలో ఉత్పత్తి 10 నుండి [illegible] పెరుగుతుంది—

(ఎ) గట్లు వేయడం,

(బి) చదునుచేయడం,

(సి) వాలు (కంటూరు) సాగు,

(డి) పీలికసేద్యం, మిశ్రమపైర్లు,

(ఇ) మూడు సంవత్సరాల కొకసారి లోతుగా దున్నడం,

(ఎఫ్) పశువులు ఎరువులు వేయడం—వీలైతే ఏటేటా (ఎకరానికి 5 బండ్ల ఎరువు),

(జి) చాలులో విత్తనాలు చల్లడం,

(హెచ్) విత్తనాలను కొంత యెడంయెడంగా వేయడం, విత్తనాలను సంఖ్యను తగ్గించడం,

(ఐ) అంతరకృషి, కలుపుతీత

ఈ పథకంక్రింద, వ్యవసాయదార్లకు యీక్రింది సౌకర్యాలు లభిస్తాయి—

(1) ఒక్కొక్క బ్లాకుకు వేయి రూపాయల చొప్పున చీడల మందులకు 50 శాతం సబ్సిడీ,

(ii) ఒక్కొక్క బ్లాకుకు రూ 500 ల చొప్పున సస్య సంరక్షణ పరికరాలకు 50 శాతం సబ్సిడీ,

(iii) ఒక్కొక్క బ్లాకుకు 540 పౌన్ల చొప్పున పచ్చిఎరువు విత్తనాల ఉచిత పంపిణీ;

(iv) ఒక్కొక్క బ్లాకుకు వేయి రూపాయలు ఖరీదుచేసే మెట్టసాగు పరికరాల సరఫరా.

వాణిజ్య పంటల అభివృద్ధి కార్యక్రమం

ప్రత్తి: రాష్ట్రంలో ప్రత్తి ఒక ప్రధానమైన వాణిజ్యపంట అది వస్త్ర పరిశ్రమకు ముడిపదార్థాన్ని లభ్యంచేస్తుంది మూడవ ప్రణాళిక ఆఖరునాటికి 0 65 లక్ష బేళ్ళ అదనపు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంకోసం కృష్ణా, గుంటూరు జిల్లాలలో వరితర్వాత ప్రత్తిపండించే కార్యక్రమాలు అనుసరించబడుతున్నాయి పీటిలో ఒకమైన ప్యాకేజి కార్యక్రమం క్రింద మేలురకం విత్తనాలను, రసాయన ఎరువులను చీడల మందులను, పారుదల సౌకర్యాలను లభ్యంచేయడం ద్వారా అదనపు ఉత్పత్తి సాధించబడుతుంది 1963-64 సంవత్సరానికి 2 000 టన్నుల అమ్మోనియం సల్ఫేటు ప్రత్యేక కోటాను కేటాయించడం జరిగింది 100 టన్నుల సెవిన్‌కూడ సరఫరా చేయబడింది అదిఒక క్రొత్త తెగుళ్ళమందు పత్తికాయలు దొలుచు పురుగులను నివారిస్తుందది వ్యవసాయ రంగంలో ఎల్లప్పుడు ముందంజ వేసే కృష్ణా, గుంటూరు జిల్లాల రైతులు ఈ సంవత్సరంలో 21,700 ఎకరాలలో పి 216 ఎఫ్ పొడుగుపింజగల ప్రత్తిని నీటిపారుదలతో పండించడం ఎంతో సంతోషించదగ్గ విషయం ఈ విజయం సాధించినందుకు భారత ప్రభుత్వ అదనపు వ్యవసాయ కమీషనరు భారత కేంద్ర ప్రత్తి సంఘం కార్యదర్శి ప్రశంసించారు ప్రస్తుతం ఉత్పత్తి అయ్యే ప్రత్తి అణుకు చీరాలలోని నూలు మిల్లులకు లభ్యం చేయబడుతుంది మూడవ ప్రణాళిక ఆఖరునాటికి పి 216 ఎఫ్ క్రింది భూమిని 50 000 ఎకరాలకు పెంచడానికి తలపెట్టబడింది చాల పొడుగాటి పింజగల సీ అయిలెండు ప్రత్తిని ప్యాకేజి కార్యక్రమం క్రింద తుంగభద్రా ప్రాజెక్టు ప్రాంతంలో యెమ్మిగనూరులోని 70 ఎకరాలలో పరిమితంగా ప్రవేశపెట్టడం జరిగింది దానివల్ల వచ్చిన ఫలితాలు చాల ప్రోత్సాహకరంగా ఉన్నాయి ఎకరా ఒక్కంటికి 2,500 పౌన్ల వరకు ఎర్రప్రత్తి పండింది అది రూ 2,500 లు చేస్తుంది ప్యాకేజి కార్యక్రమం క్రింద, తెగుళ్ళ నివారణకు గాను ఎకరా ఒక్కంటికి రూ 50 లు, విత్తనాలకు క్వింటలు ఒక్కంటికి రూ 3 లు సబ్సిడీగా ఈయడం జరిగింది 1964-65 లో ప్యాకేజి కార్యక్రమం క్రింద సీ అయిలెండు ప్రత్తి పండే భూమిని 500 ఎకరాలకు పెంచాలని ఉద్దేశించబడింది రైతులకు ప్రత్యేక

సదుపాయాలు కల్పించబడిన కారణంగా, 1962–63 లో 17,000 బేళ్ళ ప్రత్తి అదనంగా పండించబడింది

నూనెగింజలు దేశంలో నూనెగింజలను పండించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రముఖస్థానం వహిస్తుంది ఆముదాలను పండించడంలో మొదటి స్థానాన్ని, వేరుశెనగ పంటలో మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది నూనెగింజల ఉత్పత్తిలో తగినంతగా పెరుగుదలను సాధించే ఉద్దేశంతో, ఏకీకృత నూనెవిత్తనాల అభివృద్ధి పథకం ఒకటి పనిచేస్తూ వున్నది మూల విత్తనాలను, ప్రాతిపదిక విత్తనాలను ఉత్పత్తి చేయడంద్వారానూ, మేలురకంవిత్తనాలను వాడడంలోను సరైనమిశ్రమ సాగును వీలైనప్పుడు రెండు పంటలను పండించడంలోను, తగినంత ఎరువును వేయడంలోను, సకాలంలో సస్యసంరక్షణచర్యలను తీసుకోవడంలోను, తీవ్రమైన ప్రచారం చేయడం ద్వారానూ నూనెగింజల ఉత్పత్తిలో తగినంత అభివృద్ధిని సాధించడమే యీ పథకం ఆశయం మూడవ ప్రణాళికా కాలంలో యీ పథకం క్రింద 4 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తిలక్ష్యాన్ని సాధించడానికి తలపెట్టబడింది 1963–64 సంవత్సరానికి లక్ష్యం 2 26,672 టన్నులు 1964–65 సంవత్సరానికి 3,13 011 టన్నులు పారుదల సౌకర్యం ద్వారా పండించే వేరుశెనగ కోసం ఎమ్మిగనూరు కాళహస్తి అలంపూరులలో మూడు యూనిట్లతో ప్యాకేజి కార్యక్రమం అమలుజరుపబడుతున్నది 1964–65 లో కృష్ణా జిల్లాలో వేరుశెనగ కోసం మరో ప్యాకేజి యూనిటును చేపట్టడానికి తలపెట్టబడింది ప్రతి సంవత్సరం, 5,000 ఎకరాల ప్రాంతం ఒక్కొక్క యూనిటు క్రిందికి తీసుకొనిరావడం జరుగుతుంది వేరుశెనగ విత్తులు మణుగు ఒక్కంటికి రూ 3 లు, ఎకరా ఒక్కంటికి చీడల మందులకోసం రూ 5 ల సబ్సిడీ యీయడం ద్వారా రైతులకు ప్రోత్సాహం యీయబడుతుంది ఈ పథకంద్వారా 1963–64 లో 7,500 టన్నులు, 1964–65 లో 10,000 టన్నుల అదనపు ఉత్పత్తి సాధించడం జరుగుతుందని అంచనా 1964–65 లో నల్గొండ, మహబూబునగరులలో ఆముదపు పంట కోసం ఒక ప్యాకేజి పథకాన్ని అమలుపరచడానికి కార్యక్రమం రూపొందించ బడింది చీడల మందులు, స్ప్రేయర్ల ఖర్చు క్రింద సబ్సిడీగా 50 శాతం, గట్లు పోయడానికి సబ్సిడీగా 25 శాతం యీయడం జరుగుతుంది 1964–65 లో 20,000 ఎకరాలలో యీ పథకాన్ని వర్తింపచేయడానికి కార్యక్రమం రూపొం దించబడింది 2,000 టన్నుల ఆముదాలు అదనంగా ఉత్పత్తి అవుతాయని అంచనా వేయబడింది

చెరకు చెరకు యొక్క సాంద్ర వ్యవసాయాన్ని ప్రచారం చేయడం కోసం 1963–64 లో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోను, విశాఖపట్నం జిల్లా యెల్లమంచిలిలోను, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోను, నిజామాబాద్

జిల్లా బోధన్‌లో రెండవ కేంద్రము, మొత్తం నాలుగు క్రొత్త అభివృద్ధి కేంద్రాలు ప్రారంభించబడ్డాయి తగ్గింపు ధరలలో వ్యాధిరహిత పరికరాలను యీయడం ద్వారా, తణుకు చక్కెర ఫ్యాక్టరీ ప్రాంతంలో ఎర్రకుళ్లు వ్యాధిని నిర్మూలించే పథకం యీ సంవత్సరంలో రూ 55,000 ల ఖర్చుతో కొనసాగించడం జరిగింది

1964-65 లో, ఆముదాల వలస (శ్రీకాకుళం జిల్లా), నరసీపట్నం, (విశాఖపట్నం జిల్లా), పిఠాపురం, (తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు, (పశ్చిమ గోదావరి జిల్లా), జహీరాబాదు, (మెదక్ జిల్లా) లలో అదనంగా ఐదు అభివృద్ధి కేంద్రాలను ప్రారంభించడానికి తలపెట్టబడింది 1964-65 లో చెరకు ఉత్పత్తిదార్లకు వస్తురూపంలో కొంత సహాయం చేయడానికి కూడా ప్రతిపాదించబడింది అవి బావులు త్రవ్వడానికి, స్ప్రేయర్లను, రెక్క నాగళ్లు, నీటి సంపులు మొదలైన మేలురకం వ్యవసాయిక పనిముట్లను కొనుక్కోవడానికి ప్రదర్శన ప్లాట్లలో అన్ని అభివృద్ధి పనులు చేయడానికి గాను అవి సబ్సిడీల రూపంలో యీయబడతాయి పొలాలలో నేరుగా చెరకును నాటడం కోసం కాలువలను త్రవ్వడంలో ట్రాక్టరు పరికరమైన మిడిల్ బస్టరు ఉపయోగపడుతుందని కనుగొనబడింది దానికి సుమారు 15 నుండి 30 రూపాయల వరకు మాత్రం ఖర్చు అవుతుంది ఇదే పనిని మనుషులు చేస్తే ఎకరా ఒక్కంటికి రూ 100 లు ఖర్చవుతున్నది కృష్ణా జిల్లాలో ఈ పరికరంతో జరిపిన ప్రదర్శనలు చాలా ప్రజాదరణ పొందినాయి రాష్ట్రంలో చెరుకుపంటను విస్తృతంగా అభివృద్ధి చేసిన ఫలితంగా, ఎకరా పంట బాగా అధికమైంది రాష్ట్రంలో పదమూడు మాసాల పైరుకు లభించిన గరిష్ఠ పంట ఎకరానికి 150 5 టన్నులు అంతకాలపు పంటలో ఇది ప్రపంచంలోకెల్లా ఎక్కువ దిగుబడి

పొగాకు. ఎకరం ఒక్కంటికి పొగాకు పంటను అధికం చేయడానికి, పొగాకు విస్తరణ పథకం అమలుపరచబడుతున్నది. ఇందుకుగాను గుంటూరు, ఏలూరులలోని హెడ్‌క్వార్టర్సులో అసిస్టెంటు పొగాకు విస్తరణ అధికారులు అవసరమైన సిబ్బంది పనిచేస్తున్నారు ఈ పథకం క్రింద, వ్యవసాయదారులకు నాణ్యమైన విత్తనాల వినియోగం, మేలురకపు వ్యవసాయ పద్ధతులు, తెగుళ్లు, వ్యాధుల నిర్మూలన, రసాయనిక ఎరువులు ఉపయోగించడం, నేలల పరిశీలన, అనువైన నేలలను ఎంపిక చేయడంలోను, పొగాకుమల్లెను అదుపులో పెట్టడం, సరియైన పదును పద్ధతులు, పంటల మార్పిడి మొదలైనవాటిలో శిక్షణ యివ్వబడుతున్నది రైతుల కమతాలమీద యీ అభివృద్ధి చర్యలను కళ్లకు ప్రదర్శించడం జరుగుతుంది వరంగల్లు, ఖమ్మం, కర్నూలు జిల్లాలలోని క్రొత్త ప్రాంతాలలో సిగరెట్టు పొగాకును అభివృద్ధి చేయడంతో, ఈ ప్రాంతాలకు కూడా ఇప్పుడున్న సిబ్బందితోనే ఈ పథకాన్ని విస్తరించడానికి ప్రతిపాదించబడింది.

ఖారిఫ్ రాబీ ఉద్యమాలు

ఖారిఫ్ రాబీ ఉద్యమాల క్రింద అప్పటికప్పుడు అప్పులివ్వడానికి గాను రూ 30 లక్షల మొత్తం కేటాయించబడింది 1963-64 మధ్యకాలంలో, యీ సీజనల్ ఉద్యమాలు శ్రీకాకుళం, విశాఖపట్నం, అనంతపూర్, కడప, హైదరాబాదు, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు పరిమితమైనవి మిగతా జిల్లాలు సవరించిన ప్యాకేజి పథకం క్రిందకూ పశ్చిమ గోదావరి ఐ ఎ డి పి క్రిందకూ తేబడినవి ఈ తథకం ప్యాకేజి కార్యక్రమ పద్ధతుల్లో అమలుజరుపబడుతుంది ఒక్కొక్క బ్లాకులో ఇరవై గ్రామాలకు అది వర్తింపజేయబడుతుంది

పంటల పోటీలు .

వ్యవసాయదారుల మధ్య ఉత్సాహకరమైన పోటీలు కల్పించి, పంట ఉత్పత్తి పెంచేటందుకు గాను వరి, జొన్న, వేరుశనగ, చెరకు పంటలో పోటీలు రాష్ట్రంలో నిర్వహించబడుతున్నవి 1962-63 వ సంవత్సరంలో రాష్ట్రంలో ఈ క్రింది విధంగా ఆ యా గ్రామాలు ఎకరాకు ఆ యా పంటలను అత్యధికంగా పండించాయి కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు - వరిలో 4236 కి గ్రా , కర్నూలు జిల్లా, మామిడ్లపల్లి జొన్న 1261 కి గ్రా , కర్నూలు జిల్లా, కలచాట్ల వేరుశనగ 1855 కి గ్రా , శ్రీకాకుళం జిల్లా, బొబ్బిలి - చెరకు 129 టన్నుల 545 కి గ్రా రాష్ట్రంలో 1962-63వ సంవత్సరంలో వరి పంట అధికంగా పండించిన గ్రామముగా నిర్ణయించబడిన ఎమ్మిగనూరుకు, వరి పంటకు రాష్ట్ర బహుమతి గృహీత ఎమ్మిగనూరుకు చెందినవాడు కావడంవల్లను 'చింతలపాటి బాపిరాజు మెమోరియల్ రోలింగు ట్రాఫీ' బహూకరించబడింది. 1964 సంవత్సర కాలంలో ఈ పోటీలు తీపినారింప, మామిడి పంటలకు కూడా విస్తరింప చేయబడతాయి 1965 లో ఈ రెండు పండ్ల పంటలకు జరిగే అఖిల భారత పోటీలలో పాల్గొను పెంపకందారులకు రాష్ట్ర స్థాయి బహుమతులు యివ్వబడుతాయి

కమ్యూనిటీ బహుమతులు

గడచిన మూడు సంవత్సరాలలో సగటుకుపైన 15 శాతం అధికోత్పత్తిని సాధించిన ప్రతి జిల్లాకు రూ 10,000 విలువచేసే బహుమతులు వ్యవసాయ పనిముట్ల రూపంలో ఇవ్వబడ్డాయి 1960 ఖారిఫ్ సీజనులో ఆదిలాబాదు, కడప, పశ్చిమ గోదావరి, కృష్ణ, శ్రీకాకుళం, చిత్తూరు, తూర్పు గోదావరి, నిజామాబాదు జిల్లాలు బహుమతులు పొందాయి. 1960-61 రాబిలో ఆదిలాబాదు,

మెదక్, మహబూబ్‌నగర్, గుంటూరు కర్నూలు, నల్గొండ, నిజామాబాదు జిల్లాలు బహుమతులు పొందాయి ఆదిలాబాదు జిల్లా 1960-61 ఖారిఫ్, రాబీ రెండు సీజన్లలోను వరుసగా, రాష్ట్రం మొత్తం మీద అత్యధిక శాతం పంటను ఎక్కువ చేసినందుకు గాను 'రాజ్యకలశ' ట్రోఫీని సంపాదించుకొన్నది

పండ్లు కూరగాయలు

పండ్లు కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర ఆరోగ్యాభివృద్ధికర పదార్థాలుండటంవలన అవి రక్షక ఆహార పదార్థాల వర్గం క్రిందకు వస్తాయి రాష్ట్రంలో పండ్లు కూరగాయలు, తమలపాకులకు సంబంధించిన పరిశోధన కేంద్రాలు నర్సరీలు పధ్నాలుగు ఉన్నాయి

రాజధాని జంటనగరాల్లో, ఇంటి తోటల్లో కూరగాయలు ద్రాక్ష పండ్ల ఉత్పత్తి కోసం అభివృద్ధి పథకాలు ఏర్పాటుచేయబడ్డాయి జంటనగరాల్లో పెరటి తోట పథకం అమలు జరుపబడుతున్నది ప్రతి తోటకు ఒక రూపాయ విలువచేసే విత్తనాలు నార్లు, ఒక రూపాయి రసాయనిక ఎరువులు, రెండు రూపాయల క్రిమి సంహారక ఔషధాలు, సాంకేతిక సలహాలతో పాటు ఉచితంగా యివ్వబడతాయి 2500 పెరటి తోటలు ఈ లాభాలను పొందాయి ద్రాక్ష అభివృద్ధి పథకం క్రింద వ్యక్తికి తీగకు రూ 10 చొప్పున రూ 100 కు మించకుండ సబ్సిడీ యివ్వబడుతుంది భారతదేశ ద్రాక్ష పంట హైదరాబాదులో ఉన్నత స్థానం ఆక్రమిస్తున్నది

ద్రాక్ష పండించడంలో విశేష కృషి చేసినందుకు 1964 లో రిపబ్లిక్ దినోత్సవ గౌరవ బిరుదు ప్రదానం సందర్భంగా హైదరాబాదు వాస్తవ్యుడు డాక్టరు జి రామకోటేశ్వరరావుకు 'పద్మశ్రీ' ప్రదానం చేయబడిన విషయాన్ని ఈ సందర్భంలో పేర్కొనడం అనుచితంకాబోదు అనాబ్-ఇ-షాహి సాగుబడి పద్ధతుల పరిశీలన నిమిత్తం మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయదారులు, అధికార్లు హైదరాబాదును సందర్శించారు 1964-65 సంవత్సర కాలంలో రూ 3 00 లక్షల అంచనా ఖర్చుతో కర్నూలు, విశాఖపట్నం పట్టణాలకు పెరటి తోట పథకాన్ని విస్తరించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది

పండ్ల ఎగుమతి కార్పొరేషను :

విదేశమారక ద్రవ్యం సంపాదించేటందుకు అరటి మొదలైన మన దేశపు పండ్లకు ఎగుమతి మార్కెట్లు కల్పించేందుకు భారత ప్రభుత్వం పండ్ల ఎగుమతి

కార్పొరేషనును నెలకొల్పడానికి అంగీకరించింది ఈ కార్పొరేషను వాటా మూలధనానికి విరాళము లివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది ఈ రాష్ట్రం రూ 2½ లక్షలు విరాళమిస్తుంది అందులో రూ 1 లక్ష రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది మిగతా ధనాన్ని సహకార సంస్థలు యిస్తాయి

విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం.

భారత ప్రభుత్వం, ఆహార వ్యవసాయసంస్థ, యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థల సంయుక్త సహకారంతో ప్రారంభించబడ్డ విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం, కూరగాయలు, పండ్లు గ్రుడ్లు, చేపలవంటి బలవర్ధకాహార పదార్థాల ఉత్పత్తి వినియోగాలను విస్తరింపజేసే ఉద్దేశంతో అమలులో పెట్టబడుతున్నది వ్యవసాయశాఖకు సంబంధించినంతవరకు యీ పథకం ద్వారా ఎంపిక చేయబడిన గ్రామాలలో బడితోటలు ఏర్పాటు చేయబడతాయి బడితోటల కార్యక్రమం ఉద్దేశాలు యీ క్రింద తెలుపబడినాయి—

1 బడిపిల్లలకు కూరగాయలు, పండ్లు ఉత్పత్తి చేసి సరఫరా చేయడం

2 'ఆచరణద్వారా నేర్చుకొను' పద్ధతి ద్వారా బడిపిల్లలకు కూరగాయలు, పండ్లు పండించడం నేర్పడం

3 పండ్లు, కూరగాయలను పండించే మేలురకపు పద్ధతులను ఇంటి తోటలకు వర్తింపజేయటానికి గాను, బడితోటలు ప్రదర్శన యూనిట్లుగా పనిచేయడం

రాష్ట్రమందలి ఎంపిక చేయబడ్డ 20 బ్లాకుల్లో ఒక్కొక్క బ్లాకుకు 10 తోటల చొప్పున 200 బడి తోటలను వేయడానికి యీ పథకం సంకల్పించబడింది ఇంతవరకు 166 బడి తోటలు ఏర్పాటు చేయబడినాయి ఈ కార్యక్రమంలో తోటల పెంపకం అంశం క్రింద 17 మంది పాఠశాలోపాధ్యాయులకు, ఇరవై మంది వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇవ్వబడింది ఈ కార్యక్రమం క్రింద 100 ఆయిల్ ఇంజన్లను, 200 తోట పరికరాలను సరఫరా చేయడానికి యూనిసెఫ్ అంగీకరించింది ఈ పథకం క్రింద బడిపిల్లల మధ్యాహ్న భోజనానికి గాను బడి తోటల్లో పండించబడిన 162 టన్నుల కూరగాయలు, పండ్లు ఇవ్వబడుతున్నాయి పిల్లలు ఆచరణపూర్వకమైన అనుభవాన్ని పొందే నిమిత్తం ఈ బడి తోటల్లో వారికి అనువైన ప్లాట్లు కేటాయించబడినవి ఈ ప్లాట్లలో భూమిని సిద్ధం చేయడం దగ్గరనుంచి ఫలసాయం కోయడం వరకు పనులన్నిటినీ వారే చేస్తున్నారు ఈ బడితోటలు వేయబడిన చాలా గ్రామాల్లో గ్రామీణుల

వాటి పట్ల ఎక్కువ శ్రద్ధ చూపారు అంతేకాక ఇంటి తోటలను పెంచడంలో వారు అదే అభివృద్ధి పద్ధతిని అవలంబించడానికి ప్రయత్నిస్తున్నారు

ఉపయుక్త బలవర్థకాహార కార్యక్రమం

యూనిసెఫ్, ప్రపంచఆరోగ్యసంస్థ, ఆహార, వ్యవసాయ సంస్థల సహకారం తోను, భారతప్రభుత్వం వారిని సంప్రదించిన మీదటను రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు ఉపయుక్త బలవర్ధకాహార ఏకీకృత శిక్షణ కార్యక్రమ పథకాన్ని ఆంధ్రప్రదేశ ప్రభుత్వం మంజూరు చేసింది ఈ ప్రాజెక్టు ఎంపిక చేయబడిన 20 బ్లాకుల్లో విస్తృత బలవర్ధకాహార కార్యక్రమ ఆశయాలతోనే మూడేళ్ల కాలం పాటు పనిచేస్తుంది ఇందుకోసం (ఎ) శిక్షణసంస్థలున్న ప్రాంతాలలో 8 బ్లాకులు, (బి) పశువైద్య కళాశాలలున్న ప్రాంతాలలో 2 బ్లాకులు, (సి) వ్యవసాయ కళాశాలలున్న ప్రాంతాలలో 2 బ్లాకులు (డి) అనావృష్టి ప్రాంతాలలో 8 బ్లాకులు ఎంపిక చేయబడ్డాయి ఇంతేకాకుండా, సంస్థలున్నచోట్ల ఎంపిక చేయబడిన బ్లాకులు శిక్షణ పొందే వారికి క్షేత్ర శిక్షణ ఇచ్చేందుకు, ప్రదర్శన బ్లాకులుగాను కూడ ఉపయోగించబడతాయి

IV వ్యవసాయ ఇంజనీరింగు :

భూమి అభివృద్ధి భూసార రక్షణ, బావుల బోరింగు, చిన్నతరహా నీటి పారుదల క్రింద అద్దె కొనుగోలు పద్ధతిపై ఆయిల్ ఇంజన్లు, ఎలెక్ట్రిక్ మోటారులు, పంపుసెట్ల సరఫరా— ఇవి వ్యవసాయ ఇంజనీరింగుశాఖ కార్యకలాపాలలో చేరతాయి

భూమి అభివృద్ధి.

బంజరు భూమిని సేద్య యోగ్యం చేయడానికిని, ఈ శాఖకు చెందిన ట్రాక్టర్లతో భూమిని లోతుగా దున్నించడానికిని రైతులకు అద్దెకివ్వబడతవి ట్రాక్టర్లు, పరికరాలు కొనడానికి గాను బీద రైతులకు అద్దె కొనుగోలు పద్ధతిపై అప్పులు కూడ ఇవ్వబడతాయి 120 బుల్‌డోజర్లు, 5 మోటారు గ్రేడర్లు, 40 క్రాలర్ ట్రాక్టర్లు ఈ శాఖవద్ద వున్నాయి ఈ సంవత్సరంలో 13600 ఎకరాల భూమి అభివృద్ధి చేయబడింది 1964-65 లో 33 క్రొత్త యంత్రాలను నడపడానికిగాను రూ 5 00 లక్షల మొత్తం కేటాయించబడింది 1964-65లో అద్దె కొనుగోలుపద్ధతిక్రింద 30 ట్రాక్టర్లను ఇవ్వటానికి రూ 6 00 లక్షల మొత్తం కేటాయింపు చేయబడింది. భూమిలేని వ్యవసాయ కూలీలు తమకు

కేటాయించబడిన బంజరు భూములను సేద్య యోగ్యం చేసుకొనే ఖర్చుకుగాను అప్పుఇవ్వడానికి 1964-65 లో రు 1 00 లక్ష మొత్తాన్ని కేటాయించడం జరిగింది

భూసార రక్షణ :

స్వల్ప వర్షపాతం గల ప్రాంతాలలో పంటల ఉత్పత్తి విషయంలో భూసార రక్షణకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది మేలురకపు మెట్ట సాగు పద్ధతులను అనుసరించడంతో పాటు వాలుగట్లు పోయడం, తగిన తదనంతర చర్యలు తీసుకోవడం ఈ భూసారరక్షణ పథకం యొక్క ముఖ్య అంశాలు రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ 46 88 లక్షల ఖర్చుతో 73,843 ఎకరాలలో భూసార రక్షణ చర్యలు తీసుకోబడినవి మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వాటిని 2 55 లక్షల ఎకరాలకు వర్తింపజేయడానికి సంకల్పించబడింది ప్రణాళిక కాలపు మొదటి రెండు సంవత్సరాలలో 36 79 లక్షల రూపాయల ఖర్చుతో 58 520 ఎకరాలు అమలులోనికి తేబడినవి ఈ సంవత్సరం 22 05 లక్షల రూపాయల ఖర్చుకు 40 000 ఎకరాలలో ఈ చర్యలు తీసుకోవడానికి తలపెట్టబడింది 1964-65 లో భూసార రక్షణ కార్యక్రమానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడానికి ప్రతిపాదించడమైనది వ్యవసాయ రంగం క్రింద భూసార రక్షణకు గాను 50 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది దీనిని 90 000 ఎకరాల భూమికి వర్తింపచేయడానికి ఉద్దేశించబడింది ఈ పథకాన్ని అమలులో పెట్టడానికి అవసరమైనంత మందికి శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేయబడినాయి అధికోత్పత్తి కోసం భూసార రక్షణ చర్యలను రైతులచే అవలంబింపజేయడానికిగాను ఈ శాఖకు చెందిన బ్లాకు సిబ్బంది, విస్తరణ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు

భూవనరులను రక్షించి అభివృద్ధి పరచడానికి గాను మరింత ఉత్తమ మార్గాలను కనుగొనడం కూడా అవసరం ఇందుకోసం పరిశోధన జరుపడం అవసరమవుతుంది ప్రస్తుతం రాష్ట్రంలో భూసార రక్షణ పరిశోధన కేంద్రం ఒక్కటికూడా లేదు అందువల్ల 1964-65 లో అనిశ్చిత వర్షపాతం గల ప్రాంతంలో తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం చేకూర్చే భూసార రక్షణ విధానాలను కనిపెట్టేందుకై, రాయలసీమలోని తక్కువ వర్షపాతం గల ప్రదేశంలో ఒక పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించడానికి తలపెట్టబడింది

చిన్నతరహా నీటి పారుదల కార్యక్రమాలు :

అభివృద్ధి చర్యలు ప్రవేశపెట్టకుంటే దశాబ్దాలపాటు వెనుకబడివుండే

మారుమూల గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరుపడంతో పాటు సత్వరఫలితాలను సాధించడంలో చిన్నతరహా నీటిపారుదలకు ఎం. ప్రాధాన్యత వుందో పూర్తిగా గుర్తించబడింది ఈ పథకాలకు గాను కేంద్రం ప్రతియేటా ఇతోధికంగా సహాయం అందజేస్తుంది

భూగర్భజల వినియోగానికి సంబంధించిన పథకాలను వ్యవసాయశాఖ నిర్వహిస్తున్నది మోటతో నీటిని తోడటంకంటే ఎక్కువ ప్రయోజనకరమైనవి తక్కువ ఖర్చుతో నీరు తోడడానికి ఉపకరించేవి అయిన ఆయిల్ ఇంజను, ఎలెక్ట్రిక్ మోటారు పంపుసెట్లను కొనడానికి ఋణాలు ఇవ్వడమే కాకుండా ఊట ఎక్కువ ఉండే ప్రదేశాలలో గొట్టపు బావులను స్థాపించడానికి కూడ ఋణాలు ఇవ్వబడతాయి సమృద్ధిగా నీరు లభించే ఇతర ప్రాంతాలకు కూడ ఈ గొట్టపు బావుల ఋణ సదుపాయాన్ని విస్తరింపజేసే విషయం పరిశీలనలో ఉన్నది అప్పులు ఇవ్వడమే కాకుండా గొట్టపు బావుల ఏర్పాటుసకూ బావులు దింపడానికి 93 హ్యాండు బోరింగు సెట్లు, 23 పవరు డ్రిల్లులు రైతులకు అద్దెకివ్వబడినాయి గొట్టపు బావుల ఉపయోగం కోసం పవర్ డ్రిల్లులకు ఎక్కువ గిరాకి ఏర్పడింది అయితే హార్డ్ కరెన్సీ ప్రాంతాల నుంచి విదేశీమారక ద్రవ్యం లభించకపోవడం మనం యంత్రాలను కావలసిన విధంగా పటిష్ఠం చేయలేకపోతున్నాము అయినప్పటికి రూపాయలను చెల్లించే దేశాలనుంచి మూడు పవర్ డ్రిల్లింగు రిగ్గులను కొనే నిమిత్తం మనకు దిగుమతి లైసెన్సును ఇవ్వడానికి కేంద్రం అంగీకరించింది ఈ డ్రిల్లులు అనతికాలంలోనే రాగలవని ఆశిస్తున్నాము ఇప్పుడువుండే యంత్రాలతో 1963-64లో అంటే 1963 డిసెంబరు అంతానికి 422 బోరులను త్రవ్వడం జరిగింది 785 ఆయిల్ ఇంజనులకు, 785 ఎలెక్ట్రిక్ మోటారులకు అప్పులివ్వడానికి, 75 గొట్టపు బావులు త్రవ్వడానికి గాను 1963-64 లో ప్రణాళికేతర కేటాయింపును కలుపుకొని 32 15 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది సదా అనావృష్టి పీడిత ప్రాంతాలలో బావులను లోతుగా త్రవ్వడం కోసం రాళ్ళు పగులకొట్టె యూనిట్లకోసం మిగతా పరికరాలను కొనే నిమిత్తం ఏడు లక్షల రూపాయల మొత్తాన్ని కూడా కేటాయించడం జరిగింది పరికరాలు వాటి యాక్సెసరీలు పూర్తిగా అందినమీదట వచ్చేయేడు 200 బావులను లోతుగా త్రవ్వడానికి తలపెట్టబడింది ఋణ పథకం క్రింద 485 ఆయిల్ ఇంజన్లను, 485 ఎలెక్ట్రిక్ మోటార్లను పంపిణీ చేయడానికి, ఊటగల ప్రదేశాలలో 65 గొట్టపు బావులను త్రవ్వడానికి గాను, 1964-65లో చిన్నతరహా నీటి పారుదల కార్యక్రమాలకు 21 95 లక్షల రూపాయలు కేటాయింపు చేయబడినవి ఇప్పట్లో మధ్య తరహా, చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టుల క్రిందికి రాష్ట్రంలో ప్రాంతాలలో

పంపిణీ పరికరాల కొనుగోలు, స్థాపనకు గాను లిఫ్టు ఇర్రిగేషన్ సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొనే రైతులకు ఋణాలను ఇచ్చే నిమిత్తం 6 25 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడింది

ప్రచారం :

వివిధ పరిశోధనా ఫలితాలను, మేలురకపు అధిక వ్యవసాయోత్పత్తి పద్ధతులను గూర్చిన సమాచారాన్ని రైతులకు అందజేసి వారికి లాభం చేకూర్చడంలో ప్రచారం ఒక ముఖ్యాంగంగా వ్యవహరిస్తున్నది 10 జిల్లాలలో సవరించిన ప్యాకేజి కార్యక్రమాలను, 2 జిల్లాలలో సాంద్ర మెట్ట అభివృద్ధి పథకాలను అమలులో పెట్టినమీదట వ్యవసాయ డైరెక్టరు కార్యాలయంలోని ప్రచార విభాగం ఈ జిల్లా లన్నిటిలో ఒక ప్రత్యేక ప్రచారోద్యమం నిర్వహించింది ఈ ఉద్యమం క్రింద సామూహిక చర్చలు, క్షేత్ర సందర్శనలు, ఫిలిం ప్రదర్శనలతో బాటు సమావేశాలు ఏర్పాటుచేయడం దృశ్య, శ్రవణ యంత్రాలను సరిగా ఉపయోగించడం కొత్త ప్రచార సాధనం తయారీ మొదలైనవాటిపై వ్యవసాయ విస్తరణాధికారులందరికి ప్రాథమిక శిక్షణ ఇవ్వబడింది ఈ జిల్లాలలోని ఉత్సాహవంతులు పురోగాములైన వ్యవసాయదారుల అనుభవాలను రేకార్డుచేసి క్రమపద్ధతిలో అమర్చి ఆలిండియా రేడియోవారికి ఇవ్వడం జరిగింది వారు వీటిని గ్రామస్థుల కార్యక్రమాల్లో ప్రసారం చేస్తున్నారు సవరించిన ప్యాకేజి కార్యకలాపాల క్షేత్రప్రచార ఆవశ్యకత దృష్ట్యా, రాష్ట్ర సమాచార ప్రజాసంబంధాల శాఖ, పంచాయితీసమితులు, ఆలిండియా రేడియోల సన్నిహిత సహకారంతో వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న అపూర్వమైన ఏకీకృత కార్యక్రమమది

దక్కన్ హైబ్రిడ్ మక్కా, నూనెగింజలు, ప్రత్తి, చెరుకు, ద్రాక్ష వంటి వాణిజ్య పంటల అభివృద్ధి విషయంలో విస్తృత సమాచార ప్రచార కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి

